# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,210 | పేజీలు -12 | శుక్రవారం -29 - మే - 2026 | వెల రూ.2/-

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## ఎన్టీఆర్ కలలను సాకారం చేయడానికి కట్టుబడి ఉన్నాం: మోదీ

### చిత్ర పరిశ్రమకు ఎన్టీఆర్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి

ఢిల్లీ: విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత సీఎం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ నివాళి అర్పించారు. పేద, అణగారిన వర్గాలకు గౌరవం తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ పని చేశారని కితాబునిచ్చారు. ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం పేదల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిందని అన్నారు. చిత్ర పరిశ్రమకు ఎన్టీఆర్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని మోదీ కొనియాడారు. ఎన్టీఆర్ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పేదల కోసం ఎన్టీఆర్ కన్న కలలను సాకారం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.



# ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

### మైత్రీవనంలో 23 అడుగుల విగ్రహం ఆవిష్కరణ

### ఎన్టీఆర్‌కి ఘన నివాళి..





హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ.. మాజీ సీఎం, స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా.. ఆయన 23 అడుగుల విగ్రహాన్ని.. హైదరాబాద్.. అమీర్‌పేటలోని.. మైత్రీవనం దగ్గర ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా పాల్గొని.. విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎన్టీఆర్ అభిమానుల చిరకాల కోరికను తీర్చానని సీఎం అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సమయంలో.. ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తానని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి.. నవీన్ యాదవ్ ఎమ్మెల్యే అయ్యారు. అందువల్ల ఆ హామీని ఇప్పుడు నెరవేర్చారు. ఎన్టీఆర్ అభిమనులకు ఇది ఎంతో ఆనందం కలిగించింది. మైత్రీవనం చౌరస్తాలో ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. అందువల్ల మైత్రీవనానికి వచ్చే వారందరికీ ఈ విగ్రహం కనిపిస్తుంది. తద్వారా వారంతా ఎన్టీఆర్ చేసిన సేవల్ని గుర్తుచేసుకుంటారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

### రాజ్యసభకు వెళ్లాలని హైకమాండ్ కోరింది...

## నేను వెళ్లనని చెప్పాను



కర్ణాటక్: కాంగ్రెస్ హైకమాండ్ తనకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసిందని, కానీ తాను దానిని సున్నితంగా తిరస్కరించానని కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సిద్దరామయ్య వెల్లడించారు. మిగతా 2 లో



## యువతకు అవకాశాల వెల్లువ.. నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి: జెన్-జీతో మంత్రి లోకేష్

- రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్న మంత్రి లోకేష్
- అవకాశాలకు అనుగుణంగా యువతను నైపుణ్య వనరులుగా తీర్చిదిద్దుతాం
- సోషల్ మీడియాలోని ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచన
- విజయానికి దగ్గరి దారులు లేవని, కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు
- యువత రాజకీయాల్లోకి రావాలని, టీడీపీ అవకాశాలు కల్పిస్తుందని పిలుపు మిగతా 2 లో

# మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌కు రేవంత్ లేఖ

### బ్యారేజీ ఎత్తు, నిర్మాణంపై చర్చించేందుకు సమయం ఇవ్వాలి

హైదరాబాద్: తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌పై మహారాష్ట్ర సీఎంకు రేవంత్ రెడ్డి లేఖ రాశారు. బ్యారేజీ ఎత్తు, నిర్మాణంపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. సమావేశానికి అనుకూలమైన తేదీని త్వరగా ఖరారు చేయాలని ఫడ్నవీస్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసింది." అని రేవంత్ లేఖలో పేర్కొన్నారు. "మొదటి ప్రతిపాదనలో 152 మీటర్ల ఎత్తున తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణం. 2016లో 148 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. 148 మీటర్ల ఎత్తు ఉత్తర తెలంగాణ నీటి అవసరాలకు సరిపోదని నిపుణులు తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల సాగు, తాగునీటి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం. బ్యారేజీ ఎఫ్ఆర్ఎల్ (ఖీ=ా) పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం చాలా తక్కువ. ఎత్తు పెంచితే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీటిని తెచ్చుకునే వీలుంది" అని లేఖలో సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.





### హింసాత్మక రాజకీయాలకు తెలంగాణలో స్థానం లేదు

- భారాస నాయకుల వ్యాఖ్యలు ప్రమాదకరం
- భారాస నాయకుల అసలు స్వరూపాన్ని బయట పెట్టింది
- "తెలంగాణ ప్రజల చెమటతో నిర్మించిన సింగరేణి లాంటి సంస్థలను కాలబెట్టండి అని చెప్పడమంటే ఆర్థిక వ్యవస్థపై దాడి చేయడమే
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం



## తడిసిన ధాన్యం కూడా మద్దతు ధరకే కొనుగోలు చేస్తాం: మంత్రి ఉత్తమ్

- ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్ 1 నాటికి కొనుగోళ్లు పూర్తి చేయాలి
- రానున్న నాలుగు రోజులూ యంత్రాంగమంతా అప్రమత్తంగా వ్యవహరించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి
- అవసరమైతే ప్రైవేట్ లారీలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు ఉపయోగించుకోవాలి

భువనగిరి: తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి

## తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఝలక్!

- ఆర్టీసీలో కార్మిక సంఘాలు, గుర్తింపు సంఘం ఎన్నికలు, ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం



- ఈ రెండు అంశాలపై ప్రజాస్వామ్యబద్ధంగా కార్మిక సంఘాలే చర్చించుకుని నిర్ణయం వెల్లడించాలి'

### ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం

## అన్న క్యాంటీన్లు నిర్వహిస్తోంది

- ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పవన్ కళ్యాణ్ నివాళి
- ప్రజా పక్షం వహించిన గొప్ప నేత ఎన్టీఆర్ అని కొనియాడిన పవన్
- రూ.2కే కిలో బియ్యం పథకంతో పేదల ఆకలి తీర్చారని ప్రశంస
- ఆ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నడుపుతోందని వెల్లడి



అమరావతి: దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా మిగతా 2 లో

### ఆ మాటకు మంత్రి పొంగులేటి

# కట్టుబడి ఉండాలి

- 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా?


- సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటే
- రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదు
- "ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం..



హైదరాబాద్: సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని మిగతా 2 లో

## జల వివాదాలు.. రాష్ట్రాలకు మోదీ కీలక సూచన

### ఈ విషయంలో కెన్-బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలి



ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష

ఢిల్లీ: అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు.

## గొడ్డలి పార్టీ అరాచకాల్ని ప్రజలకు పదేపదే చెప్పాలి

- రక్తచరిత్ర రాసే వాళ్లు.. స్వర్ణాంధ్ర ఎలా సాధిస్తారు?
- స్థానిక ఎన్నికల్లో గెలవకపోతే నాయకులకు నమస్కారం పెట్టేయడమే
- జెన్‌జీ, ఆల్ఫాకు.. ఆకాశమే హద్దుగా అవకాశాలు
- తెదేపా మహానాడులో చంద్రబాబు స్వాగతోపన్యాసం



అమరావతి: రక్తచరిత్ర రాసేవారు స్వర్ణాంధ్ర ఎలా సాధించగలరని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. వైకాపా పాలనలో రాష్ట్రాభివృద్ధిపై గొడ్డలివేటుతో జరిగిన నష్టాన్ని ప్రజలకు మళ్లీ మళ్లీ వివరించడంతోపాటు, ఆ పార్టీ నైజాన్ని ఎండగట్టాల్సిన బాధ్యత కార్యకర్తలు, నేతలదేనని సూచించారు. తెలుగుదేశంలో ఏ స్థాయి నాయకుడికైనా పార్టీయే ముఖ్యమని.. క్యాడర్, క్యాడర్, క్యాడర్ మిగతా 2 లో

# బీజేపీలో కీలక మార్పులు..
# నాలుగు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులు

ఢిల్లీ: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధిష్ఠానం పలు రాష్ట్రాల్లో పార్టీ నాయకత్వంలో కీలక మార్పులు చేసింది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, త్రిపుర రాష్ట్రాలకు కొత్త పార్టీ అధ్యక్షులను నియమిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని బీజేపీ జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. తాజా మార్పుల ప్రకారం కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా శాఖ సహాయ మంత్రిగా ఉన్న హర్ష్ మల్హోత్రాకు ఢిల్లీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. వీరేంద్ర సచ్‌దేవా స్థానంలో ఆయన ఈ పదవిని చేపట్టనున్నారు. హర్యానా బీజేపీ నూతన అధ్యక్షురాలిగా డాక్టర్ అర్చనా గుప్తాను, పంజాబ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సర్దార్ కేవల్ సింగ్ ధిల్లాన్‌ను, త్రిపుర సారథిగా డాక్టర్ అభిషేక్ దేబ్రాయ్‌ను నియమించారు. నితిన్ నబిన్ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీలో జరిగిన తొలి పెద్ద పునర్వ్యవస్థీకరణ ఇదే కావడం గమనార్హం. ఈ నియామకాల్లో పంజాబ్ అధ్యక్షుడి ఎంపికకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మార్పు కీలకంగా మారింది. ప్రస్తుతం ఆప్ పాలనలో ఉన్న పంజాబ్‌లో కాంగ్రెస్ నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ రాజకీయ అవకాశాన్ని అందిపుచ్చుకుని కీలక శక్తిగా ఎదగాలని బీజేపీ భావిస్తోంది. ఈ కొత్త అధ్యక్షులు త్వరలోనే పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, ఇతర కేంద్ర నాయకులతో సమావేశం కానున్నారు. వీరి నేతృత్వంలో రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో కొత్త కార్యవర్గాల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది.

# మహానాడు సంచలన
# రికార్డు సృష్టించింది నారా లోకేశ్

అమరావతి: తొలిసారి హైబ్రిడ్ మోడల్ లో నిర్వహిస్తున్న మహానాడు సంచలన రికార్డు సృష్టించిందని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు కార్యక్రమాలకు 11 లక్షల మంది క్యాడర్ హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ-అటెండెన్స్ లో వీరంతా నమోదు చేయించుకున్నారని తెలిపారు. మహానాడులో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉందని లోకేశ్ అన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచే ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. సిద్ధాంత పరంగానే తాము సంస్కరణలు తీసుకొస్తున్నామని... ఎన్నికల కోసం కాదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని వెల్లడించారు. జెన్ జీ యువత ఏం ఆశిస్తుందో ఆలోచించి దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ సిద్ధంగా ఉందని లోకేశ్ తెలిపారు. జగన్ మాదిరి తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోబోమని చెప్పారు. టీడీపీ ప్రజాస్వామ్యబద్ధంగానే ముందుకు సాగుతుందని అన్నారు. జగన్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల పేపర్లను లాక్కుని ఎలాంటి అరాచకాలకు పాల్పడ్డారో అందరం చూశామని చెప్పారు. డీఎస్సీపై జగన్ వేయించిన కేసులన్నింటినీ కోర్టు కొట్టివేసిందని తెలిపారు. జగన్ తన కుటుంబ చరిత్రను తానే తవ్వి తీయించారని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాజారెడ్డి అరాచకాలు, బెరైటీస్ గనుల కోసం చేసిన హత్యలు అన్నింటినీ ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని అన్నారు.

# ఆ మాటకు మంత్రి పొంగులేటి
# కట్టుబడి ఉండాలి

హైదరాబాద్: సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. “ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్నిపడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం” అని కేటీఆర్ పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..
# కేంద్రానికి కొలీజియం సిఫార్సు

ఢిల్లీ: సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియామకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి. ఆ తర్వాత నూతన న్యాయమూర్తులుగా వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగి, కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.

# తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఝలక్!

హైదరాబాద్: ‘ఆర్టీసీలో కార్మిక సంఘాలు, గుర్తింపు సంఘం ఎన్నికలు, ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం.. ఈ రెండు అంశాలపై ప్రణాళికాబద్ధంగా కార్మిక సంఘాలే చర్చించుకుని నిర్ణయం వెల్లడించాలి’.. మేడే రోజున ఆర్టీసీ కార్మిక సంఘాలతో జరిగిన భేటీలో ముఖ్యమంత్రి వారికి సూచించిన మాట ఇది. ‘మాకు యూనియన్ ఎన్నికలు అవసరం లేదు, ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనమే ముఖ్యం, ఆ మేరకే ఆమోద లేఖ సమర్పించాలి’ అని కార్మికులు ముక్త కంఠంతో డిమాండ్ చేయటంతో కార్మిక సంఘాల నేతలు ముందు విలీన ప్రక్రియే జరపాలని, జూన్ రెండు రాష్ట్రావతరణ దినోత్సవం రోజున అపాయింటెండ్ డేట్‌ను ప్రకటించాలని పేర్కొంటూ యూనియన్ల వారీగా ప్రభుత్వానికి లేఖలు సమర్పించారు. దీంతో జూన్ రెండున అపాయింటెడ్ డేట్‌పై ప్రభుత్వం నుంచి ప్రకటన వస్తుందని వెయ్యి కళ్లతో కార్మికులు ఎదురు చూస్తున్నారు. అయితే, బుధవారం కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్న రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, త్వరలో ఆర్టీసీలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆ తర్వాతనే ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన ప్రక్రియ ఉంటుందని ప్రకటించారు. ముఖ్యమంత్రి చేసిన సూచనల ప్రకారం తాము వెల్లడించిన అభిప్రాయానికి ఇది విరుద్ధంగా ఉండటంతో కార్మికులు కంగు తినాల్సి వచ్చింది. మొదట గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించి, ఎన్నికైన సంఘం ప్రతినిధులను.. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియ విధివిధానాలు రూపొందించేందుకు సిఫారసు చేసే అధ్యయన కమిటీలో అధికారులతోపాటు నియమించనున్నట్టు మంత్రి వెల్లడించారు.

### నేతల ఒత్తిడితోనే?

ముఖ్యమంత్రి సూచించటంతో, కార్మికుల ఆకాంక్షల మేరకు కార్మిక సంఘాల నేతలు విలీనమే కావాలంటూ ప్రభుత్వానికి లేఖలు సమర్పించారు. కానీ, లోపాయికారిగా మాత్రం యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని పలువురు నేతలు గట్టిగా ప్రయత్నించారు. యూనియన్లు లేకుంటే ప్రభుత్వం కార్మికులను పట్టించుకోదని, యూనియన్లు ఉండాల్సిందేనని కొందరు నేతలు మాట్లాడిన ఆడియో రికార్డులు ఆ సమయంలో వైరల్ అయ్యాయి. దీంతో యూనియన్లు కాదు, విలీనం కోసమే ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కార్మికులు సంఘాలకతీతంగా నేతలను డిమాండ్ చేశారు. కానీ, చివరకు కొందరు నేతల ఒత్తిడే ఫలించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ప్రకటనను యూనియన్ల నేతలు ఖండించారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం
# అన్న క్యాంటీన్లు నిర్వహిస్తోంది: పవన్ కల్యాణ్

అమరావతి: దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పక్షాన నిలిచిన గొప్ప నేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఆయన ప్రవేశపెట్టిన ‘రెండు రూపాయలకే కిలో బియ్యం’ పథకం చారిత్రాత్మకమైనదని గుర్తుచేశారు. ఎన్టీఆర్ చూపిన అదే స్ఫూర్తితో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ‘అన్న క్యాంటీన్ల’ను నిర్వహిస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. పేదలకు అండగా నిలవాలన్న ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నామని తన సందేశంలో స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు.

# జల వివాదాలు.. రాష్ట్రాలకు
# మోదీ కీలక సూచన

మొదటి పేజి తరువాయి

సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్-బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలని చెప్పారు. కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. ‘స్వచ్ఛభారత్ మిషన్- అర్బన్ 2.0’ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

## రాజ్యసభకు వెళ్లాలని హైకమాండ్ కోరింది...
# నేను వెళ్లనని చెప్పాను


మొదటి పేజి తరువాయి

తనకు జాతీయ రాజకీయాలపై ఏమాత్రం ఆసక్తి లేదని, ఎమ్మెల్యేగా కొనసాగుతానని తెలిపారు. భవిష్యత్తులోనూ రాష్ట్ర క్రియాశీల రాజకీయాల్లోనే కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు, గురువారం మధ్యాహ్నం బెంగళూరులోని లోక్ భవన్‌లో సిద్దరామయ్య తన రాజీనామా లేఖ అందజేశారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ వ్యక్తిగత పనులపై తన సొంత ఊరైన ఇండోర్‌లో ఉండటంతో, ఆయన అందుబాటులో లేరు. దీంతో గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్‌కు సిద్దరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ సమయంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఇతర కేబినెట్ సహచరులు ఆయన వెంట ఉన్నారు. రాజీనామా చేయడానికి ముందు సిద్దరామయ్య తన నివాసంలో కేబినెట్ మంత్రులకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాల మేరకు తాను సీఎం పదవి నుంచి వైదొలగుతున్నానని, తదుపరి ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపడతారని మంత్రులకు తెలియజేశారు. తాను రాజీనామా లేఖను స్వీకరించానని, దీనిపై గవర్నర్ తుది నిర్ణయం తీసుకుని ఆమోదిస్తారని ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్ మీడియాకు తెలిపారు.

## తిరుగుబాటుదారులపై
## మమతా బెనర్జీ ‘ఊసరవెల్లి’ పేరుతో కవిత!

ఢిల్లీ: తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో అంతర్గత పోరు తీవ్రమవుతున్న వేళ ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ తనదైన శైలిలో స్పందించారు. పార్టీలోని అసమ్మతి నేతలను లక్ష్యంగా చేసుకుని ‘ఊసరవెల్లి’ అనే పేరుతో పదునైన కవిత రాసి తన ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల పరాజయం తర్వాత పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీని టార్గెట్ చేస్తున్న తిరుగుబాటు నేతలకు ఈ కవిత ద్వారా ఆమె గట్టి హెచ్చరిక పంపారు. “ఆదాయ వనరుల కోసం ఊసరవెల్లి కంటే వేగంగా రంగులు మార్చేవారే అత్యంత ప్రమాదకరం” అంటూ ఆమె కవిత ప్రారంభమవుతుంది. తమ సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం గంటల్లోనే రంగులు, నైజం మార్చేస్తారని, పార్టీ కోసం రక్తం చిందించిన కార్యకర్తల ఆత్మగౌరవాన్ని అమ్ముకుంటారని మమత ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నమ్మకద్రోహానికి పాల్పడేవారికి భవిష్యత్తులో తగిన శిక్ష తప్పదని ఆమె పరోక్షంగా హెచ్చరించారు. “రథ చక్రాలు కదిలినట్లే మీ చక్రాలూ కదులుతాయి. దీనికి తగిన ఫలితం అనుభవిస్తారు” అంటూ కవితలో తీవ్ర స్వరంతో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యేల సమావేశంలో పార్టీని వీడాలనుకునే వారు వెళ్లొచ్చని మమత స్పష్టం చేసినా.. అసమ్మతి చల్లారకపోవడంతో ఈ కవితాస్త్రం సంధించినట్లు తెలుస్తోంది. బుధవారం రాత్రి పోస్ట్ చేసిన ఈ కవిత ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# చంద్రుడి దక్షిణ ధ్రువంలో
# భూగర్భ మంచు.. చంద్రయాన్-2 గుర్తింపు!




ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో అద్భుతమైన ఆవిష్కరణతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఏడేళ్ల క్రితం ప్రయోగించిన చంద్రయాన్-2 మిషన్‌లోని ఆర్బిటర్, చంద్రుని దక్షిణ ధ్రువంపై భారీగా భూగర్భ మంచు నిల్వలు ఉన్నట్లు బలమైన ఆధారాలను గుర్తించింది. ఈ ఆవిష్కరణ భవిష్యత్ అంతరిక్ష యాత్రల గతిని మార్చే కీలక పరిణామంగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. 2019లో చంద్రయాన్-2 ల్యాండర్ చంద్రుడిపై దిగడంలో విఫలమైనప్పటికీ, దాని ఆర్బిటర్ మాత్రం కక్ష్యలో తిరుగుతూ విలువైన సమాచారాన్ని పంపుతూనే ఉంది. తాజాగా, ఆర్బిటర్‌లోని ‘డ్యుయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపెర్చర్ రాడార్’ పంపిన డేటాను అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ శాస్త్రవేత్తలు విశ్లేషించారు. చంద్రుడిపై ఎన్నడూ సూర్యరశ్మి సోకని, అత్యంత శీతలంగా ఉండే శాశ్వత చీకటి ప్రాంతాల ఉపరితలం కింద ఈ మంచు నిల్వలు ఉన్నట్లు వారు నిర్ధారించారు. ముఖ్యంగా, ఫాస్టిని బేసిన్‌లోని ఒక బిలం కింద మంచు ఉనికికి బలమైన ఆధారాలు లభించాయని తెలిపారు. ఈ ఆవిష్కరణ అంతరిక్ష రేసులో వ్యూహాత్మకంగా భారత్‌కు గొప్ప ఆధిక్యాన్ని ఇచ్చింది. చంద్రుడిపై కనుగొన్న ఈ నీటి మంచును భవిష్యత్తులో తాగునీరుగా, శ్వాసకు అవసరమైన ఆక్సిజన్‌గా, రాకెట్లకు అవసరమైన హైడ్రోజన్ ఇంధనంగా మార్చుకోవచ్చు. దీనివల్ల భూమి నుంచి ఇంధనాన్ని మోసుకెళ్లే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ప్రస్తుతం అమెరికా, చైనా వంటి దేశాలు చంద్రుని దక్షిణ ధ్రువంపై స్థావరాలు ఏర్పాటు చేసేందుకు పోటీ పడుతున్నాయి. ఈ తరుణంలో, నీటి వనరులు ఎక్కడ ఉన్నాయో కచ్చితమైన సమాచారాన్ని అందించి భారత్ కీలక పాత్ర పోషించింది. చంద్రయాన్-3 విజయంతో పాటు, ఇప్పుడు చంద్రయాన్-2 అందించిన ఈ డేటా ప్రపంచ అంతరిక్ష సమాజానికి అత్యంత విలువైనదిగా మారింది.

# తడిసిన ధాన్యం కూడా మద్దతు ధరకే కొనుగోలు చేస్తాం

భువనగిరి: తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబుతో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని కలెక్టర్ అనురాగ్ జయంతి వివరించారు. సమీక్షకు ముందు యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. రానున్న నాలుగు రోజులూ యంత్రాంగమంతా అప్రమత్తంగా వ్యవహరించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అధికారులకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. అవసరమైతే ప్రైవేట్ లారీలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు ఉపయోగించుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్ 1 నాటికి కొనుగోళ్లు పూర్తి చేయాలని చెప్పారు. ఎమ్మెల్యేలు కూడా దీనికి సహకరించాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి కనీవినీ ఎరుగని రీతిలో దిగుబడులు వచ్చాయని.. ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని ఉత్తమ్ తెలిపారు. ప్రతిపక్షాలు రాజకీయం చేయడానికి యాత్రలు చేపడుతున్నాయన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా నాయకులు బస్సు యాత్రలు చేయడం కాదని.. దిల్లీ యాత్ర చేసి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. వడ్లు అంటే తెలియని వారు వాటి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రైతులకు సంకెళ్లు వేసి నడిరోడ్డుపై తిప్పిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్ తదితరులు పాల్గొన్నారు.

## హింసాత్మక రాజకీయాలకు తెలంగాణలో స్థానం లేదు

దిల్లీ: మిలిటెంట్ యాక్టివిటీ చేయండి.. సింగరేణి భవనాలు కాలబెట్టండి.. రైలు పట్టాలు కోసేయండి అంటూ భారాస నాయకుడొకరు బహిరంగ వేదిక నుంచి చేసిన వ్యాఖ్యలు అత్యంత ప్రమాదకరమైనవని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడాల్సిందిపోయి యువతను హింస, విధ్వంసం, చట్ట వ్యతిరేక కార్యకలాపాల వైపు ప్రేరేపించడం.. భారాస నాయకుల అసలు స్వరూపాన్ని బయట పెట్టిందని ధ్వజమెత్తారు. ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. “తెలంగాణ ప్రజల చెమటతో నిర్మించిన సింగరేణి లాంటి సంస్థలను కాలబెట్టండి అని చెప్పడమంటే ఆర్థిక వ్యవస్థపై దాడి చేయడమే. ముందు కాలబెట్టు... తర్వాత డబ్బులొస్తాయని వ్యాఖ్యలు చేసిన నాయకులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజంలో హింస, భయాందోళనలు, అరాచక వాతావరణం సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందాలని భారాస ప్రయత్నిస్తోంది. జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ కూడా ఇలాగే రెచ్చగొట్టే రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది. ఇలాంటి పార్టీల నుంచి అభివృద్ధి రాజకీయాలు ఆశించడం వృథా అని మరోసారి రుజువైంది. తెలంగాణలో హింసాత్మక రాజకీయాలకు తావులేదు. ప్రజలు ఇలాంటి బాధ్యతారాహిత్య నాయకులను, సమాజంలో అశాంతిని సృష్టించే పార్టీలను తిరస్కరించాలి” అని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా
# చెప్పినా జగన్ వినలేదు: అచ్చెన్నాయుడు

అమరావతి: వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు. మహానాడులో ఆయన మాట్లాడుతూ... జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం, ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 24 నెలల కూటమి పాలనలో రాష్ట్రానికి రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. పేదలకు రూ. 5కే కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా.. ఆనాడు జగన్ వినిపించుకోలేదని అచ్చెన్న విమర్శించారు. అన్న క్యాంటీన్లను తొలగించారని దుయ్యబట్టారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకే జగన్ మూడు రాజధానులు అన్నారని విమర్శించారు. మూడు ప్రాంతాల్లోనూ ఎన్నికల్లో జగన్ కు ఎదురుదెబ్బ తగిలిందని ఎద్దేవా చేశారు. 2014-19 మధ్య కాలంలో టీడీపీ హయాంలో ఏపీలో ఎంతో అభివృద్ధి జరిగిందని... కానీ దాన్ని మనం చెప్పుకోలేదని అచ్చెన్న అన్నారు. అదే సమయంలో జగన్ చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మడంతో 2019లో టీడీపీకి నష్టం జరిగిందని చెప్పారు. ఈసారి ప్రజలకు అలాంటి ఛాన్స్ ఇవ్వొద్దని... మన ప్రభుత్వం చేసిన మంచి పనులను, అభివృద్ధిని ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలని అన్నారు. రాష్ట్రంలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాకుండా పాతిపెడదామని చెప్పారు.

## ఆ పొలాలను కొనుగోలు చేసిన
## తర్వాతే విద్యుత్ టవర్లు వేయండి: పేర్ని నాని

అమరావతి: హై ఓల్టేజ్ విద్యుత్ లైన్ల కారణంగా తమ భూములకు విలువ పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తెలిపారు. మచిలీపట్నం సమీపంలోని కొత్తపూడి గ్రామంలో పోర్టు కోసం విద్యుత్ టవర్ల కోసం అధికారులు మార్కింగ్ చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. ఈ రోజు ఆ గ్రామానికి వెళ్లిన పేర్ని నాని రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ... 1994-95లో కొత్తపూడి గ్రామంలోని దళిత, పేద కుటుంబాలకు ప్రభుత్వం పట్టాల రూపంలో భూమి ఇచ్చిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పట్టాలన్నింటినీ ఫ్రీ హోల్డ్ గా మార్చేశారని వెల్లడించారు. ఇప్పుడు పోర్టు అవసరాల కోసం ఆ పొలాల్లో హెవీ విద్యుత్ లైన్ టవర్లను వేయడానికి అధికారులు మార్కింగ్ వేశారని తెలిపారు. రైతులకు ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండానే మార్కింగ్ వేశారని విమర్శించారు. హై ఓల్టేజ్ విద్యుత్ టవర్ల కారణంగా తమ భూములకు విలువ తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. హై ఓల్టేజ్ విద్యుత్ టవర్లు వేయాలనుకుంటే... ఆ పొలాలను పూర్తిగా కొనుగోలు చేయాలని పేర్ని నాని అన్నారు. ఈ గ్రామ రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## గొడ్డలి పార్టీ అరాచకాల్ని ప్రజలకు పదేపదే చెప్పాలి

అమరావతి: రక్తచరిత్ర రాసేవారు స్వర్ణాంధ్ర ఎలా సాధించగలరని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. వైకాపా పాలనలో రాష్ట్రాభివృద్ధిపై గొడ్డలివేటుతో జరిగిన నష్టాన్ని ప్రజలకు మళ్లీ మళ్లీ వివరించడంతోపాటు, ఆ పార్టీ నైజాన్ని ఎండగట్టాల్సిన బాధ్యత కార్యకర్తలు, నేతలదేనని సూచించారు. తెలుగుదేశంలో ఏ స్థాయి నాయకుడికైనా పార్టీయే ముఖ్యమని.. క్యాడర్, క్యాడర్, క్యాడర్ అనే లక్ష్యంతోనే పనిచేయాలని స్పష్టం చేశారు. ‘ఎమ్మెల్యేలు, ఎంపీలే నాయకులు కాదు.. బూత్‌స్థాయిలోని ప్రతి కార్యకర్తా నాయకుడే. మనం తయారు చేయాల్సింది అనుచరుల్ని కాదు.. నాయకుల్ని. కార్యకర్తల్ని గౌరవంగా చూసుకోవాలి. వారికి సముచిత స్థానం కల్పించాలి. ఎవరు విస్మరించినా ఉపేక్షించేది లేదు’ అని తేల్చిచెప్పారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం వేదికగా 1,875 క్లస్టర్లను అనుసంధానిస్తూ హైబ్రిడ్ విధానంలో రెండు రోజులపాటు నిర్వహించే మహానాడును బుధవారం ప్రారంభిస్తూ చంద్రబాబు స్వాగతోపన్యాసం చేశారు. విద్య, ఉద్యోగాలతోపాటు స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చామని.. మోదీ నాయకత్వంలో చట్టసభల్లోనూ మహిళలకు 33% రిజర్వేషన్లు సాధిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. కూటమి విజయంలో మహిళలదే కీలక పాత్రని, ఈ మహానాడును ఆడబిడ్డలకే అంకితం చేస్తున్నామని ప్రకటించారు.

# యువతకు అవకాశాల వెల్లువ.. నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి

: జెన్-జీతో మంత్రి లోకేష్

అమరావతి: యువత అంకితభావం, సమష్టి కృషి, త్యాగనిరతి వంటి గుణాలను అలవర్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మహానాడు సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో “జెన్-జీ” యువతతో ఆయన ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వ దార్శనికతను వివరించారు.

### క్లస్టర్ విధానంతో పారిశ్రామిక ప్రగతి

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత విధానంతో ముందుకు సాగుతోందని లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని, డేటా, ఐటీ, క్వాంటం టెక్నాలజీ, రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధన వనరుల వంటి రంగాల్లో ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దీనివల్ల ఒకేచోట ప్రధాన పరిశ్రమలతో పాటు, వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లు ఏర్పాటవుతాయని, తద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ (ఎకోసిస్టమ్) నిర్మితమవుతుందని అన్నారు. “రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి” అని ఆయన సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యప్రణాళికలో మార్పులు తెచ్చి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందిస్తామన్నారు.ః



### సోషల్ మీడియా ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తత అవసరం

సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే తప్పుడు సమాచారం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని లోకేష్ హెచ్చరించారు. డీఎస్సీ విషయంలో ప్రతిపక్ష నేత నిరాధార ఆరోపణలు చేసి లక్షలాది మంది యువతను ఆందోళనకు గురిచేశారని విమర్శించారు. “మేం పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేశాం. సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, వాస్తవాలను సరిచూసుకోవాలి,” అని ఆయన యువతకు హితవు పలికారు.

విజయానికి దగ్గరి దారులు లేవు

కష్టపడటం ఒక్కటే విజయానికి మార్గమని, దానికి దగ్గరి దారులు ఉండవని లోకేష్ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. “నేను మా నాన్నగారితో పోటీ పడాలంటే ఆయన కంటే ఎక్కువ కష్టపడాలి. నా పాదయాత్రలో రోజూ పోరాటం ఎదుర్కొన్నాను. 2019లో ఓడిపోయినా భయపడలేదు, 2024లో 91 వేల మెజారిటీతో గెలిచాను. ఆ రోజు భయపడి ఉంటే ఇది సాధ్యమయ్యేది కాదు” అని అన్నారు. పరీక్షల్లో విఫలమైతే ఆత్మహత్యలకు పాల్పడటం సరికాదని, ఒక్క ఓటమి జీవితాన్ని నిర్ధారించదని విద్యార్థులకు ధైర్యం చెప్పారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

యువత రాజకీయాల్లోకి రావాలని, తెలుగుదేశం పార్టీ వారికి సముచిత అవకాశాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. మహిళా సాధికారత ప్రతి ఇంటి నుంచే మొదలుకావాలని, వారికి 33 శాతం రిజర్వేషన్ల అమలుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ఏకైక అజెండా అని, పెద్ద పరిశ్రమలతో పాటు ఎంఎస్ఎంఈలకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలు యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు వేమూరి సాత్విక్, చరణ్ యాదవ్, సత్యసాయి పవన్ కుమార్, ఖ్యాతి వర్ధిని పాల్గొన్నారు.

# కామ్రేడ్ వంగరి సత్తయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 28. (లోకల్ గైడ్).చర్లపల్లి మాజీ సర్పంచ్ మండల వైస్ ఎంపీపీ కామ్రేడ్ వంగరి సత్తయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని, లిసిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి అనారోగ్యంతో చర్లపల్లి లో మరణించిన వంగరి సత్తయ్య పార్థివదేహంపై గురువారం ఉదయం ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను చిన్ననాటి నుండి కష్టజీవులు పేదల కోసం దోపిడి లేని రాజ్య స్థాపన కోసం సుమారు 70 సంవత్సరాల పాటు నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించిన మహాయోధుడు సత్తయ్య అని కొనియాడారు. సర్పంచిగా, ఎంపీటీసీగా చర్లపల్లి గ్రామ అభివృద్ధికి వారి సేవలు ఎంతో హర్షించదగినవి అని అన్నారు. ప్రజలు ఎక్కడ సమస్య తో బాధపడుతున్న ఎర్రజెండా భుజానేసుకుని అక్కడ నిలబడి ప్రత్యక్షంగా పోరాటాలు నిర్వహించి అనేక మందికి భూమి పంపిణీ ఇండ్లు ఇప్పించడంలో ఎంతో కృషి చేశారని అన్నారు చేనేత కుటుంబంలో పుట్టినప్పటికీ ప్రజలందరి సమస్య మీద పనిచేసేవారని అన్నారు వారు కోరుకున్నాం దోపిడీ లేని కష్టజీవుల రాజ్యం సాధించేవరకు కార్యకర్తలంతా పోరాటాల్లో కొనసాగడమే వారికి ఘనమైన నివాళి అని అన్నారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ,సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు ఊట్కూరు నారాయణరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, గుండాల నరేష్, బొల్లు రవీందర్, వారి కుమారుడు ఒంగరి రమేష్ ,చర్లపల్లి మర్రిగూడెం పార్టీ సీనియర్ సభ్యులు కడారి నరసింహ, కర్నాటి శ్రీరంగం, గౌరీదేవి మధుసూదన్, గంజి రాజేష్, కత్తుల యాదయ్య , లకపాక రాజు, ఎండి సలీం రాపోలు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగ



ఆమనగల్లు (లోకల్ గైడ్) మే 28 రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో బక్రీద్ పురస్కరించుకొని ముస్లిం సోదరులు పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని పండుగ సంతోషాన్ని పంచుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు పట్టణవాసులు ప్రముఖులు వచ్చి ఒకరినొకరి ఆప్యాయంగా పలకరించుకున్నారు ఈ యొక్క కార్యక్రమానికి ఏర్పాట్లు స్థానిక మజీద్ కమిటీ ముస్లిం పెద్దలు ఘనంగా ఏర్పాటు చేశారు వారు మాట్లాడుతూ బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగ కేవలం జంతు బలి మాత్రమే కాదు.. అపారమైన దైవభక్తికి, నిస్వార్థ త్యాగానికి ప్రతీక. దీని వెనుక ఉన్న స్ఫూర్తిదాయకమైనది.ఇస్లామిక్ చరిత్ర ప్రకారం, దేవుని (అల్లాహ్) ప్రవక్త అయిన హజ్రత్ ఇబ్రహీం (అబ్రహం) తన జీవితంలో భగవంతునిపై అచంచలమైన నమ్మకాన్ని కలిగి ఉండేవారు. ఆయన భక్తిని పరీక్షించడానికి అల్లాహ్ కలలో కనిపించి, తనకు అత్యంత ప్రియమైన దానిని త్యాగం చేయమని ఆదేశిస్తాడు. ఇబ్రహీంకు తన ఏకైక కుమారుడైన ఇస్మాయిల్ అంటే ప్రాణం.అయినా సరే, దేవుని ఆజ్ఞే తనకు ముఖ్యం అని భావించి, తన కుమారుడిని బలి ఇవ్వడానికి సిద్ధపడతాడు. ఇస్మాయిల్ కూడా తండ్రి నిర్ణయాన్ని గౌరవించి, అల్లాహ్ కోసం తన ప్రాణాలను అర్పించడానికి ఎలాంటి సందేహం లేకుండా ఒప్పుకుంటాడు.తన కుమారుడి మెడపై కత్తి పెట్టబోయే చివరి క్షణంలో, ఇబ్రహీం కళ్ళు గట్టిగా మూసుకుంటాడు. కానీ, ఆయనకున్న అపారమైన దైవభక్తికి మెచ్చిన అల్లాహ్.. ఆ బలిని అంగీకరించి, ఒక దేవదూత (జిబ్రాయిల్) ద్వారా ఆ కుమారుడి స్థానంలో ఒక మూగజీవాన్ని (గొర్రెను) అక్కడ ప్రత్యక్షమయ్యేలా చేస్తాడు.ఇబ్రహీం తెరిచి చూసేసరికి కుమారుడు క్షేమంగా ఉంటాడు, బదులుగా గొర్రె బలి ఇవ్వబడుతుంది. ఈ సంఘటన మానవాళికి ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది. అదేంటంటే, 'భగవంతుడిపై మనకు ఉన్న ప్రేమ, మన స్వార్థం కంటే గొప్పది'.ఈ త్యాగాన్ని స్మరించుకుంటూనే బక్రీద్ రోజున 'ఖుర్బానీ' ఇస్తారు. ఆ త్యాగం చేసిన మాంసాన్ని మూడు సమాన భాగాలుగా చేసి.. ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధుమిత్రులకు, మూడో భాగం తమ కుటుంబానికి పంచుకుంటారు. దీని ద్వారా తోటివారి ఆకలి తీర్చడం, సమాజంలో ప్రేమ, దయ, పంచుకునే గుణం పెంపొందుతాయి.అని తెలియజేశారు.

# వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సురవరం జయంతి వేడుకలు..

-- సురవరం కు నివాళ్లర్పించి

ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జిల్లా అధ్యక్షులు శివసేనా రెడ్డిలు ..



వనపర్తి లోకల్ గైడ్ మే 28 (అంబటిస్వామిప్రతినిధి). వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వనపర్తి సెగ్మెంట్ మొదటి మాజీ ఎమ్మెల్యే, గోల్కొండ పత్రిక వ్యవ స్థాపకులు, స్వర్గీయ సురవరం ప్రతాప్ రెడ్డి 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం దగ్గర స్వర్గీయ సురవరం ప్రతాప్ రెడ్డి చిత్ర పటానికి, విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ మొట్టమొదటి ఎమ్మెల్యే, తెలుగు భాషా సంస్కృతులకు అపార సేవలందించిన మహనీయుడు సురవరం ప్రతాప్ రెడ్డి అని ఆయన కొనియాడారు. ప్రముఖ చరిత్రకారుడు, రచయిత, పత్రిక సంపాదకుడు అయిన సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తెలంగాణ ప్రాంత చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప మేధావిగా ఆయన పేరు చిరస్మరణీయమన్నారు . తెలుగు భాష అభివృద్ధికి, సామాజిక చైతన్యానికి, ప్రజల్లో విజ్ఞాన వికాసానికి ఆయన చేసిన కృషి అపారమైందన్నారు. "గోల్కొండ పత్రిక" ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సామాజిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి అని ఆయన కీర్తించారు. తెలంగాణ చరిత్రను పుస్తక రూపంలో అందించి భవిష్యత్ తరాలకు అమూల్యమైన వారసత్వాన్ని అందించారన్నారు. సాహిత్యం, చరిత్ర, జర్నలిజం రంగాల్లో ఆయన చేసిన సేవలు నేటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరం ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ అధ్యక్షులు కదిరి రాములు, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు మైనార్టీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట ప్రతిఘటన భావితరాలకు స్ఫూర్తిదాయకం




(లోకల్ గైడ్ మహబూబాబాద్ )పదహారు వసంతాల తిరుగబడ్డ రాళ్లు,చరిత్ర మరువని మహోద్యమం. మానుకోట ఘటన జరిగి పదహారేండ్లు అయిన సందర్భంగా స్థానిక రైల్వేస్టేషన్లో మానుకోట రాళ్లను ప్రదర్శిస్తూ నాటి ఘటనను స్మరించుకున్నాడు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన నాటి ఘటన ప్రపంచ ఉద్యమాల చరిత్రలో మైలురాయి వంటిదన్నారు. ఓదార్పు యాత్ర ముసుగులో తెలంగాణ తల్లి గుండెల మీద నడవాలనుకున్న వైఎస్. జగన్మోహన్ రెడ్డికి మానుకోట రాళ్లు గుణపాఠం నేర్పాయన్నారు. ఊరూ, వాడా ఉప్పెనై ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమ కెరటాలు రక్తపు ముగ్గులు పోసి సీమాంధ్ర పెత్తందారీ రుబాబును తరిమికొట్టారన్నాడు. తెలంగాణ ఉద్యమ చరిత్రంతా ఓ ఎత్తైతే... మహిమగల మానుకోట రాళ్ళ ప్రతిఘటన మరో ఎత్తని అన్నాడు. అయితే నాటి ఘటన స్ఫూర్తిగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నాడు. తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసినోళ్లు, ఉద్యమకారుల ఈపులు ఇమానం మోత మోగించినోళ్లు పదవులు అనుభవిస్తుంటే నాలాంటి ఎందరో ఉద్యమకారులు కోర్టుల చుట్టూ తిరిగామని ఆవేదన వ్యక్తంచేశాడు. ఉద్యమకారులను గుర్తించి తగిన న్యాయం చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడం సంతోషకరమన్నాడు. అయినా కూడా ఇచ్చిన హామీల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని అన్నాడు. గుంజె హన్మంతు, బాధరబోయిన రాఘవులు, తూము వెంకన్న, భూక్య సత్యనారాయణ, ముత్తుదొర లాంటి ఎందరో ఉద్యమకారులు ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు, సహాయం లేకుండానే అసువులు బాస్తున్నారని బాధను వ్యక్తపరిచాడు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ త్వరగా పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశాడు. ప్రతి ఉద్యమకారునికి 250గజాల జాగకు తోడు ప్రతి నెలా గౌరవ భృతి ఏర్పాటు చేయాలన్నాడు. ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీమీద పూర్తిస్థాయిలో విశ్వాసం ఉందన్నాడు. అదేవిధంగా మానుకోట కేంద్రంగా సాగిన ఉద్యమం రాష్ట్ర సాధనలో ముఖ్యభూమిక పోషించిన దరిమిలా ఉద్యమకారుల కమిటీలో మానుకోటకు కూడా స్థానం కల్పించాలన్నాడు. కమిటీ కార్యక్రమాలు సైతం మానుకోట నుండే ప్రారంభిస్తే తెలంగాణలోని సబ్బండవర్గాలు హర్షంవెలిబుచ్చుతాయని అన్నాడు.ప్రతియేటా మానుకోట ఘటనను స్మరించుకునేలా భవిష్యత్ తరాలకు తెలంగాణ వీరత్వాన్ని అందించేలా ఉద్యమకారులు కలసికట్టుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తే బాగుంటుందని పేర్కొన్నాడు. గతం, వర్తమానమే కాకుండా భవిష్యత్తులో తెలంగాణ వైపు కన్నెత్తి చూసే ఎవరికైనా మానుకోట రాళ్లు తరిమితరిమి కొడతాయని స్పష్టంచేశారు. విప్లవాల కోట మానుకోట ఉద్యమ జ్వాల తాడిత పీడిత ప్రజలగొంతుకై సూర్య చంద్రులున్నంతవరకూ విరాజిల్లుతూనే ఉంటుందని అన్నాడు.

# ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

## బక్రీద్ వేడుకల్లో ముస్లిం యువకుల వినూత్న విజ్ఞప్తి




(లోకల్ గైడ్ మహబూబాబాద్ ) మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన కేసముద్రం ఈద్గా వేదిక?'గో సంరక్షణ దేశ బాధ్యత' అంటూ నినాదాలు దేశంలో మత సామరస్యం, సోదరభావం మరింత బలోపేతం కావాలనే ఆకాంక్షతో కేసముద్రం ముస్లిం యువకులు ఒక గొప్ప నిర్ణయంతో ముందుకు వచ్చారు. పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని కేసముద్రం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ముగిసిన అనంతరం, ముస్లిం యువకులు గోవు (ఆవు)ను జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఈద్గా ప్రాంగణంలో "హిందూ ముస్లిం భాయ్ భాయ్", "గో సంరక్షణ దేశ బాధ్యత" అనే నినాదాలతో కూడిన ఫ్లెక్సీలను ప్రదర్శించి, తమ సోదరభావాన్ని చాటుకున్నారు. గోవు భారతీయ సంస్కృతికి ప్రతీక ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం యువకులు మాట్లాడుతూ.. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం విలసిల్లాలంటే ఒకరి నమ్మకాలను, సంస్కృతీ సాంప్రదాయాలను మరొకరు గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గోవు కేవలం ఒక జంతువు మాత్రమే కాదని, అది భారతీయ సంస్కృతితో, దేశ రైతాంగ జీవన విధానంతో ముడిపడి ఉన్న పవిత్ర జీవి అని కొనియాడారు."మతాలకు అతీతంగా దేశంలోని ప్రతి ఒక్కరూ గో సంరక్షణకు సహకరించాలి. ఆవును జాతీయ జంతువుగా ప్రకటించడం ద్వారా దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలోపేతం అవుతాయి అని అన్నారు, ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ , మండల ముస్లిం యువకులు, మరియు మత పెద్దలు పాల్గొన్నారు.

# గుడి నిర్మాణానికి అండగా నిలిచిన యన్ ఆర్ ఐ గుడిపూడి తిరుమలరావు

-కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 28 : సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని తులిస్యతండా గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం, గేటు కారేపల్లి గ్రామానికి చెందిన యన్ ఆర్ ఐ గుడిపూడి తిరుమలరావు 10 వేల రూపాయలు వితరణగా అందజేశారు.గుడి నిర్మాణం కోసం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సపావట్ నాగులు నేతృత్వంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గురువారం గుడిపూడి తిరుమలరావు ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు.గుడి నిర్మాణానికి సహకరించాలని కోరారు.స్పందించిన గుడిపూడి తిరుమలరావు తక్షణ సాయం కింద 10 వేల రూపాయలను అందజేశారు.భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు నాగులు తెలిపారు.ఈ సందర్భంగా నాగులు,కమిటి సభ్యులు గుడిపూడి తిరుమలరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.


# రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి నిధులతో సిసి రోడ్ పనులు ప్రారంభం

-భగ్యనగర్ తండా ఉపసర్పంచ్ జి. బిక్కులాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 28 : సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో రాజ్యసభ సభ్యులు మాజీ కేంద్రమంత్రి గారపాటి రేణుక చౌదరి రాజ్యసభ నిధులతో గుగులోత్ బిచ్చ ఇంటి నుండి ఆలోత్ రాందాస్ ఇంటి వరకు నాలుగు లక్షల రూపాయలతో సిసి రోడ్ పనులను భాగ్యనగర్ తండ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గూగులోతు బీక్కు లాల్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ వెనుకబడిన గ్రామపంచాయతీలో అభివృద్ధి కొరకు రాజ్యసభ నిధులు నుండి సిసి రోడ్ కేటాయించినందుకు రేణుక చౌదరి గారికి కృతజ్ఞతలు తెలిపినారు ,అలాగే పంచాయతీలో అనేక రోడ్లు అభివృద్ధికి నోచుకోవడం లేదని మరిన్ని నిధులు కేటాయించాలని సభాముఖంగా తెలియపరిచినారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఈశ్వరి నందరాజు , పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ బద్రునాయక్ , వార్డు సభ్యులు గుగులోత్ నాగేష్ , తేజావత్ భూలి , భూక్య కిషన్ నాయక్ , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూగులోతు హర్ష నాయక్ , గుగ్గులోత్ వీరన్న , తారాచంద్ , రాందాస్ , బిచ్చ , ఆలోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలుతో - రైతు కు మద్దతు ధర



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 28 : కారేపల్లి సోసైటీ ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పట్టుదలతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ద్వారా రైతుకు మద్దతు ధర కల్పించటం జరిగిందని కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం కారేపల్లి సోసైటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశంలో సోసైటీ చైర్మన్ మాట్లాడుతూ సోసైటీ ద్వారా మాధారంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ద్వారా 803 రైతులకు సంబంధించి రూ.11.94 కోట్ల విలువైన 49758.50 క్వింటాళ్ళ మొక్కజొన్నను కొనుగోలు చేయటం జరిగిందన్నారు. దీని ద్వారా రైతులకు రూ.2.99 కోట్లు లాభం చేకూరిందన్నారు. మొక్కజొన్న కొనుగోలు సంబంధించి ప్రభుత్వం పైకం విడుదల చేసిందని, రైతు ఖాతాలో మూడురోజుల్లో జమ కానున్నాయని తెలిపారు. సోసైటీ రుణ వసూళ్లపై ప్రత్యేక కార్యాచరణ చేసినట్లు తెలిపారు. రైతులు తప్పని సరిగా వడ్డీలు చెల్లించి రుణాలు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. రుణాల రెన్యూవల్ చేసుకోవటం ద్వారా రుణమాఫీ, పావలా వడ్డీ రాయితీ పొందవచ్చున్నారు. బకాయిల వసూళ్లకు ఇప్పటికే న్యాయపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే బకాయిదారులకు నోటీసులు ఇవ్వటం జరిగిందన్నారు. రికవరీ సెక్షన్ ద్వారా రుణ వసూళ్లకు జప్తులు, తనఖా పెట్టిన భూములపై జెండాలు పెట్టి స్వాదీనంకు చర్యలు జరుగుతున్నాయన్నారు. రైతు సోదరులు సోసైటీని వినియోగించుకోవటం ద్వారా అర్ధిక అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి బొల్లు హనుమంతరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి అంతర్జాతీయ రూపురేఖలు!

- మంత్రి పొంగులేటి ఆదేశాలతో రూపుదిద్దుకుంటున్న సమగ్ర మాస్టర్ ప్లాన్

- చారిత్రక క్షేత్రంలో వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన



నేలకొండపల్లి : లోకల్ గైడ్ :నేలకొండపల్లి బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ క్షేత్రం అభివృద్ధి కోసం రూ. 2.50 కోట్ల నిధులు మంజూరైన సంగతి తెలిసిందే. అయితే ఈ నిధులతో పాటు ఈ చారిత్రక క్షేత్రానికి అంతర్జాతీయ స్థాయి హంగులు అద్దేందుకు ఇంకా ఎంత వ్యయం అవుతుంది, ఎలాంటి పనులు చేపట్టాలనే అంశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించిన నేపథ్యంలో గురువారం వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం ఇక్కడ క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది.

**- డి.పి.ఆర్ రూపకల్పన కోసం ఉన్నత స్థాయి బృందం**

తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాటి, బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటార్ సి.ఆంజనేయ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారులు, పురావస్తు నిపుణుల బృందం నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని విస్తృతంగా పరిశీలించింది. మంజూరైన రూ. 2.50 కోట్ల నిధుల వినియోగంతో పాటు, భవిష్యత్ నిధుల అంచనాలు, ల్యాండ్ స్కేపింగ్, పర్యాటక హంగుల రూపకల్పనపై నిపుణుల బృందం క్షేత్రస్థాయిలోనే సుదీర్ఘంగా సమీక్షించింది.

**- ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ సర్వే**

మాస్టర్ ప్లాన్‌లో భాగంగా, కేవలం ఉపరితల తవ్వకాలకే పరిమితం కాకుండా ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ జియోఫిజికల్ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీనిద్వారా భూగర్భంలో దాగివున్న చారిత్రక అవశేషాలను శాస్త్రీయంగా వెలికితీసి రక్షించనున్నారు. అలాగే, పర్యాటక వసతుల విస్తరణ కోసం సుమారు నాలుగు ఎకరాల భూమిని సేకరించాలని తీర్మానించారు.

**- ఆధునిక పర్యాటక వసతులు**

ఇక్కడ పర్యాటకుల కోసం చరిత్రను ప్రతిబింబించే త్రీడీ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, ఆడియో-విజువల్ గ్యాలరీలు, ఓపెన్ ఎయిర్ అంఫీ థియేటర్, అంతర్జాతీయ స్థాయి వాకింగ్ మార్గాలు, లైటింగ్ వంటి మౌలిక వసతులను ఈ నివేదికలో చేర్చనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు, పూర్తి వ్యయ అంచనాలతో కూడిన ఈ 'సమగ్ర నివేదిక' ను రాబోయే రెండు నెలల్లో ప్రభుత్వానికి సమర్పిస్తామని వారసత్వ శాఖ డైరెక్టర్ వెల్లడించారు.

## ముస్లిం సోదర సోదరిమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు ప్రభుత్వ విప్ విజయరమణ రావు



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి మే 28 (లోకల్ గైడ్ తెలంగాణ)పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట సమీపంలో గల చందపల్లి ఈద్గా వద్ద బక్రీద్ పండుగను పురస్కరించుకొని గురువారం రోజున అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొని పెద్దపల్లి జిల్లా ముస్లిం సోదర సోదరిమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగం, సేవాభావానికి ప్రతీక బక్రీద్ పండుగ.

--- ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ చెప్పిన ఎమ్మెల్యే మేఘారెడ్డి..



వనపర్తి లోకల్ గైడ్ మే 28:( అంబటి స్వామి ప్రతినిధి).. త్యాగం, ప్రేమ, సహనం, సేవాభావానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర పండుగ బక్రీద్ అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చెప్పారు. గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా గోపాలపేట వెళ్లే రోడ్డు పక్కన ఉన్న ఈద్గా వద్ద కు ఎమ్మెల్యే వెళ్లి ముస్లిం సోదరుల ను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స మాజంలో సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం, మత సామరస్యం, పరస్పర గౌరవం మన సమాజానికి బలమైన పునాది అని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజలందరూ కలిసికట్టుగా శాంతి, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రివర్యులు స్వర్గీయ



: సత్తుపల్లి:లోకల్ గైడ్ :. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రివర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి 103 జయంతి కార్యక్రమం లో పాల్గొన్న.... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి పట్టణం లో ఎన్టీఆర్ గారి విగ్రహం కు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన . రాగమయి దయానంద్.తెలుగువాడి ఆత్మ గౌరవం నిలబెట్టిన స్వర్గీయ శ్రీ ఎన్టీఆర్ గారి ఆశయాలు కొనసాగిస్తాము అని తెలియజేసిన.... మీాూ రాగమయి దయానంద్ గారు... ఈ కార్యక్రమం లో సత్తుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు...

## బక్రీద్ ప్రార్థనలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మిరియాల ప్రీతమ్

-ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మిరియాల ప్రీతమ్




శేరిలింగంపల్లి, మే 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్: బక్రీద్ పండుగ సందర్భంగా చందానగర్ ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో కాంగ్రెస్ యూత్ నాయకులు మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో, పరస్పర గౌరవంతో కలిసి జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి నెలకొనాలని కోరుతూ ముస్లిం సోదరులకు మరోసారి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్బర్ ఖాన్, మత పెద్దలు, స్థానిక నాయకులు, చందానగర్ ప్రాంతానికి చెందిన ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## మున్నూరుకాపు యువతకు సువర్ణావకాశం

-తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా వివాహ పరిచయ వేదిక

-మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గంప చంద్రమోహన్




హైదరాబాద్, మే 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో మున్నూరుకాపు యువతీ యువకుల కోసం ప్రత్యేకంగా "వివాహ పరిచయ వేదిక" కార్యక్రమాన్ని మే 31వ తేదీ ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గంప చంద్ర మోహన్, మణికొండ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి హైదరాబాద్ నగరంలోని కాచిగూడలో ఉన్న మున్నూరుకాపు భవన్‌లోని మైదం అంజయ్య హాల్‌లో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. మున్నూరుకాపు సంఘానికి చెందిన పెళ్లి కాని యువతీ యువకులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమాజంలో మంచి కుటుంబాల మధ్య పరిచయాలు పెంపొందించేందు కు, యువతకు సరైన జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. వివాహ సంబంధాల కోసం విశ్వసనీయమైన వేదికను అందించడమే మహాసభ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరుకాపు సంఘ నాయకులు, ప్రముఖులు, యువత పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంఘ సభ్యులు అందరూ సహకరించాలని కోరారు.

# మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం...

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

కోట్లాది రూపాయల

అభివృద్ధి పనులకు శ్రీకారం

గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, మౌళిక సదుపాయాల

అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎస్సీ కాలనీల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయింపు

ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం



ఎర్రుపాలెం, మే 28:లోకల్ గైడ్ :మధిర నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఆలయ పునర్నిర్మాణ పనులకు వరుసగా శంకుస్థాపనలు చేశారు.ముందుగా ఎర్రుపాలెం మండలం గోసవీడు గ్రామంలో" 2 కోట్ల 80 లక్షలతో గోసవీడు నుండి రామకృష్ణాపురం వరకునిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 35 లక్షలతో గోసవీడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 2 కోట్లతో రామన్నపాలెం నుండి కట్లేరు చెరువు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఇనగాలి గ్రామంలో 6 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సైదెల్లిపురం వరకు, 3 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సిద్ధినేని గూడెం వరకు నిర్మించనున్న బిటీ రోడ్డు నిర్మాణ పనులకు, 31 లక్షలతో ఇనగాలి ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ములుగుమాడు గ్రామంలో కోటి 29 లక్షలతో చేపట్టిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, ములుగుమాడు నుండి నాగవరప్పాడు వరకు 3 కోట్ల 75 లక్షలతో,ములుగుమాడు నుండి సైదేల్లిపురం వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ములుగుమాడు ఎస్సీ కాలనీలో 63లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.తక్కెలపాడు గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో తక్కెళ్ళపాడు నుండి మధిర ఆర్ అండ్ బి రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 69 లక్షలతో తక్కెల పాడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.పెద్ద గోపవరం గ్రామంలో 132/33 కేవీ ఎర్రుపాలెం సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, జమలాపురం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి అత్యుత్తమ మౌళిక సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిధుల కొరత లేకుండా పనులు వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ప్రధాన రహదారులతో పాటు మారుమూల గ్రామాల అనుసంధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టడం జరిగిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందనీ, సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో స్థానిక రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 103వ జయంతికి ఘన నివాళులు

## లకారం ట్యాంక్ బండ్ వద్ద పువ్వాడ, నామ, సండ్ర, తాటి నివాళి



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం: ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ నందు మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. "తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్. పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు చరిత్రలో నిలిచిపోతాయి.రాజకీయాలకతీతంగా ఎన్టీఆర్ సేవలు స్మరించుకోవాల్సిన అవసరం ఉంది" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓట్ల కోసం పరుగులు..

## వడ్ల కోసం జాప్యాలు..రైతు కన్నీళ్లపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

-కోతలకంటే ముందే కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయలేరా..?-రైతు కష్టానికి విలువ ఎప్పుడొస్తుంది..?-

కళ్ళలలో నీటిలో వడ్లు..రైతు కంట్లో కన్నీళ్లు ఎన్నాళ్ళు ఈ కష్టాలు ఏ ప్రభుత్వం తీరుస్తుందో ఎదురుచూస్తున్న రైతులు



హైదరాబాద్, మే 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్రంలో ప్రతి పంట సీజన్ వచ్చిందంటే రైతుల గుండెలలో భయం మొదలవుతోంది. వానలు పడతాయా..? పంట నిలుస్తుందా..? అన్న ఆందోళన కంటే, పండించిన వడ్లు ఎక్కడ అమ్మాలి..? కొనుగోలు కేంద్రం ఎప్పుడు తెరుస్తారు..? అధికారులు ఎప్పుడు వస్తారు..? అనే భయమే రైతును ఎక్కువగా వేధిస్తోంది. రైతు ఏడాది పొడవునా చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకునే సమయంలో మాత్రం ప్రభుత్వం చేతులెత్తేస్తోంది. ప్రతి ఎన్నికల సమయంలో రైతు సంక్షేమమే తమ లక్ష్యమని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు, పంట కోతల సమయానికి మాత్రం రైతును గాలికొదిలేస్తున్నాయి. ఓట్ల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసే పాలకులకు రైతు వడ్ల కొనుగోలు కోసం ముందస్తు ఏర్పాట్లు చేయడం మాత్రం భారంగా కనిపిస్తోంది. రైతు కన్నీళ్లు కనిపించవు...కానీ ఎన్నికల లెక్కలు మాత్రం స్పష్టంగా కనిపిస్తాయి. రైతు వడ్లు కోసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే అక్కడ కనబడేది అవ్యవస్థే. ఎక్కడో ఒక మూలలో తార్పులు లేక వడ్లు తడిసి పోతుంటాయి. చాలా చోట్ల ఆరబెట్టుకునేందుకు సరైన ఎత్తైన ప్రదేశాలు ఉండవు. వర్షం పడితే రైతు కష్టం కళ్లముందే నీళ్లలో కలిసిపోతుంది. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగులు లేవు..తూకం యంత్రాలు పనిచేయవు..సిబ్బంది సమయానికి ఉండరు..ఆన్‌లైన్ నమోదు పేరుతో రోజుల తరబడి రైతులను తిరగేస్తున్నారు. చివరకు దళారుల చేతిలో రైతు నష్టపోవాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రభుత్వం నిజంగా రైతు పక్షపాతి అయితే కోతల సమయం వచ్చిన తర్వాత హడావిడి చేయకుండా, ముందుగానే ప్రతి మండలంలో అవసరమైనన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఎన్ని ఎకరాలలో పంట వేశారు..? ఎంత దిగుబడి వస్తుంది..? అనే లెక్కలు అధికారుల దగ్గరే ఉంటాయి. అయినా కూడా ప్రతి సారి అనుకోకుండా ఎక్కువ పంట వచ్చింది అన్నట్లుగా వ్యవహరించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. రైతు వడ్లు తీసుకొచ్చిన వెంటనే కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. వడ్లు నిల్వ చేయడానికి గోదాములు సిద్ధం చేయాలి. ఆరబెట్టుకునేందుకు ఎత్తైన ప్రదేశాలు, తార్పులు, తాగునీరు, కూర్చునే సదుపాయాలు కల్పించాలి. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు చేయాలి. కానీ ఇవేమీ జరగడం లేదు. రైతు రోజుల తరబడి కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తూ అవమానాలు భరించాల్సి వస్తోంది. ఒకవైపు "రైతే రాజు" అని సభలలో ప్రసంగాలు చేస్తూ, మరోవైపు రైతును కొనుగోలు కేంద్రాల వద్ద క్యూల్లో నిలబెట్టి ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం..? రైతు కష్టానికి గౌరవం ఇవ్వలేని ప్రభుత్వాలు రైతు సంక్షేమం గురించి మాట్లాడే హక్కే లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా రైతు సమస్యల విషయంలో మాటలు తప్ప పనులు కనిపించడం లేదు. పథకాల పేర్లు మారుతున్నాయి..ప్రకటనలు మారుతున్నాయి..కానీ రైతు పరిస్థితి మాత్రం మారడం లేదు. రైతు ఇంకా అప్పులలోనే ఉన్నాడు..కొనుగోలు కేంద్రాల చుట్టూనే తిరుగుతున్నాడు... వాన పడుతుందేమో అని ఆకాశం వైపు చూస్తూనే ఉన్నాడు. ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని రైతు సమస్యలను రాజకీయ లాభనష్టాల కోణంలో కాకుండా, జీవనాధార సమస్యగా చూడాలి. రైతు బతికితేనే దేశం బతుకుతుంది. రైతు కంట నీరు ఆగితేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. లేకపోతే "రైతు సంక్షేమం" అనే మాటలు కేవలం ఎన్నికల నినాదాలుగానే మిగిలిపోతాయి.

## రాష్ట్ర ప్రజలందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

-సోదరభావం, త్యాగానికి ప్రతీక ఈద్-ఉల్-అజ్హా.మిరియాల ప్రీతమ్

శేరిలింగంపల్లి, మే 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మిరియాల ప్రీతమ్ రాష్ట్ర ప్రజలందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్) పండుగ త్యాగం, ప్రేమ, మానవత్వం, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో, ఐక్యతతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాల ను ప్రతిబింబిస్తూ ప్రజల మధ్య స్నేహసౌహార్దాలను పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రతి కుటుంబంలో ఆనందం, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని మిరియాల ప్రీతమ్ ఆకాంక్షించారు. ఈ పవిత్ర పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరుతూ మరోసారి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాహస వీరుడు సావర్కర్ నాగురావు నామాజీ




నారాయణపేట మే 28:తొలి స్వాతంత్ర సమరయోధుడు దామోదర్ వీర సావర్కర్ సాహస వీరుడు అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావునామాజీ,సీనియర్ ఆర్ ఎస్ ఎస్ నేత జి. కుర్మన్నకొనియాడారు.సావర్కర్ 133వ జయంతి సంద ర్భంగా గురువారం నారాయ ణపేట జిల్లా కేంద్రం లో నీ వీర సావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ హిందీ హిందూ హిందుస్థాన్!అన్న సావర్కర్ పిలుపు ఆనాటి యువతకు తారక మంత్రంగా పనిచేసింద న్నారు. స్వాతంత్ర ఉద్య మంలో ఉర్రుతలూగించి ఉరికొయ్యాలని కూడా పూల మాలలుగా అందుకున్న భగ త్ సింగ్ ,రాజగురు సుఖదే వులతో సహా, జలియన్ వాలాభాగ్ ఊచకోతకు కార ణమైన సైనిక జనరల్ లండ న్ వీధిలోనే తన తుపాకి తూటాకు బలిచేసిన ఉద్ధం సింగ్ లాంటి యువకుల కేందరికో స్ఫూర్తి ప్రదాత అన్నారు 1857 ప్రథమ స్వా తంత్ర సంగ్రామ చరిత్ర రచ యిత, అండమాన్ జైలులో కాలాపాని చీకటి గదిలో మూ డు ఆ జీవన కారాగార శిక్షల ను అనుభవించిన స్వాతం త్ర వీర వినాయక దామోదర సావర్కర్ చరిత్రలో నిలిచిపో యారని అన్నారు.ఆయన జీవితాన్ని నేటి యువత ఆద ర్శంగా తీసుకుని ఆయన బాటలో నడవాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయ వాది నందు నామాజీ,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ప్రధాన కార్య దర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, ప్రభాకర్, నాయకులు నక్క సత్యనారాయణ,చిన్న రఘు,ఉమాకాంత్,కుర్వ శ్రీను,చలపతి,కుమార్,మణికంఠ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దామరగిద్దలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



నారాయణపేట మే 28: తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు జయంతి వేడుకలు గురు వారం దామరగిద్ద మండల కేంద్రంలో టీడీపీ పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు రాము లు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపె ట్టారు.సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ ఎన్టీ ఆర్ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించి యావత్ తెలు గు ప్రజల కీర్తి ప్రతిష్టలు ప్రపం చానికి చాటి చెప్పిన మహో న్నత వ్యక్తి అన్నారు. సమాజ మే దేవాలయం ప్రజలే దేవు ళ్ళు అన్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. సమాజం లో ప్రతి ఒక్కరికి కూడు గూడు గుడ్డ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చిన ట్లు ఆనాడే ఎన్టీఆర్ చెప్పడం జరిగిందన్నారు. బడుగు బల హీన వర్గాల కోసం తెలుగుదే శం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలను చట్టస భలకు పంపించిన పార్టీ తెలు గుదేశం పార్టీ తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పార్టీని స్థాపిస్తే చంద్రబాబు నాయుడు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన నాయకుడ న్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహా యుగపురుషుడు ఎన్టీ ఆర్ ఆరోజు మహిళలకు ఆస్థిల సమాన హక్కు కల్పించిన ఎన్టీఆర్ అయితే ఈరోజు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించా లని నిన్న మహానాడులో మనవడు నారా లోకేష్ బాబు పార్టీ పరంగా టికెట్లు ఇచ్చి మహిళలకు పెద్దపీట వేయడం తాతకు తగ్గ మనవడు అని అనిపించుకు న్నాడన్నారు. అదేవిధంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని నిన్న నారా లోకేష్ సభ ద్వారా తెలిపాడని పార్టీని ముందుకు తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు లింగరెడ్డిపల్లి సర్పంచ్ మోగులప్ప, వీరన్న గౌడ్, నారాయణగౌడ్ ,నరసప్ప, అనిమిరెడ్డి,హర్షవర్ధన్, కనకప్ప,తదితరులు పాల్గొన్నారు .అనంతరం దామరగిద్ద కార్యక్రమము ముగించుకొని మహబూబ్నగర్ పార్లమెంటు పరిధిలోని షాద్నగర్లో నిర్వహిస్తున్నటువంటి వర్చువల్ మహానాడు సందర్భంగా షాద్ నగర్ కు తరలి వెళ్లారు.

# నేడు పి ఆర్ టి యు ఆధ్వ ర్యంలో పది ప్రతిభావంతు లకు అవార్డుల ప్రదానం



నారాయణపేట మే 28:పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ నెల 29న పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డుల ప్రధానోత్స వ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యాదగిరి జనా ర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి ఒక ప్రకట నలో తెలిపారు.పదవ తరగ తి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన నారా యణపేట జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల మొద టి,రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఈ ఫలితాలు సాధించుటకు నిరంతరము కృషిచేసిన ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ ప్రతిభ అవార్డులు అందజే యడం జరుగుతుందని తెలి పారు. విద్యార్థులు పాఠశాల విద్యను పూర్తి చేసుకొనిభావి భారతానికి అవసరమయ్యే పౌరులుగా ఎదుగుటకు ఉన్నత విద్యను అభ్యసించ డానికి ప్రోత్సహించాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్ర మం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి ,జిల్లా కలె క్టర్ ప్రియాంక,జిల్లా విద్యా శాఖ గోవిందురాజు, అధికా రులు పాల్గొంటున్నట్లు తెలి పారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి శ్రీహరి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశం



నారాయణపేట మే 28:మక్తల్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర పాడి పరిశ్రమ, యువజన క్రీడలు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.మక్తల్ మండలం చిట్యాల- గజరందొడ్డి గ్రామాల మధ్య 20 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి కమ్ బారేజ్ నిర్మాణ పనులను పరిశీలిం చారు.పనుల నిర్మాణ నాణ్యతను పరిశీలించి అధి కారులకు తగు సూచనలు చేశారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి బ్రిడ్జి ని త్వరలో అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు.అలాగే ఉట్కూర్ మండలం మల్లేపల్లి వద్ద 2 కోట్లతో నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించి త్వరగా అందుబాటులోకి వచ్చేలా పని చేయాలని అధికారులను ఆదేశించారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి ఎచ్ పి, బజరంగ్దళ్ డిమాండ్



నారాయణపేట మే 28:గోవును జాతీయ జంతు వుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ నాయకులు డిమాండ్ చేశారు. పవిత్ర గోమాత వధను ప్రోత్సహిం చేలా ఓ వర్గం చేస్తున్న కుట్ర ను విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండించింది. ఇం దులో భాగంగా జిల్లా కేంద్రం లోని వీరసావర్కర్ చౌరస్తాలో గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా నాయకులు మాట్లాడు తూ గోరక్షణ కోసం దేనికైనా సిద్ధమన్నారు. గో సంరక్షణ కోసం ప్రాణ త్యాగానికి కూడా వెనకాడబోమని స్పష్టం చేశా రు. హిందూ సమాజ భావో ద్వేగాలను రెచ్చగొట్టేలా ప్రవ ర్తిస్తే సహించేది లేదని హెచ్చ రించారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు.దేశంలోని 50 శాతానికి పైగా ఆయా రాష్ట్రా ల్లో గోవధ నిషేధ చట్టాలు అమలులో ఉన్నాయన్నా రు. గోవధకు పాల్పడిన గోవ ధను ప్రోత్సహించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామ న్నారు. అంతకు ముందుగా వీర సావర్కర్ జయంతి వేడుకలను జరిపారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివ కుమార్, వీఎచ్ పీ పట్ట ణ అధ్యక్షులు మురళి భట్టాడ్, కదుదాస్ ప్రవీణ్, వడ్ల శ్రవణ్, రఘువీర్ యాద వ్, సందీప్, చెన్నారెడ్డి, ఆకా ష్, రవి కుమార్ గౌడ్, సతీష్, డా . బాలాజీ, కర్లీ రాజ శేఖ ర్, అనిల్ రెడ్డి, కోట్ల చరణ్ రెడ్డి , బాలకృష్ణ, రవి, నర సింహ, కిరణ్, నరేష్, పోలే మోని అంజి, వెంకటేష్, తరు ణ్, రేణుక, అక్షర తదిత రులు పాల్గొన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి,బి ఆర్ ఎస్ నాయకులు



నారాయణపేట మే28: త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ ముస్లిం సోదరుల జీవితాల్లో ప్రశాంతత,సుఖ సంతోషాలు,వెలుగులు నింపాలని బిజెపి,బి ఆర్ ఎస్ నాయ కులు కోరుకుంటూ ఈద్గా వద్దకు వెళ్లి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావునామాజీ,కౌన్సిలర్ ఆపిరెడ్డిపల్లి రాము,బి ఆర్ ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి,చిన్నారెడ్డి,కన్నా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ నాయకులు



నారాయణపేట మే 28:పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం నారాయణపేట జిల్లా జర్నలిస్ట్ నాయకులు ముస్లిం జర్నలిస్టులు,డీపీ ఆర్ వో లకు శు భాకాంక్షలు తెలిపారు.డి పి ఆర్ ఓ కార్యాలయానికి వెళ్ళి డి పి ఆర్ ఓ రషీద్ కు శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం సోదరుల జీవితాల్లో ప్రశాంతత సుఖ సంతోషాలు వెలుగులు నింపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు కే.భీంషేన్ రావు,ఆనంద్,సంజీవ్ ప్రకాష్,రాము,శివ,రఫీ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల వద్ద పటిష్ట బందోబస్తు



నారాయణపేట మే 28: బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా పరి ధిలో ఈద్గాల వద్ద, మసీదుల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికా రులు సిబ్బంది డిఎస్పి మహేష్ నారాయణపేట జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలి పారు. ప్రజలంతా శాంతి యుతంగా తమ పండుగలు జరుపుకోవాలని డీఎస్పీ తెలిపారు. డిఎస్పీతో పాటు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, కృష్ణ చైతన్య , తది తరులు పాల్గొన్నారు.

# హధ్యాస్ మీడియా ఆధ్వర్యంలో రైజింగ్ తెలంగాణ సిఎస్ఆర్ అవార్డ్స్ వేడుకలకు

-ప్రత్యేక అతిథిగా డీజీపీ సీవీ ఆనంద్‌కు ఆహ్వానం

-తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యం..హధ్యాస్ మీడియా



హైదరాబాద్: మే 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ అభివృద్ధి, యువత సాధికారత, మహిళా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహానికి అంకితభావంతో పనిచేస్తున్న హధ్యాస్ మీడియా, నారి నిర్మాణ్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించనున్న "రైజింగ్ తెలంగాణ సిఎస్ఆర్ అవార్డ్స్" వేడుకలకు తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సీవీ ఆనంద్ ని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. నారి నిర్మాణ్ సీఈఓ జగన్నాథం మాదిరెడ్డి, హధ్యాస్ మీడియా డైరెక్టర్ పవన్ కుమార్, అరుణ్, ఆర్‌పీఐ జనరల్ సెక్రటరీ పేరం శివ నాగేశ్వర గౌడ్, ఆర్‌పీఐ మహిళా విభాగ నాయకురాలు గంగాపురం పద్మ, హధ్యాస్ మీడియా ప్రతినిధులు, సంస్థ సభ్యులు కలిసి డీజీపీ సీవీ ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సేవా దృక్పథం, ఆధునిక పోలీసింగ్ వ్యవస్థ బలోపేతానికి డీజీపీ సీవీ ఆనంద్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన యువ పారిశ్రామికవేత్తలు, మహిళా నాయకులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, సామాజిక సేవకులు, ఆటోమొబైల్ రంగ ప్రతినిధులను సత్కరించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నారి నిర్మాణ్ సీఈఓ జగన్నాథం మాదిరెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ప్రజల భద్రత, యువతకు ప్రేరణ, సమాజ సేవలో డీజీపీ సీవీ ఆనంద్ చేస్తున్న కృషి మాకు ఆదర్శం. ఆయన ఆశీస్సులతో ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నాము అని తెలిపారు. హధ్యాస్ మీడియా డైరెక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ..రైజింగ్ తెలంగాణ భావనకు అనుగుణంగా తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడం మా లక్ష్యం అని పేర్కొన్నారు. త్వరలో హైదరాబాద్‌లో జరగనున్న ఈ వేడుకలకు సినీ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# బిజెపి హ కాంగ్రెస్ కుమ్మక్కు -కమ్యూనిస్ట్ నాయకులు కొండ బోయిన నాగేశ్వరరావు , కే.నరేంద్ర




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 28 : ప్రతిపక్షాలపై అందున ముఖ్యంగా కమ్యూనిస్టులపై రాజకీయ కక్ష సాధింపు తీర్చుకోవడంలో బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు నడుపుతున్నాయని, అందులో భాగమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పినరై విజయన్ విషయమే ఎందుకు ఉదాహరణ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. గురువారం కేరళ మాజీ ముఖ్యమంత్రి మరియు పొలిటి బ్యూరో సభ్యులు పినరాయి విజయన్ ఈడి,ఐటి, సిబిఐ ల సోదాలకు నిరసన కార్యక్రమం జరగగా సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ సంస్థలను ఉపయోగించుకొని 10 సంవత్సరాలు కేరళ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన నాయకుడిపై అవినీతి ముద్ర వేయాలని కుట్రలో భాగంగానే సోదాలు నిర్వహించారని విమర్శించారు. గతంలోనూ అనేక ప్రతిపక్ష రాలి బాలిక రాష్ట్ర ప్రభుత్వాలపై కేసులు పెట్టి ముఖ్యమంత్రి లను సైతం జైలుకు పంపారని విడుదలైన తర్వాత నిర్దోషులుగా నిరూపించబడ్డారని అయినా ప్రతిపక్షాలను అణచడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని ఈ విషయంలో కాంగ్రెస్ బిజెపి ఒకటిగానే వ్యవహరిస్తున్నాయని కే నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలనే అనచడం, రాజకీయంగా దెబ్బతీయడం వంటి చర్యలు మానుకోవాలని లేని యెడల ప్రజా ఉద్యమం ద్వారా ఎదుర్కొంటామని నాగేశ్వరరావు తెలిపారు. ఇలానే తన జాలని చూస్తే అణచాలని చూస్తే ప్రజా ఉద్యమాలు వస్తాయని ఆ ఉద్యమాలు లో పాలకపక్షాలుగా ఉన్న కాంగ్రెస్ బిజెపిలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు వస్తాయని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలతో ఇబ్బందులు పడుతుంటే ప్రజలను పక్కదారి పట్టించడం కోసం కాంగ్రెస్ బిజెపి బొమ్మకు రాజకీయాలు నడుపుతూ నీతి నిజాయితీ గల నాయకులను సైతం పంపించడానికి కృషి చేయడం దుర్మార్గమని కే నరేంద్ర విమర్శించారు. ప్రజా ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు ఎలా బతకాలో ఎలా ప్రజలతో నడుచుకోవాలి పెద్ద పెద్ద పుస్తకాలు చదవాల్సిన అవసరం లేద ని కమ్యూనిస్టు నాయకులను చూస్తే సరిపోతుంది అని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ బిజెపి పార్టీలు తమ పాత బంధాలను వదిలిపెట్టి మసలాలని విమర్శించారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ముక్క సీతారాములు , పార్టీ సభ్యులు ఆర్ ఎల్ శ్రీరాములు , రాబోతు కోటయ్య , తిరపయ్య ,సంపత్ , కేత మల్ల సైదులు , బాబు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు సామూహిక ఈదుల్-ఆదా నమాజ్‌లు..

దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు



మిడ్జిల్ మే 28(లోకల్ గైడ్):మిడ్జిల్ మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలోబక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సహోదరులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ముస్లింలు పెద్ద సంఖ్యలో ఈద్‌గాహ్‌లు, మసీదులకు చేరుకొని సామూహిక ఈదుల్-ఆదా నమాజ్‌లు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం మత గురువులు బక్రీద్ పండుగ ప్రాముఖ్యత, త్యాగనిరతి, మానవత్వం, సోదరభావం గురించి సందేశాలు అందించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థనలు చేశారు.నమాజ్‌ల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గ్రామంలోని దర్గాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడి నుంచి పూర్వీకుల సమాధుల వద్దకు చేరుకొని పూలు సమర్పించి వారిని స్మరించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థనలు చేసి ఆధ్యాత్మిక వాతావరణంలో పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మత సామరస్యానికి బక్రీద్ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.అనంతరం ముస్లిం కుటుంబాలు తమ ఇండ్ల వద్ద సంప్రదాయబద్ధంగా పొట్టేళ్లు, మేకలను కుర్బానీ ఇచ్చారు. కుర్బానీ మాంసాన్ని బంధుమిత్రులు, పేదలకు పంచిపెట్టారు. చిన్నారులు కొత్త దుస్తుల్లో సందడి చేయగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# రైతులారా, ఆందోళన చెందకండి! ??




తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ మిల్లులకు తరలించి, మీ పంటను రక్షించే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం తీసుకుంది. ఇప్పటికే 9,214 మెట్రిక్ టన్నుల పంట రక్షించబడింది, రైతులకు ఎలాంటి నష్టం జరగనివ్వము. అన్ని కొనుగోలు కేంద్రాల్లో సేకరణ సాఫీగా సాగుతోంది. దయచేసి సహకరించండి!

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ పరంగా కొనుగోలు చేస్తున్నాం రైతులు ఆందోళనకు గురి కావద్దు కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 27 : అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లిస్తూ ప్రభుత్వంపరంగా కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని శ్రీ కలెక్టర్ ఇలా త్రిపాఠి భరోసా కల్పించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి సేకరిస్తున్న తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు.రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం రాత్రి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాల నేపథ్యంలో ఆయా జిల్లాల్లో ధాన్యం సేకరణను వేగవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్లకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. జిల్లాలో ఇప్పటికే ధాన్యం సేకరణ ప్రక్రియ ముగింపు దశకు చేరిందని అన్నారు. అయితే దిగుబడులు ఆలస్యంగా వచ్చిన చోట ధాన్యం సేకరణ కోసం ఇంకనూ సుమారు 120 వరకు కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. అకాల వర్షం కురిసిన కారణంగా జిల్లాలో బషీరాబాద్, ఉప్లూర్ తదితర ప్రాంతాల్లో సుమారు 40 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం బస్తాలు తడిసినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలన కోసం పంపడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని వేగవంతంగా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తాను కూడా స్వయంగా మిల్లులను సందర్శించి, ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియలను పరిశీలించాలని కలెక్టర్ వెల్లడించారు. తడిసిన ధాన్యం విషయమై ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు మేరకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరుగుతోందని ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు భరోసా కల్పించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందుగా తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు డీసీపీ శుభం నగ్రాలే, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టర్.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డును రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ కే. చంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాపారులతో సమావేశమై తడిసిన ధాన్యం విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. డీఎం సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ( సిఎస్సి), జిల్లా పౌర సరఫరాల అధికారి ( డి సి ఎస్ ఓ)లకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి ( డీఏవో)కు సన్నరకం ధాన్యాన్ని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ( పిపిసిఎస్) లో విక్రయించేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నందున, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,డైరెక్టర్ కరుణాకర్,వ్యవసాయ శాఖ అధికారులు ఆర్థిదారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 28: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు గురువారం ఉదయం జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్ రెడ్డి, డీఎం సివిఎస్‌సి ప్రవీణ్, ఏసీఎస్‌ఓలు కలిసి



డొంకేశ్వర్ సొసైటీ పరిధిలోని నడ్కూడ, గాదెపల్లి, ఉమ్మెడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలకు ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయడంతో పాటు నిల్వ ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించడం, ట్యాబ్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయడం మరియు ఈ నెల 30వ తేదీ నాటికి ధాన్యం సేకరణ పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలను మూసివేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే బ్యాక్‌వాటర్‌లో మునిగిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరాదని స్పష్టమైన సూచనలు చేశారు. అనంతరం నందిపేట్ మండలం జోర్పూర్ గ్రామంలోని పూర్ణిమా పారా బాయిల్డ్ రైస్ మిల్లును సందర్శించి, మిల్లుకు చేరుతున్న లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, మిల్లర్ అంగీకార ప్రక్రియ ను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని మిల్ యాజమాన్యానికి సూచించారు.

# నేడు మహిళా వారోత్సవాలు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కలెక్టర్ గా

నారాయణపేట మే 28:ప్రజా పాలన -- ప్రగతి ప్రణా ళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా మహిళా వారోత్సవాలలో భాగంగా ఈ నెల29 న తేదీన ఉదయం 9:40 గంటలకు నారాయణ పేట ఆర్‌డిఓ కార్యాలయ సమావేశ మందిరంలో "ఎర్లీ చైల్డ్ డెవలప్మెంట్ కార్యక్ర మం నిర్వహించ నున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి నారా యణపేట జిల్లా తెలిపారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు "మొదటి 1000 రోజుల సంరక్షణ" యొక్క ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కల్పించబడు తుందన్నారు. తల్లి శిశు ఆరోగ్య పరిరక్షణ, పోషకా హారం, ఆరోగ్య సంరక్షణ, శిశు ఎదుగుదల వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబ డతాయనీ తెలిపారు. అదేవిధంగా వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.సంబంధిత శాఖల అధికారులు, సిబ్బం ది, గర్భిణీ స్త్రీలు, బాలింత లు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పేట జిల్లాలో నేటి వరకు లక్ష 31వేల986 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ,కలెక్టర్ ప్రియాంక

నారాయణపేట మే 28:,నారాయణపేట జిల్లాలో గురువారం నాటికి 17,148 మంది రైతుల నుండి 1,31,986 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును కొనుగోలు చేయడం జరిగినదనీ జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.దీని విలువ రూ.315.31 కోట్ల రూపాయలు దీనిలో 15986 వరకు మంది రైతులకు రూ.262 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగినదనీ,83 శాతం అలాగే మిగతా అమౌంట్ కూడా 48 గంటల్లో రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందనీ తెలిపారు. అదేవిధంగా మన జిల్లాలో అకాల వర్షాలకు ఎక్కడైనా ధాన్యం తడిసిన అధికారుల సమన్వయంతో వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుంది. అలాగే ధాన్యం కొనుగోలు కూడా మన జిల్లాలో 98 శాతం పూర్తిగా అవడం జరిగిందన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా రెండు రోజుల్లో కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు.

## మహిళా పెట్రోల్ బంక్ ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్ల బృందం

నారాయణపేట మే 28:నారాయణ పేట జిల్లా కేంద్రం లో డీఆర్డీఏ జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా పెట్రోల్ బంక్ ను గురువారం ట్రైనీ కలెక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, సచి న్ ,సురేష్ , పారస్ సందర్శిం చారు. ఈ సందర్భంగా జిల్లా సమాఖ్య సభ్యులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులతో ట్రైనీ కలెక్టర్ల బృందం మాట్లాడారు. పెట్రోల్ బంక్ పెట్టాలనే ఆలో చన ఎలా వచ్చింది? అధి కారుల సహకారం ఎలా ఉంది? ఎంత పెట్టుబడి పెట్టారు? ప్రస్తుతం ఎంత లాభం లో నడుస్తుంది ? తదితర వివరాలను నిర్వా హకులను అడిగి తెలుసు కున్నారు. జిల్లా మహిళా సమాఖ్య సమావేశానికి హాజరైన అప్పటి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సలహా మేరకు తాము పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ముందుకు వచ్చామని, కోయ శ్రీహర్ష డిఆర్డిఏ కార్యాలయం పక్కనే ఉన్న 6 గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఇచ్చి, భారత్ పెట్రోలియం కంపెనీ తో రూ. కోటి 10 లక్షలు ఇప్పించారని, జిల్లా మహిళా సమాఖ్య నుంచి 35 లక్షలు పెట్టుబడి పెట్టి పెట్రోల్ బంక్ పనులు ప్రారంభించామని జిల్లా సమాఖ్య సభ్యులు కలెక్టర్ల బృందానికి తెలిపారు. అయితే అంతలోనే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బదిలీ కావడంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు మధ్యలోనే నిలిచి పోతుందని తాము భావించామని, కానీ కోయ శ్రీహర్ష స్థానంలో జిల్లా కలెక్టర్ గా వచ్చిన సిక్తా పట్నాయక్ ను కలిసి పెట్రోల్ బంక్ గురించి తెలియ జేయడంతో ఆమె సానుకూలంగా స్పందించడంతో పెట్రోల్ బంక్ పనులు పూర్తయ్యాయని, అన్ని అనుమతులతో 2025 ఫిబ్రవరి 21 న రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింప చేసుకున్నట్లు మహిళా సమాఖ్య సభ్యులు కలెక్టర్ల బృందానికి వివరించారు. ఇప్పటిదాకా మహిళా పెట్రోల్ బంక్ ద్వారా 10 లక్షల 23 వేల లీటర్ల పెట్రోల్, 11లక్షల 62 వేల లీటర్ల డీజిల్ విక్రయించగా 61 లక్షల ఆదాయం వచ్చిందని, వేతనాలు, ఇతర ఖర్చులు పోగా, 27 లక్షల 50 వేల లాభంతో పెట్రోల్ బంక్ కొనసాగుతిండనాయ మహిళా సమాఖ్య సభ్యులు కలెక్టర్ల బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వెంకట్ రాములు, డిపిఎం జయన్న తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : బీఆర్ఎస్ నేతల విమర్శ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 28: రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోలేక రోజుల తరబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని సిద్దిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య డిమాండ్ చేశారు.అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దవుతుంటే, రైతులకు భరోసా కల్పించేందుకు మాజీ మంత్రి హరీష్ రావు స్పందిస్తున్నారని వారు పేర్కొన్నారు. సిద్దిపేటలో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించడం హరీష్ రావు ప్రత్యేకత అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పండించిన పంటను అమ్ముకునేందుకు పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రభుత్వానికి పరిపాలన దక్షత లేకపోవడం వల్ల రైతుల విలువైన సమయం వృథా అవుతోందని ఆరోపించారు. జిల్లాలో ఇంకా లక్ష టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని తెలిపారు.రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయకుండా సగం మాత్రమే చేసి మోసం చేశారని, మూడు రైతుబంధు విడతలను కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఎరువుల కోసం రైతులను క్యూల్లో నిలబెట్టారని, ఇప్పుడు ధాన్యం కొనుగోలు చేయకుండా వడ్ల కుప్పల దగ్గరే రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు హరీష్ రావును విమర్శిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షుడు కామన్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, కనకరాజు, వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొండం రవీందర్ రెడ్డి, కీసరి పాపయ్య, ఆంజనేయులు, పరుశరాములు, లక్ష్మారెడ్డి, రెడ్డి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో పజలంతా సుభిక్షంగా ఉండాలి : చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దౌల్తాబాద్ (లోకల్ గైడ్ )మే 28: దౌల్తాబాద్ మండలం మచిన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పెద్దమ్మ తల్లి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆలయ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, గ్రామాభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మచిన్‌పల్లి గ్రామ సర్పంచ్ బొక్కల నాగరాజు, ఉమ్మడి దౌల్తాబాద్--రాయపోల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సర్పంచ్ అనురాధ రమేష్, రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పట సుధాకర్ ముదిరాజ్, నాయకులు దుర్గాప్రసాద్, సిద్ధ గౌడ్ బాలశేఖర్ రెడ్డి, మద్దెల మల్లేశ్, దుద్దెడ స్వామి, శివలింగం, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చర్ల తహసీల్దార్ వైఖరిపై భద్రాచలం ఎమ్మెల్యేకు ఫిర్యాదు జీ ఎస్ పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం ఆగ్రహం



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలంలో గురువారం నిర్వహించిన ఓ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును గొండ్వాన సంక్షేమ పరిషత్ నాయకులు కలిసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం మాట్లాడుతూ చర్ల తహసీల్దార్ పని తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. షెడ్యూల్ ప్రాంత చట్టాలను పూర్తిగా పక్కనపెట్టి అక్రమాలకు సహకరిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీ సంఘాలు ఎన్నిసార్లు మెమోరాండాలు ఇచ్చినా నెలల తరబడి సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు అక్రమంగా భూములు ఆక్రమిస్తున్నప్పటికీ ఒక్క ఎల్‌టిఆర్ కేసు కూడా నమోదు చేయకుండా రెవెన్యూ అధికారులు కలయపన చేస్తున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, 1/59, 1/70, 1996 పేసా చట్టాలను పూర్తిగా విస్మరించి మైదాన ప్రాంత తహసీల్దార్ల మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చర్ల రెవెన్యూ అధికారులు తమ తీరు మార్చుకోకపోతే తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇర్ప రాజు, జీఎస్పీ జిల్లా కార్యదర్శి గోంది లీలాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబాన్ని ఆదుకోవాలి

### రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ



చర్ల : లోకల్ గైడ్ :తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బ తగిలి మరణించిన కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చర్ల ప్రాంతానికి చెందిన కొమ్మినేని శ్రీనివాసరావు గత 40 సంవత్సరాలుగా ఊరూరూ తిరిగి చిత్తుకాగితాలు ఏరుకొని వాటిని అమ్ముతూ తన కుటుంబాన్ని పోషిస్తూ ఇద్దరు కుమారులను చదివించుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే బుధవారం తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తగిలి ఆయన మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో భార్య, ఇద్దరు కుమారులు దిక్కుమొక్కులేని స్థితిలో మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ కుటుంబానికి రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అధికారులు తక్షణమే పంచనామా నిర్వహించి పోస్టుమార్టం పూర్తి చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీనివాసరావు కుమారుల చదువుల కోసం దాతలు ముందుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబానికి న్యూ డెమోక్రసీ పార్టీ అండగా ఉంటుందని కామ్రేడ్ ముసలి సతీష్ హామీ ఇచ్చారు.

## వీవోఏల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలి కరకగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ డిమాండ్



భద్రాద్రి జిల్లా, కరకగూడెం : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు కరకగూడెం మండలంలో వీవోఏల సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ వీఓఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వీఓఏలకు కనీస వేతనం రూ.20,000 చెల్లించాలని, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, అర్హులైన వీఓఏలకు సీసీ ప్రమోషన్లు ఇవ్వాలని, వీఓఏలకు రూ.20 లక్షల సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, ట్యాబ్‌లు మరియు నెట్ సౌకర్యం అందించాలని, జీవో నెంబర్ సవరించి చార్ట్ ఇవ్వాలని, ఈ డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించి అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోగు వెంకటేశ్వర్లు, కొమరం రాంబాబు, బుడగం రాము, వై. రామకృష్ణారెడ్డి, ఊకె రామనాథం, బైరిశెట్టి చిరంజీవి, పాయం నరసింహారావు, కొమరం విశ్వనాథం, గౌరవ సర్పంచ్ కొమరం సత్యనారాయణ, వట్టం సందీప్, డైరెక్టర్ రావుల కనకయ్య, ఉప్పల్ ఆదినారాయణ, బోడ ముత్తయ్య, కటకం లెనిన్ కుమార్, గాంధర్ల సతీష్, కల్లూరు బాలయ్య, బోడ మురళి, తోలెం రామారావు తదితరులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు.

## ఘనంగా కరకగూడెంలో ఈద్-ఉల్-అద్‌హా నమాజ్ ఐక్యతతో ప్రార్థనల్లో పాల్గొన్న మండల ముస్లిం సోదరులు త్యాగం ప్రేమ సోదర భావానికి ప్రతీక --- బక్రీద్





భద్రాద్రి జిల్లా, కరకగూడెం : లోకల్ గైడ్ :పవిత్ర ఈద్-ఉల్-అద్‌హా (బక్రీద్) పండుగ సందర్భంగా కరకగూడెం మండల ముస్లిం సోదరులు ఐక్యంగా కలిసి గ్రామపంచాయతీ పరిధిలోని మోతె గ్రామం చివర బహిరంగ ప్రదేశంలో ఈద్ నమాజ్‌ను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం త్యాగానికి, ప్రేమకు, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, మానవత్వం, ఐక్యత భావాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మండలంలోని ముస్లిం సోదరులందరూ పెద్ద ఎత్తున హాజరై ప్రశాంత వాతావరణంలో నమాజ్ నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. సమాజంలో శాంతి, సుఖసంతోషాలు నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం జామే మస్జిద్ సదర్ సజ్జాద్ హుస్సేన్, పద్మాపురం జామ మస్జిద్ సదర్ ఎం.డి. సద్దాం, మాజీ కో-ఆప్షన్ సభ్యులు సొందు పాషా, ఖాజా హుస్సేన్, ఎం.డి. హకీమ్, పఠాన్ యాకూబ్, మహిమూద్, సయ్యద్ ఫజల్, ఎం.డి. రఫీ, పఠాన్ అక్బర్, సయ్యద్ షౌకత్, ఎస్.కే. యాకూబ్, అబ్దుల్లా, రియాజ్ తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు, పెద్దలు, యువకులు, మండల ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు నిర్వహించిన శేర్లింగంపల్లి టీడీపీ నాయకులు




శేరిలింగంపల్లి, మే 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మియాపూర్ జేపీ నగర్‌లో అమర్ చంద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మాదాపూర్ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్‌లో ఆరేపల్లి శివ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం హైదర్ నగర్‌లోని భాగ్యనగర్ సొసైటీలో పోలిన సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ఎన్టీఆర్ పేదవాడికి తిండి, గూడు, బట్ట అనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల గుండెలలో చెరగని ముద్ర వేసుకున్న మహానేత అని కొనియాడారు. తెలంగాణలో పటేల్-పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేయడం ఎన్టీఆర్ దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే 1982లోనే రూ.2 కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి తెలుగు ప్రజల ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన ఆశయ సాధనలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు సైబరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దారని, లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు. రాబోయే రోజులలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి పేద ప్రజలకు సేవలందించే దిశగా పార్టీ కార్యాచరణ రూపొందిస్తోందని, వచ్చే రెండు మూడు నెలలలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆరేపల్లి శివ గౌడ్, బీఎస్ఎన్ కిషోర్ యాదవ్, పోలిన సుబ్బారావు, సోమ మధుమోహన్, అమర్ చంద్ దాసరి, శ్రవణ్ కుమార్, సాంబశివరావు, నారాయణ రావు, రంగారావు, ఐఆర్‌కే రాజు, నాని కరి, రామారావు, గంట పరమేశ్వరరావు, శేషుబాబు, సత్యనారాయణ రాజు, అనిల్, కేఎస్ఆర్ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం.. మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు,భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.గురువారం జిల్లాలోని చెన్నూరు మండలం బావురావుపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతు ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని,ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి సంవత్సరం ఎకరానికి 25క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని,ఈసారి 28నుండి 32క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు.చెన్నూరు,కోటపల్లి ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తున్నందున జూన్15వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. 2022-23లో 1లక్ష13వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈసారి ఇప్పటివరకు1లక్ష 27వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.జూన్ 6వరకు 30వేల నుండి 40వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.మొత్తంగా దాదాపు1లక్ష 60వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు.హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి,దిగుమతులను వేగవంతం చేసినట్లు తెలిపారు.లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడామని,ఇసుక లారీలను ధాన్యం రవాణాకు మళ్ళించినట్లు తెలిపారు.కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను తప్పుదారి పట్టిస్తు ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని,పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు.చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని,రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు చెన్నూరు మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతు ందని,జైపూర్ మండలంలో వచ్చే 3రోజులలో ధాన్యం ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు.పెద్దపల్లి,కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2గోదాములను ఇచ్చారని,అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయనున్నట్లు తెలిపారు.జైపూర్ మండలంలోని సుముఖ గోదాములోకి చెన్నూర్ నుండి వచ్చే ధాన్యాన్ని అనుమతించనున్నట్లు తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 70శాతం ధాన్యం ప్రక్రియ పూర్తి చేసామని,చెన్నూరు,కోటపల్లి మండలాలకు సంబంధించి ధాన్యం ప్రక్రియను మరో 15రోజులలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వచ్చే నెల 7నుండి వర్షాలు వచ్చే అవకాశం ఉందని,ఈలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దాదాపు10వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కూడా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఇంచెంచెర్వుపల్లిలో భారీ అగ్నిప్రమాదం

## వందల ఎకరాల పంట భూములకు నష్టం.. రూ.15 లక్షల ఆస్తి దగ్ధం



ములుగు జిల్లా, వెంకటాపూర్ : లోకల్ గైడ్ :ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తుల అనాలోచిత చర్యల వల్ల భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామ పరిసర ప్రాంతాల్లో చెలరేగిన మంటలు వేగంగా వ్యాపించి వందల ఎకరాల వ్యవసాయ భూములను అగ్నికి ఆహుతి చేశాయి. ఈ ప్రమాదంలో 5 ఎకరాల వరి పంట పూర్తిగా దగ్ధమవగా, మూడు బోర్ మోటార్లు, పైపులు, వందల సంఖ్యలో వరిగడ్డి కట్టలు మంటల్లో కాలిపోయాయి. మంటలు గ్రామం వైపు విస్తరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఈ సందర్భంగా అప్రమత్తమైన విలేజ్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ కామా అశోక్ వెంటనే 100 నంబర్‌కు, ఫైర్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని గ్రామ యువకులు, రైతుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. గ్రామస్తులు సమయానికి స్పందించి సహకరించకపోయి ఉంటే మరింత భారీ నష్టం జరిగేదని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో సుమారు రూ.15 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సేఫ్టీ అధికారులను గ్రామస్తులు అభినందించారు.

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం : పిడిశెట్టి రాజు



హుస్నాబాద్ ( లోకల్ గైడ్) మే 28:కోహెడ మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలను సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ సరికొత్త ప్రభంజనం సృష్టించి తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేసిన నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు.పేదల సంక్షేమం కోసం రూ.2 కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాలు వంటి విప్లవాత్మక, చారిత్రాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ చేసిన విశిష్ట సేవలను గుర్తించి భారత అత్యున్నత పురస్కారం “భారతరత్న” ప్రదానం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల జయశంకర్, గోవిందు మనేషం, రచూరి మల్లేశం, ఎస్.రమేష్, సంపత్, శంకర్, సుభాష్, తిరుపతి, అనిల్ కుమార్ యాదవ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలతో మహిళలకు ఆర్థికాభివృద్ధి

### పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది : మంత్రి సీతక్క



ములుగు జిల్లా, మంగపేట : లోకల్ గైడ్ :ములుగు జిల్లా మంగపేట మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. గురువారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఆడబిడ్డల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని, చట్టబద్ధమైన వయస్సు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని, బాలికల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, మంగపేట తహసీల్దార్ తోట రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లలో శ్రీ ధన్వంత్రి డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ (జిల్లా బ్యూరో) :భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ధన్వంత్రి డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్‌ను ప్రారంభించారు. అనంతరం ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హాస్పిటల్‌ను ఏర్పాటు చేసిన డాక్టర్ శ్రీ పెద్దాడ గీతానంద్ (టీ.డీ.ఎ.స్) ని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు.



ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు విస్తరించడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణ

### ఐటీడీఏ ఆధ్వర్యంలో 15 రకాల కోర్సుల్లో శిక్షణ -- ప్రాజెక్టు అధికారి బీ రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ ( జిల్లా బ్యూరో) : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీడీఏ ఆధ్వర్యంలోని వైటీసీలలో వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నందున సంబంధిత తహసీల్దార్లు తమ పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతను గుర్తించి ఐటీడీఏ కార్యాలయంలోని భవిత సెల్‌ను సంప్రదించేలా తగు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇల్లందు, ఖమ్మం, భద్రాచలం వైటీసీలలో మరియు అశ్వరావుపేట గిరిజన భవనంలో నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు 15 రకాల కోర్సుల్లో వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దాదాపు మూడు నెలలపాటు ఉచిత భోజన, వసతి సదుపాయాలతో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత తహసీల్దార్లు తమ మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న గిరిజన యువతను గుర్తించి భద్రాచలం ఐటీడీఏలోని భవితా సెల్‌ను సంప్రదించేలా సహకరించాలని కోరారు. మరిన్ని వివరాలకు భవితా సెల్ ఫోన్ నంబర్లు 6302608905, 9063888994లను సంప్రదించాలని సూచించారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ ..




బెల్లంపల్లి (లోకల్ గైడ్).మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చింతల వసంత ఆధ్వర్యంలో చింతల చొక్కయ్య,పులాల కనకయ్య ల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో తిలక్ స్టేడియం



వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం పట్టణంలో అంబలి పంపిణీ చేశారు.పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులకు నిరుపేదలకు కూలీలకు ఆటో డ్రైవర్లకు బాటసారులకు చిరు వ్యాపారస్తులు సుమారు 500మందికి ఉచితంగా అంబలి పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.పలువురు దాతల సహకారంతో ప్రతిరోజు అంబలి పంపిణీ ద్వారా ప్రజల దాహాన్ని తీర్చే ప్రయత్నం చేస్తున్నామని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిలక్ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కంటెవాడ నాగేష్ కుమార్,కజ్జం రమేష్,రత్నం రాజం,గంట శ్రీనివాస్,భోగ శ్రీనివాస్,చింతల లోకేష్,గూడెపు మహేందర్ రెడ్డి,మాదరబోయిన రాజేందర్,నాగుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి జిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ భాస్కర్ రెడ్డిని గోలేటి లోని ఆయన కార్యాలయంలో బెల్లంపల్లి కాంగ్రెస్,ఐ ఎన్ టి యు సి నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గెల్లి రాజలింగు యాదవ్,ఐ ఎన్ టి యు సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ప్రకాష్,కాంగ్రెస్ నాయకులు గెల్లి రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మసీదులు,ఈద్గాలు, చెక్‌పోస్టులను తనిఖీ చేసిన డిసిపి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్,మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల,మందమర్రి,బెల్లంపల్లి తదితర ప్రాంతాల్లో అర్ధరాత్రి పలు మసీదులు,ఈద్గాలు,చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పండుగ విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.ఎక్కడైనా చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని పోలీసు అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.బక్రీద్ (ఈద్-ఉల్-అధా)పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మంచిర్యాల జోన్ పరిధిలోని మసీదులు,ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.మత సామరస్యానికి భంగం కలిగించేలా రెచ్చగొట్టే పోస్టులు చేయడం,అసత్య ప్రచారాలు,వదంతులు వ్యాప్తి చేయడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర సహాయం,సమాచారం కోసం స్థానిక పోలీసులను,డయల్100ను సంప్రదించాలని సూచించారు.

# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ దానగుణం, భక్తి, త్యాగానికి ప్రతిరూపం ఈద్-అల్-అధా

-చందానగర్ డివిజన్ ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ (ఈద్-అల్-అధా)

-హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, మే 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పండగ భక్తి త్యాగానికి ప్రతిరూపం ఈద్-ఆల్-అధ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దైవ ప్రవక్త హజరత్ ఇబ్రహీం అపారమైన భక్తి, త్యాగనిరతిని స్మరించుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు బక్రీద్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని పేర్కొన్నారు. మానవతా విలువలు, పరస్పర సహకారం, దానగుణం, ప్రేమాభిమానాలను పెంపొందించే గొప్ప పండుగ బక్రీద్ అని అన్నారు. సకల గుణాల కన్నా దానగుణమే ముఖ్యమనే సందేశాన్ని ఈ పండుగ ప్రపంచానికి చాటిచెబుతుందని తెలిపారు. సమాజంలో సౌభ్రాతృత్వం, శాంతి, సామరస్య భావనలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. ముస్లిం సోదర సోదరీ మణులందరికీ మరోసారి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ...“ఈద్-అల్-అధా ముబారక్!”అని పార్ నంది శ్రీకాంత్ పేర్కొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు...

## ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల ముస్లింలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.త్యాగం,కరుణ,శాంతికి ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్-ఉల్-అధా)పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈద్గాలు,మసీదుల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.ప్రార్థనల సమయంలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఈద్గాల వద్ద ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు,ట్రాఫిక్ మళ్లింపు చర్యలు అమలు చేస్తున్నారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతు బక్రీద్ పండుగ త్యాగానికి,ప్రేమ,మానవత్వానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పర్వదినమని



పేర్కొన్నారు.ప్రజలంతా పరస్పరం తమ తమ మతాలను గౌరవించుకుంటు సోదరభావంతో పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.పండుగ సందర్భంగా కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈద్గాలు,మసీదులు,ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే వదంతులు,అసత్య ప్రచారాలను నమ్మవద్దని పోలీస్ కమిషనర్ సూచించారు.ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు స్థానిక పోలీసులను,డయల్100ను సంప్రదించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్... ఇచ్చిన హామీలు నెరవేర్చిన మహనీయుడు.. టిడిపి పట్టణ అధ్యక్షులు మణి రామ్ సింగ్.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు,టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మని రామ్ సింగ్ మాట్లాడుతు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం స్థాపించిన 9నెలలలోనే అధికారంలోకి తీసుకువచ్చి రికార్డు సృష్టించడమే కాకుండా ఎంతోమంది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారికి రాజకీయ అవకాశాలు కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు చేసి చరిత్ర లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.ఆయన పార్టీ ఆవిర్భావం కంటే ముందు చేసిన వాగ్దానాలను గెలిచిన తర్వాత 2రూపాయలకు కిలో బియ్యం,మద్యపాన నిషేధం,పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు,మండల వ్యవస్థ పునరుద్ధరణ,జనతా వస్త్రాలు,నిత్యవసర సరుకులు రేషన్ షాపుల ద్వారా పేదలకు పంపిణీ చేసిన మహనీయుడు అని అన్నారు.సింగరేణిలో 1985లో పరుగు పందెం ద్వారా నిరుద్యోగ యువకులకు పరుగుపందెం ద్వారా దాదాపు 40వేల మంది నిరుద్యోగులకు ఒక్క నయా పైసా తీసుకోకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించిన మహానుభావుడు ఆయన అన్నారు.సింగరేణి కాలరీ సంస్థ నష్టాలలోకి పోకుండా కాపాడి కార్మికులకు10శాతం లాభాల వాటా కూడా ఇచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని,ఇప్పటికీ సింగరేణిలో కార్మికులు 32శాతం లాభాల వాటా తీసుకుంటున్నారని,బీసీలకు 33శాతం రిజర్వేషన్లు మహిళాలకు డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలు,బడుగు బలహీన వర్గాలకు సొంత ఇంటి పథకం అమలు చేసి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహానుభావులు ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య,సింగరేణిలో ప్రైవేటీకరణ రద్దు,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని,సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు.గెలిచిన ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిర్వహించాలని,అంతేకాకుండా కొత్త బొగ్గు గనులను తెరిచి బొగ్గువేలపు పాటలో పాల్గొనకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావులను ఏర్పాటు చేసుకొనుటకు వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు ఆర్ గంగాధర్ గౌడ్,జిల్లా నాయకులు ఓ జీవరత్నం ఎస్ కె అస్గర్ పాషా,ఎండి యాసీన్,ఎం రాజయ్య,పుల్లూరి భూషణ్,బి సత్యనారాయణ,మాదాసి గోపాల్,పి రాములు,తివారి,గైని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అసలే ఎండాకాలం ఆ పై నీటిగోస పట్టించుకొనేవారే లేరా..!

**సరిపోను నీళ్లురాక శివరాం పల్లి వీకర్ సెక్షన్ కాలనీ, ప్రశాంత్ కాలనీ వాసుల ఇబ్బందులు.**

**నీటి సరఫరాకు సమయపాలన లేదు - అధికారులు పట్టించుకోరు.**

**అడుగంటిన భూగర్భ జలాలు - అక్రమంగా బోరుబావులు తవ్వకాలు.**

**కనీసం ఎండాకాలం పూర్తయ్యే వరకైనా పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని కోరుతున్న ప్రజలు**

రాజేంద్ర నగర్ , ( లోకల్ గైడ్ ): అసలే ఎండాకాలం ఆపై పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా కాకపోవడంతో శివరాంపల్లి బీకర్ సెక్షన్ కాలనీ, ప్రశాంత్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీలో వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండలు దంచి కొట్టడంతో ఇళ్లలోని బోరు బావుల్లో నీరు పూర్తిగా అడుగంటిపోయాయి. దీంతో ఒకవైపు తాగనీరు మరోవైపు ఇంటి అవసరాలకు వాడుకునేందుకు బోరు నీళ్ల లేక జనం నానా తంటాలు పడుతున్నారు. ఎండా కాలం ప్రారంభం నుంచి తాగునీటి కోసం ఇబ్బంది పడుతుంటే సంబందింత అధికారులు, సిబ్బంది పాటించుకోరు ఇక ప్రజా ప్రతినిధులు అసలే పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు తాగు నీటిని అందించలేని రాష్ట్ర ప్రభుత్వం గల్లీకో వైన్ షాపు మాత్రం ఏర్పాటు చేసిందని పలువురు విమర్శి సిస్తున్నారు. ఈ ఏడాది వేసవికాలంలోనే ప్రతి బస్తీ, కాలనీ ల్లో సుమారు 50 కి పైగా అక్రమంగా బోరుబావులను తవ్వి ఉంటారని తెలుస్తుంది. కొత్త గా ఇళ్ళు కట్టేవాళ్ళు, పాత ఇళ్లలో బోర్లు ఎండిపోయిన వాళ్ళు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బోర్లు తవ్వితే ఇక నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని పలువురు విమర్శిస్తున్నారు. నీటి సరఫరాకు సమయ పాలన ఉండదు... పంప్ ఆపరేటర్ అసలే పట్టించుకోడు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో రోజు విడిచి రోజు మంచినీటి సరఫరా చేసే విధానం ఉన్నా రాజేంద్ర నగర్ డివిజన్ పరిధిలో మాత్రం ఏ రోజు నీళ్ళొస్తాయో, ఏ రోజు నీళ్లు రావో తెలియని అయోమయం పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉదయం నీళ్లు వస్తే మరికొన్ని ప్రాంతాల్లో సాయంత్రం, ఇంకొన్ని ప్రాంతాల్లో అర్ధరాత్రి నీటి సరఫరా కొనసాగుతుంది. ఈ విధానం వల్ల నిత్యం కూలి ఇతర పనులకు వెళ్లే ప్రజలు తాగునీటిని ఏ విధంగా పట్టుకోగలుగుతారని ప్రశ్నిస్తున్నారు. కనీసం తాగేందుకైనా నీళ్లను పట్టుకొందామంటే పది నిముషాలు, లేదా ఇరవై నిముషాలు సరఫరా చేస్తే ఎలా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఆ నీళ్ళైనా సరిగ్గా వస్తాయా అంటే అది ఉండదు. లోప్రెషర్ తో నీళ్లను సరఫరా చేస్తే ఎక్కడ సరిపోతాయని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇక నీటిని సరఫరా చేసే పంప్ ఆపరేటర్ నీళ్లు ఎప్పుడు వస్తాయో చెప్పారు, ఎంత సేపు వస్తాయో చెప్పక పోగా ఎవరైనా నీటికోసం మాట్లాడితే నిర్లక్ష్యపు సమాధానం చెబుతారని పలువురు విమర్శిస్తున్నారు. ఒకవైపు నీటి సమస్యతో జనం ఇబ్బంది పడుతుంటే పలుచోట్ల నెలల తరబడి మంచినీటి పైపు లైన్లు లికేజీలు ఉన్న వాటిని మారమ్మత్తు చేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు తాగు నీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు నిర్లక్ష్యంగా విధులు నిర్వహించే పంప్ ఆపరేటర్లను చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా ఏళ్ల తరబడి ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్లను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బక్రీద్ పర్వదినం సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముస్లింలకు స్థానిక కాంగ్రెస్ నాయకులు గురువారం శు



భాకాంక్షలు తెలిపారు.కార్పొరేషన్ పరిధిలోనిఅండాలమ్మ కాలనీ ఈద్గా వద్ద,మంచిర్యాల బస్టాండ్ కబ్రస్థాన్ దర్గా వద్ద బక్రీద్ పండుగ వేడుకల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్పొరేటర్ తూముల నరేష్,పలువురు కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతు త్యాగం ప్రేమ సోదర భావాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని,అలాంటి పండుగ వేడుకలను ప్రతి ఒక్కరు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే విధంగా పండుగ జరుపుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## 108 అంబులెన్స్ లో ప్రసవం తల్లి, బిడ్డ క్షేమం

**సమయానికి స్పందన- ప్రాణాలకు రక్షణ**

**108 అంబులెన్సులు ప్రాణ రక్షకులుగా నిలుస్తున్నాయి. జిల్లా మేనేజర్సునీల్ కుమార్**

**108 అంబులెన్స్ సిబ్బందికి తల్లిదండ్రుల కృతజ్ఞతలు-**



నారాయణపేట మే 28:నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ తన నాలుగో కాన్పు నిమిత్తం పురిటినొప్పులు ఎక్కువగా కావడంతో మరికల్ 108 అంబులెన్స్ కు సమాచారం అందించింది.సమాచారం అందుకున్న 108 అంబు లెన్స్ సంఘటన స్థలాని కి,చేరుకొని తిరుగు మార్గమ ధ్యలో, కిష్టాపూర్ గ్రామం దగ్గర అంబులెన్స్ లోనే టెక్నీషియన్ కృష్ణమ్మ సహాయంతో ఆ మహిళ ఆడ శిశువుకు అంబులెన్స్ లోని జన్మనిచ్చింది, తర్వాత వాడిని దగ్గరలో ఉన్న ధన్వాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు, అక్కడ వైద్యుల పరీక్షించి,తల్లి బిడ్డ క్షేమమని మరియు 108 అంబులెన్స్ సిబ్బంది పైలెట్ వినయ్, టెక్నీషియన్ కృష్ణమ్మను బంధువులు వైద్యులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

## శేరిలింగంపల్లిలో ఘనంగా బిఆర్ఎస్ నేత రవి యాదవ్ జన్మదిన వేడుకలు

**-ఉచిత వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమాలతో సేవా కార్యక్రమాలు నిర్వహణ**




సైబరాబాద్, మే 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శేరిలింగంపల్లి 106వ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నేత మారాబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై సందడి చేశారు. జన్మదిన వేడుకల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవి యాదవ్‌ను నాయకులు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు కేక్ తినిపిస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. "రవి యాదవ్ జిందాబాద్", "బిఆర్ఎస్ పార్టీ జై" అంటూ నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగిపోయింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘన స్వాగతం పలికారు. జన్మదిన సందర్భంగా ప్రజా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ఉచిత వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. సాధారణ వైద్యం, రక్తపోటు, షుగర్ పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు తదితర అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రవి యాదవ్ స్వయంగా పాల్గొని ప్రజలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు హాజరై అన్నదానం స్వీకరించారు. ప్రజాసేవే తన లక్ష్యమని, పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తల ఆశీస్సులతో మరింత బాధ్యతగా పనిచేస్తానని రవి యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలను పార్టీ అధిష్టానం తనకు అప్పగిస్తుందనే పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, అభిమానులు, స్థానిక ప్రజలు, పెద్ద ఎత్తున, పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్... ఇచ్చిన హామీలు నెరవేర్చిన మహానీయుడు..

టిడిపి పట్టణ

అధ్యక్షులు మణి రామ్ సింగ్.

బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు,టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మని రామ్ సింగ్ మాట్లాడుతు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం స్థాపించిన 9నెలలలోనే అధికారంలోకి తీసుకువచ్చి రికార్డు సృష్టించడమే కాకుండా ఎంతోమంది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారికి రాజకీయ అవకాశాలు కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు చేసి చరిత్ర లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.ఆయన పార్టీ ఆవిర్భావం కంటే ముందు చేసిన వాగ్దానాలను గెలిచిన తర్వాత 2రూపాయలకు కిలో బియ్యం,మద్యపాన నిషేధం,పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు,మండల వ్యవస్థ పునరుద్ధరణ,జనతా వస్త్రాలు,నిత్యవసర సరుకులు రేషన్ షాపుల ద్వారా పేదలకు పంపిణీ చేసిన మహానీయుడు అని అన్నారు.సింగరేణిలో 1985లో పరుగు పందెం ద్వారా నిరుద్యోగ యువకులకు పరుగుపందెం ద్వారా దాదాపు 40వేల మంది నిరుద్యోగులకు ఒక్క నయా పైసా తీసుకోకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించిన మహానుభావుడు ఆయన అన్నారు.సింగరేణి కాలరీ సంస్థ నష్టాలలోకి పోకుండా కాపాడి కార్మికులకు10శాతం లాభాల వాటా కూడా ఇచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని,ఇప్పటికీ సింగరేణిలో కార్మికులు 32శాతం లాభాల వాటా తీసుకుంటున్నారని,బీసీలకు 33శాతం రిజర్వేషన్లు మహిళాలకు డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలు,బడుగు బలహీన వర్గాలకు సొంత ఇంటి పథకం అమలు చేసి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహానుభావులు ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య,సింగరేణిలో ప్రైవేటీకరణ రద్దు,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని,సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు.గెలిచిన ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిర్వహించాలని,అంతేకాకుండా కొత్త బొగ్గు గనులను తెరిచి బొగ్గువేలపు పాటలో పాల్గొనకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావులను ఏర్పాటు చేసుకొనుటకు వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు ఆర్ గంగాధర్ గౌడ్,జిల్లా నాయకులు ఓ జీవరత్నం ఎస్ కె అస్గర్ పాషా,ఎండి యాసీన్,ఎం రాజయ్య,పుల్లూరి భూషణ్,బి సత్యనారాయణ,మాదాసి గోపాల్,పి రాములు,తివారి,గైని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మరణంలోను ఇద్దరు అందులకి చూపునిచ్చిన చిదురాల అనసూర్య.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తి నివాసురాలు చిదురాల అనసూర్య(85)గురువారం మరణించారు.జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న,తిలక్ వాకర్స్ అధ్యక్షుడు రంగ రామన్నలు మృతురాలి కుటుంబ సభ్యులకు నేత్రదానం గురించి వివరించగా కుటుంబ సభ్యులు నేత్రదానం ద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం చేయడానికి ముందుకు రావడంతో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నిషియన్ ప్రదీప్ కార్నియా సేకరించారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు మృతురాలి కుమారుడు కోడలు చిదురాల రమేష్,వసంత కుటుంబ సభ్యులు నేత్ర దానం ద్వారా ఇద్దరి అందులకి చూపునివ్వాలని నేత్ర దానానికి ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు.జనహిత సేవా సమితి ఆద్వర్యంలో గురువారం చేపట్టిన నేత్రదానం19వ నేత్రదానం అని అన్నారు.వారి స్ఫూర్తితో ప్రజలందరు నేత్ర,అవయవ,శరీరాలు కాల్చి బూడిద అయి వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు.ప్రజలు అపోహాలు వీడి నేత్ర,అవయవ,శరీర దానానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిలక్ వాకర్స్ అధ్యక్షుడు రంగ రామన్న,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శంకర్ సింగ్,మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు,జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న,కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్,భీమిని కనకయ్య,బాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందుతండా త్రాగునిటీ సమస్య పరిష్కరించిన సర్పంచ్ ఉమానరేష్

**-నిండుటెండలో 8 గంటలకు పైగా శ్రమ, కష్టానికి ఫలితం**



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 28 : మాదారం గ్రామ పంచాయతీ లోని గోవిందుతండా గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలనుండి త్రాగునిటీ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతువస్తున్నారు. వేసవికాలాన్ని, గ్రామ ప్రజల సమస్యను గుర్తుపెట్టుకొన్న మాదారం సర్పంచ్ ఉమారాణినరేష్ మైనింగ్ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి పంచాయతీ సిబ్బంది, పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజల సహకారం తో రోహిణికార్తీ మండుటెండలో 8 గంటలకు పైగా 20 మందితో కలిసి శ్రమించి గోవిందుతండా సుధీర్గకాల త్రాగునిటీ సమస్యకు సర్పంచ్ ఉమారాణి నరేష్ పరిష్కారం చూపడం జరిగింది. సర్పంచ్ నిండుటెండలో తన గ్రామ ప్రజలకొరకు సిబ్బంది సహకారం తో పడుతున్న శ్రమను చూసి ప్రజలు నాయకురాలు అంటే మా సర్పంచ్ లా ప్రజల సమస్యను పసిఘట్టి నిరంతరం పోరాడుతూ ఉండాలని సర్పంచ్ ఉమా నరేష్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపినారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ లాలు మంగ, కిలారి వెంకటేశ్వరరావు,వార్డ్ నంబర్ సౌందర్య నగేష్, పంచాయతీ సిబ్బంది,గ్రామ యూవత, పెద్దలు పాల్గొన్నారు.

## మారబోయిన రవి యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..బేరి రామచందర్ యాదవ్

-యువత రాజకీయాలలోకి రావాలని ఆకాంక్ష



శేరిలింగంపల్లి, మే 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లిలో మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రవి యాదవ్ మునుముందు మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. యువత మంచి ఆలోచనలతో రాజకీయాలలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని కోరారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ బహుజనులకు రాజ్యాధికార ఫలాలు అందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయుడు, నరసింహ గౌడ్, వెంకటేష్ మేస్త్రి, సందీప్ యాదవ్, రాజు గౌడ్, వెంకట్, గోపాల్ యాదవ్, రాజు యాదవ్, కిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొని మారబోయిన రవి యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయబడి కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు.గురువారం జిల్లాలోని జైపూర్ మండలం రామారావుపేటలోని సుముఖ గోదాం,హాజీపూర్ మండలంలోని గాయత్రి రైస్ మిల్లును అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలును చేపట్టామని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు,గోదాములకు తరలించినట్లు తెలిపారు.రైస్ మిల్లులు,గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతిని వేగవంతంగా చేపట్టాలని,రోజుకు కనీసం 40నుండి 50లారీల ధాన్యం దిగుమతిని చేయాలని తెలిపారు.ధాన్యం దిగుమతికి సరిపడా హమాలీలను సమకూర్చడం జరిగిందని,దిగుమతి త్వరితగతిన పూర్తి చేసి ఈ నెలాఖరులోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## కాంగ్రెస్ పార్టీ ఓ మంచి నాయకున్నీ కోల్పోవడం విచారకరం.

**పార్థివ దేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు.**



రంగారెడ్డి జిల్లా బ్యూరో లోకల్ గైడ్ : కాంగ్రెస్ పార్టీ ఓ మంచి నాయకున్ని కోల్పోయిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాపరెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. కాకునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిడి మల్లారెడ్డి అనారోగ్య కారణంతో మరణించడం విచారకరమన్నారు. ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, మాజీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, సర్పంచులు లంకల సురేష్ రెడ్డి, కొట్టం నరేందర్ రెడ్డి, చెదురువల్లి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీశ్వర్ అప్ప, కరుణాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, నీల పాండు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, దర్శన్, వార్డు సభ్యులు కోదూరు నర్సింలు, ఎదిరే అరుణ, డిప్యూటీ సర్పంచ్ జయమ్మ, మాజీ డిప్యూటీ సర్పంచ్ తైద పర్వతాలు, కోదూరు రాములు, కోదూరు శ్రీశైలం, ఎదిరే శ్రీశైలం, ఎదిరే మల్లేష్, డోలా రాజు, సొంటే చెన్నయ్య, పంది లింగమయ్య, గోపని భీమయ్య, మోటె శీనయ్య, రావుల పెంటయ్య, గుండె రాణి అస్మా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి



నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు,గోదాములకు తరలించామని,అదేవిధంగా ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ ప్రాంతంలో గల మునీందర్ అండ్ బ్రోస్ ఫర్టిలైజర్స్ గోదాంను అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు మంచిర్యాల జిల్లాకు చెందిన ధాన్యం నిల్వ చేసేందుకు గోదాము కేటాయించినట్లు తెలిపారు.ధాన్యం దిగుమతి వేగంగా నిర్వహించాలని,అవసరమైన మేరకు హమాలి సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు.అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలుగకుండా ధాన్యం నిల్వ చేయనున్నట్లు తెలిపారు.జూన్ 7నుండి వర్షాలు పడే అవకాశం ఉన్నందున,ఈలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.


## వికారాబాద్ జిల్లా ప్రజలందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

**భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు సామూహిక ఈదుల్- ఆదా నమాజ్ లువికారాబాద్ శివారెడ్డి పేటలో ప్రత్యేక ప్రార్థనలు- సోదరభావం, త్యాగానికి ప్రతీక ఈద్-ఉల్-అజ్హా.. - శివ రెడ్డి పెట్ నాలుగో వార్డ్ వాసులకు ఉచిత అంబులెన్స్సయ్యద్ ఇక్బాల్ ఫౌండేషన్ రియల్ ఎస్టేట్ ప్రముఖ వ్యాపారవేత్త**



వికారాబాద్ మే 28 (లోకల్ గైడ్ :వికారాబాద్ జిల్లా నాలుగో వార్డ్ కౌన్సిలర్ సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ రాష్ట్ర ప్రజలందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ.. ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్) పండుగ త్యాగం, ప్రేమ, మానవత్వం, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో, ఐక్యతతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాల ను ప్రతిబింబిస్తూ ప్రజల మధ్య స్నేహసౌహార్దాలను పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రతి కుటుంబంలో ఆనందం, ఆయురారోగ్యాలు ఆకాంక్షించారు. ఈ పవిత్ర పర్వదినాన్ని శివారెడ్డి పెట్ ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరుతూ మరోసారి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రోజూ గంటల తరబడి కంప్యూటర్ కీబోర్డుపై టైప్ చేస్తున్నారా.. అయితే ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే..



డిజిటల్ యుగంలో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు లేకుండా రోజువారీ జీవితం ఊహించలేని స్థితికి చేరుకుంది. ఉద్యోగులు, విద్యార్థులు, గేమర్లు, కంటెంట్ క్రియేటర్లు ఇలా చాలా మంది రోజులో గంటల తరబడి టైపింగ్, స్క్రోలింగ్, క్లికింగ్ చేస్తూ గడుపుతున్నారు. బయటికి చూస్తే డెస్క్ పని శారీరకంగా కష్టమైన పని కాకపోయినా, చేతులు, మణికట్టుపై పడే నిరంతర ఒత్తిడి కాలక్రమేణా తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యువతలో ఈ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని చెబుతున్నారు. నిరంతరం టైపింగ్ చేయడం, మౌస్ ఉపయోగించడం వల్ల రోజుకు వేల సంఖ్యలో చిన్నచిన్న కదలికలు చేతులు, మణికట్టు, వేళ్లపై ప్రభావం చూపుతాయి. పరిశోధనల ప్రకారం కంప్యూటర్‌ను ఎక్కువసేపు ఉపయోగించే వారు గంటకు 18 వేలకుపైగా కీ స్ట్రోక్స్ చేస్తుంటారు. ఈ పునరావృత కదలికలు కండరాలు, టెండన్లు, నరాలపై అధిక ఒత్తిడిని కలిగిస్తాయి. ముఖ్యంగా మణికట్టును వంచి పనిచేయడం లేదా సరైన సపోర్ట్ లేకుండా టైపింగ్ చేయడం వల్ల సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉంటుంది.

## ఎలాంటి సమస్యలు వస్తాయి..

డెస్క్ పనికి సంబంధించిన సాధారణ సమస్యల్లో కార్పల్ టన్నెల్ సిండ్రోమ్, టెండనైటిస్, ట్రిగ్గర్ ఫింగర్, టెన్నిస్ ఎల్బో, మణికట్టు నొప్పులు, బొటనవేలి ఒత్తిడి గాయాలు, నరాల ఒత్తిడి సమస్యలు ఉన్నాయి. ఇవి మొదట చిన్న అసౌకర్యంలా ప్రారంభమైనా, నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలిక నొప్పులకు దారితీస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్యలకు కొన్ని ప్రారంభ సంకేతాలు కూడా ఉంటాయి. వేళ్లలో చిమ్మటలు లేదా మొద్దుబారిన భావన, మణికట్టు నొప్పి, బొటనవేలి అసౌకర్యం, వస్తువులను గట్టిగా పట్టుకోలేకపోవడం, ముందరిచేయిలో మంట, వేళ్లు క్లిక్ అవడం లేదా లాక్ అవడం, టైపింగ్ సమయంలో నొప్పి, రాత్రిళ్లు చేతులు మొద్దుబారడం వంటి లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త అవసరమని సూచిస్తున్నారు. సమస్యను తొందరగా గుర్తిస్తే శాశ్వత నష్టం తప్పించుకోవచ్చు. కానీ లక్షణాలు ఉన్నప్పటికీ అదే విధంగా పని కొనసాగిస్తే పరిస్థితి మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ వంటి నరాల ఒత్తిడి సమస్యలను నిర్లక్ష్యం చేస్తే చేతి బలహీనత, కండరాల క్షీణత, పట్టుదల తగ్గడం, వేళ్ల సమన్వయం కోల్పోవడం వంటి దీర్ఘకాలిక సమస్యలకు దారితీస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## ఎర్గోనామిక్ డివైస్‌లను వాడాలి..

ఇప్పటి వరకు ఈ సమస్యలు ఎక్కువగా వయసు పైబడిన ఉద్యోగుల్లో కనిపించేవి. కానీ ఇప్పుడు యువతలో కూడా వేగంగా పెరుగుతున్నాయి. గంటల తరబడి ల్యాప్‌టాప్ వినియోగం, మొబైల్ స్క్రోలింగ్, వీడియో గేమ్స్, సరైన ఫర్నిచర్ లేకుండా వర్క్ ఫ్రం హోమ్, శారీరక చలనం తగ్గడం వంటివి దీనికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. ఈ సమస్యలను నివారించడంలో సరైన ఎర్గోనామిక్స్ కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. టైపింగ్ సమయంలో మణికట్టును నేరుగా ఉంచడం, కీబోర్డ్, మౌస్‌ను మోచేతి స్థాయిలో ఉంచడం, చేతులకు సపోర్ట్ ఇచ్చే కుర్చీలను ఉపయోగించడం, స్క్రీన్‌ను కళ్ల స్థాయిలో ఉంచడం, నిటారుగా కూర్చోవడం వంటి అలవాట్లు ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అవసరమైతే ఎర్గోనామిక్ కీబోర్డులు, ప్రత్యేక మౌస్ పరికరాలు ఉపయోగించడం కూడా ఉపయోగకరమని చెబుతున్నారు. పని మధ్యలో విరామాలు తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. గంటల తరబడి నిరంతర టైపింగ్ వల్ల కండరాలు, టెండన్లు విశ్రాంతి పొందలేవు. ప్రతి 45 నుంచి 60 నిమిషాలకు చిన్న విరామం తీసుకోవడం, వేళ్లు, మణికట్టుకు స్ట్రెచింగ్ చేయడం, మెడ, భుజాలను కదలించడం, టైపింగ్ సమయంలో అధిక ఒత్తిడి పెట్టకుండా ఉండడం వల్ల సమస్యలను తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త..

చేతుల బలహీనత, నిరంతర నొప్పి, నిద్రలో కూడా చేతులు మొద్దుబారడం, విశ్రాంతి తీసుకున్నా సమస్య తగ్గకపోవడం వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. అవసరమైతే నర్వ్ స్టడీస్, స్కాన్లు చేసి సమస్య తీవ్రతను గుర్తిస్తారు. చికిత్సలో ఫిజియోథెరపీ, మణికట్టు సపోర్ట్, మందులు, జీవనశైలి మార్పులు, తీవ్రమైన పరిస్థితుల్లో శస్త్రచికిత్స కూడా అవసరమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. డెస్క్ పని బయటికి తేలికగా కనిపించినా, దీర్ఘకాలంలో చేతులు, మణికట్టు ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపిస్తుంది. అయితే సరైన భంగిమ, క్రమం తప్పని విరామాలు, వ్యాయామం, సమయానికి వైద్య సలహా తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను చాలా వరకు నివారించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# డెల్‌కు ట్రంప్ భారీ డీల్.. బిలియన్ డాలర్ల కాంట్రాక్ట్




డెల్ సంస్థకు పెంటగాన్ నుంచి భారీ కాంట్రాక్ట్ దక్కింది. డొనాల్డ్ ట్రంప్‌కు అనుబంధంగా ఉన్న ఖాతాలకు భారీ విరాళం ప్రకటించిన కొన్ని నెలలకే, అమెరికా రక్షణ శాఖ నుంచి డెల్ టెక్నాలజీస్‌కు బహుళ బిలియన్ డాలర్ల ఒప్పందం రావడం అమెరికా వ్యాపార, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. డెల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈఓ మైఖేల్ డెల్, ఆయన భార్య సుసాన్ డెల్ గతేడాది పిల్లల భవిష్యత్తు కోసం రూపొందించిన "ట్రంప్ అకౌంట్స్" కార్యక్రమానికి 6.5 బిలియన్ డాలర్ల నిధిని ప్రకటించారు. ఇప్పుడు అదే డెల్ సంస్థకు పెంటగాన్ నుంచి 9.7 బిలియన్ డాలర్ల విలువైన భారీ కాంట్రాక్ట్ దక్కడం గమనార్హం. అమెరికా మీడియా సంస్థ సీఎన్‌బీసీ కథనం ప్రకారం, "డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్ ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ అగ్రిమెంట్-××" కింద ఐదేళ్లపాటు ఈ ఒప్పందం అమల్లో ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా డెల్ ఫెడరల్ సిస్టమ్స్ అమెరికా రక్షణ శాఖకు మైక్రోసాఫ్ట్ 365 సేవలు, క్లౌడ్ సబ్‌స్క్రిప్షన్లు, ఆన్-ప్రెమైజ్ లైసెన్సింగ్ సొల్యూషన్లు అందించనుంది. ఈ ఒప్పందం పూర్తిగా పోటీ ప్రక్రియ ద్వారానే కుదిరిందని అమెరికా రక్షణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. రక్షణ శాఖ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కిర్‌స్టన్ డేవిస్, యాక్టింగ్ నేవీ సీఐఓ బారీ టానర్ మాట్లాడుతూ, ధరలు, సేవల సామర్థ్యం, మొత్తం వ్యాల్యూ చెయిన్ వంటి అంశాలపై సమగ్రంగా పరిశీలించిన తర్వాతే డెల్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా పెంటగాన్, ఇంటెలిజెన్స్ కమ్యూనిటీ, అమెరికా కోస్ట్ గార్డ్ వంటి విభాగాల్లో సాఫ్ట్‌వేర్ లైసెన్సింగ్‌ను ఏకీకృతం చేయనున్నట్లు సమాచారం. దీని వల్ల అమెరికా ప్రభుత్వానికి ప్రతి ఏడాది సుమారు 422 మిలియన్ డాలర్ల వరకు ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2027 ఆర్థిక సంవత్సరానికి 1.5 ట్రిలియన్ డాలర్ల భారీ బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న సమయంలో ఐటీ ఖర్చులను క్రమబద్ధీకరించడంలో ఈ ఒప్పందం కీలకమని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మైఖేల్ డెల్ దంపతుల విరాళం కూడా మరోసారి వార్తల్లోకి వచ్చింది. "ఒక చిన్న ఆర్థిక ప్రోత్సాహం పిల్లల జీవితాన్ని ఎంతగా మార్చగలదో మేము చూశాం. వారి అవకాశాల ప్రపంచం విస్తరిస్తుంది" అని విరాళం ప్రకటించినప్పుడు మైఖేల్ డెల్ వ్యాఖ్యానించారు. ఇదే తమ జీవితంలో అతిపెద్ద దాతృత్వ కార్యక్రమమని కూడా ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఇటీవల ఓ కార్యక్రమంలో మైఖేల్ డెల్‌ను ప్రశంసిస్తూ డెల్ ఉత్పత్తులు కొనాలంటూ ?ప్రజలకు పిలుపునివ్వడం గమనార్హం. 2024 ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన తర్వాత ఆయనకు అభినందనలు తెలిపిన మైఖేల్ డెల్.. సైన్స్ అండ్ టెక్నాలజీ సలహా మండలిలో చేరినట్లు సమాచారం. దాతృత్వ కార్యక్రమాల్లో కూడా డెల్ కుటుంబం చురుకుగా వ్యవహరిస్తోంది. ఇటీవలే టెక్సాస్ విశ్వవిద్యాలయం, ఆస్టిన్‌కు మైఖేల్ డెల్ 750 మిలియన్ డాలర్ల విరాళం ప్రకటించారు. ఈ నిధులతో కృత్రిమ మేధస్సు ఆధారిత వైద్య పరిశోధన కేంద్రం, ఆధునిక వైద్య ప్రాంగణం నిర్మించనున్నారు.

# ఉద్యోగాలపై ఏఐ ప్రభావం.. యువతకు పిచాయ్ సందేశం!

కృత్రిమ మేధస్సు గురించి ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా యువతలో.. విద్యార్థుల్లో ఏఐ తమ ఉద్యోగాలపై ప్రభావం చూపుతుందేమో అనే భయం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఇటీవల 'హార్డ్ ఫోర్క్' అనే పాడ్‌కాస్ట్‌లో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ.. యువతపై తనకు ఎంతో నమ్మకం ఉందని తెలిపారు. ఏఐ వల్ల మార్పులు వచ్చినా, కొత్త తరం ఆ సవాళ్లను స్వీకరించి మంచి భవిష్యత్తును నిర్మిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే పట్టభద్రుల సభలో పిచాయ్ ప్రసంగించబోతున్నారు. ఈ సందర్భంగా.. పాడ్‌కాస్ట్ హోస్ట్ ఏఐ గురించి మాట్లాడితే.. విద్యార్థులు విమర్శిస్తే, ఏమని జవాబిస్తారు? అని సరదాగా ప్రశ్నించారు. 'ప్రతి తరం సవాళ్లను ఎదుర్కొని ముందుకు సాగింది. ఈ తరం కూడా అలాగే సవాళ్లను అధిగమించి మంచి ప్రపంచాన్ని నిర్మిస్తుంది' అని పిచాయ్ సమాధానం ఇచ్చారు. యువత, విద్యార్థులు ఏఐ ప్రభావాన్ని మాత్రమే అనుభవించరు. భవిష్యత్తులో ఏఐ అభివృద్ధిని ముందుకు నడిపించే ప్రధాన శక్తిగా కూడా మారతారు. వీళ్ళే ఏఐ పురోగతికి కారణమవుతారు, దాని ప్రభావాలను కూడా ఎదుర్కొంటారని పిచాయ్ వెల్లడించారు. యువత కొత్త అవకాశాలను సృష్టించే శక్తి కలిగిన వారని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల చాలా కంపెనీలు.. ఉద్యోగులను తొలగించడానికి ప్రధాన కారణం ఏఐ అని చెబుతున్నారు. దీనివల్ల ఉద్యోగాల భద్రతపై మరింత ఆందోళన పెరిగింది. ముఖ్యంగా కొత్తగా చదువు పూర్తి చేసిన యువతలో నిరుద్యోగం కూడా పెరుగుతోందని నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు ఏఐ గురించి భయపడటం సహజమని పిచాయ్ అంగీకరించారు. టెక్నాలజీలో వచ్చే మార్పులు ఎప్పుడూ సమాజంలో భయాన్ని కలిగిస్తాయి. గతంలో వచ్చిన సాధారణ సాంకేతిక మార్పులకు కూడా ప్రజలు భయపడ్డారు.




కానీ.. తరువాత అవే అభివృద్ధికి దోహదపడ్డాయని ఆయన గుర్తుచేశారు. ఏఐ ను కూడా సరైన విధంగా ఉపయోగిస్తే మానవ సమాజానికి ఉపయోగకరంగా మారుతుందని చెప్పారు. ఏఐ వల్ల జరిగే నష్టాలను మాత్రమే కాకుండా.. ప్రయోజనాలను కూడా ప్రజలకు స్పష్టంగా చూపించాల్సిన బాధ్యత టెక్నాలజీ రంగంపై ఉందని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. పరిశ్రమలు, కంపెనీలు, ప్రభుత్వాలు కలిసి బాధ్యతాయుతంగా ఏఐ ని అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని పెంచేందుకు ఇంకా చాలా పని చేయాల్సి ఉందని ఆయన అంగీకరించారు.

# గడ్కరీ కీలక ప్రకటన.. వచ్చేస్తోంది కొత్త రకం స్టవ్!



కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ.. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల కంటే వంటను చౌకగా చేయగల, కొత్త ఇథనాల్ ఆధారిత స్టవ్ టెక్నాలజీని ఆవిష్కరించారు. ఇది భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న బయోఫ్యూయల్ మిషన్‌లో మరో ప్రధాన ముందడుగును సూచిస్తుంది. నాగ్‌పూర్‌లో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ.. ఇథనాల్ ఆధారిత కొత్త స్టవ్ ద్వారా, వంట గ్యాస్ సిలిండర్ల కంటే తక్కువ ఖర్చుతోనే వంట చేయవచ్చని తెలిపారు. ఇది దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతికతగా పేర్కొన్నారు. ఇథనాల్‌ను నీటితో కలిపి మంటను ఉత్పత్తి చేయడం ద్వారా ఈ స్టవ్ పనిచేస్తుంది. ఇది సంప్రదాయ ఎల్‌పీజీ వంటి ఇంధనాల కంటే తక్కువ కాలుష్యాన్ని కలిగిస్తుంది. కాబట్టి గృహ వినియోగానికి ఇది ఒక ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంది. భారతదేశం చమురు అవసరాల కోసం.. సుమారు 87 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుంది. ఈ పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వం ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగాన్ని పెంచుతోంది. ఇప్పటికే దేశంలో పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం కలిపి వినియోగించడం కొనసాగుతోంది. 2014లో 1.5 శాతం నుంచి 2025 నాటికి దాదాపు 20 శాతానికి ఇథనాల్ వినియోగం పెరిగింది. ఇథనాల్ అనేది ప్రధానంగా.. చెరకు, మొక్కజొన్న, వ్యవసాయ వ్యర్థాల నుంచి ఉత్పత్తి అవుతుంది. కాబట్టి ఇది మండినప్పుడు కూడా తక్కువ కాలుష్యం విడుదలవుతుంది. అందువల్ల దీనిని పర్యావరణహిత ఇంధనంగానే పరిగణిస్తారు. ఈ కొత్త టెక్నాలజీ విజయవంతమైతే.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వంట గ్యాస్‌పై ఆధారపడటం చాలావరకు తగ్గుతుంది. ఇదే జరిగితే.. ఖర్చులు కూడా తగ్గే అవకాశం ఉంది. అయితే దీనికోసం భారీ మొత్తంలో ఇథనాల్ ఉత్పత్తి అవసరం అవుతుంది. సరఫరా మాత్రమే కాకుండా.. భద్రత కూడా చాలా ముఖ్యం. ఇవన్నీ సాధ్యమైతేనే ప్రజలు దీనిని విశ్వసిస్తారు. వినియోగించడానికి ముందుకు వస్తారు.

# కోట్ల వ్యయం.. అందని ప్రతిఫలం!

గత కొంతకాలంగా ప్రపంచ టెక్ రంగాన్ని శాసిస్తున్న ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మాయాజాలం ఇప్పుడు ఒక క్లిష్టమైన దశకు చేరుకుంది. అల్లాద్దీన్ అద్భుత దీపంలా వ్యాపార సామర్థ్యాన్ని పెంచి, ఖర్చులను తగ్గించేస్తుందని నమ్మిన బిగ్ టెక్ కంపెనీలకు ఇప్పుడు 'రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్' (ఆర్‌ఓఐ) లేదా 'పెట్టుబడిపై రాబడి' రూపంలో అసలు సవాలు ఎదురవుతోంది. ఏఐ మౌలిక సదుపాయాల కోసం మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఆల్ఫాబెట్, మెటా వంటి దిగ్గజాలు సమష్టిగా 2025లో సుమారు 320 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాయని అంచనా. అయితే, ఈ భారీ వ్యయానికి తగ్గ ప్రతిఫలం వస్తోందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామం ఐటీ ఉద్యోగులకు ఒక రకంగా ఊరటనిచ్చే విషయమేనని పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఎందుకంటే, ఏఐ వాడకం పెరుగుతుందనే నెపంతో ఇప్పటివరకు టెక్ కంపెనీలు లేఆఫ్స్ (ఉద్యోగాల కోత)పై తీవ్రంగా ఫోకస్ చేశాయి. కానీ ఇప్పుడు ఏఐ మితిమీరిన ఖర్చులకు బ్రేకులు పడుతుండడంతో మున్ముందు లేఆఫ్స్ భయాలు తగ్గే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

## ఉబెర్‌లో ఇలా..

ప్రముఖ రైడ్-హెయిలింగ్ సంస్థ ఉబెర్‌లో ప్రస్తుతం జరుగుతున్న అంతర్గత పరిణామాలు ఏఐ బడ్జెట్ సంక్షోభానికి అద్దం పడుతున్నాయి. ఉబెర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) ఆండ్రూ మెక్ డొనాల్డ్ ఇటీవల తమ ఏఐ వ్యయాలను సమర్థించుకోవడం కష్టంగా మారుతోందని బహిరంగంగానే అంగీకరించారు. ఉబెర్ ఎగ్జిక్యూటివ్‌లు అంతర్గతంగా ఈ సమస్యను 'టోకెన్ మాక్సింగ్'గా పిలుస్తున్నారు. డెవలపర్లు భారీ మొత్తంలో ఏఐ కంప్యూట్ టోకెన్లను వినియోగిస్తున్నప్పటికీ ఆ ఖర్చంతా యూజర్లకు మెరుగైన ప్రొడక్ట్‌గా మారుతోందా లేదా అని ట్రాక్ చేయడానికి ఎలాంటి నమ్మదగిన మార్గం లేకపోవడమే దీనికి కారణం. ఉబెర్ సీటీఓ ప్రవీణ్ నెప్పల్లి నాగ వెల్లడించిన వివరాల ప్రకారం.. క్లాడ్ కోడ్ కోసం కంపెనీ కేటాయించిన మొత్తం 2026 బడ్జెట్ కేవలం నాలుగు నెలల్లోనే పూర్తయింది. అయితే, ఉబెర్ ఉద్యోగులు ఏఐ టూల్స్‌ను చాలా మెరుగ్గా స్వీకరించారు. కంపెనీలోని 5,000 మందికి పైగా డెవలపర్లలో 92% కంటే ఎక్కువ మంది ప్రతి నెలా ఏఐ అసిస్టెంట్లను వాడుతున్నారు. ప్రస్తుతం ఉబెర్ రాసే కోడ్‌లో 10% ఏఐ సృష్టించిందే. అయినప్పటికీ, ఏఐ జనరేట్ చేసిన కోడ్ వల్ల కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగవుతోందా అంటే లీడర్‌షిప్ దగ్గర సమాధానం లేదు. ఉత్పాదకత పెరిగిందని చెబుతున్నా దానివల్ల కొత్తగా ఏ ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తయ్యాయనే దానికి, ఖర్చుకు లింక్ దొరకడం లేదు.




## వ్యూహం మార్చుకుంటున్న మైక్రోసాఫ్ట్, డ్యుయోలింగో

కేవలం ఉబెర్ మాత్రమే కాదు, ఏఐ రంగంలో అగ్రగామిగా ఉన్న మైక్రోసాఫ్ట్ సైతం ఇప్పుడు అప్రమత్తమైంది. భారీ ఏఐ విస్తరణల వల్ల పెరుగుతున్న వ్యయాన్ని నియంత్రించడానికి మైక్రోసాఫ్ట్.. ఆంత్రోపిక్ సంస్థకు చెందిన క్లాడ్ కోడ్‌తో సహా కొన్ని బాహ్య ఏఐ కోడింగ్ సబ్‌స్క్రిప్షన్లను తగ్గించడం ప్రారంభించినట్లు సమాచారం. మరోవైపు, లాంగ్వేజ్-లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ 'డుయోలింగో' గతంలో ఉద్యోగుల పనితీరును ఏఐ వినియోగ మెట్రిక్స్‌తో లింక్ చేస్తూ తెచ్చిన అంతర్గత విధానాన్ని వెనక్కి తీసుకుంది. ఏఐ సాధనాలు తమ పని నాణ్యతను పెంచకపోయినా కేవలం టార్గెట్ల కోసం వాటిని వాడాల్సి వస్తోందని సిబ్బంది ఫిర్యాదు చేయడంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది.

## కంపెనీలు చేస్తున్న ప్రాథమిక తప్పిదం ఏంటి?

ప్రముఖ ఏఐ అధ్యాపకుడు అన్ష్ మెహ్రా విశ్లేషణ ప్రకారం.. చాలా కంపెనీలు ఏఐ అమలులో ప్రాథమిక తప్పు చేస్తున్నాయి. ఉద్యోగులు స్వయంగా ఆలోచించి పనిని నిర్మించుకోవడానికి ముందే పూర్తిగా ఏఐ వ్యవస్థలపై ఆధారపడుతున్నారు. దీనివల్ల వచ్చే అవుట్‌పుట్‌ను సరిచేయడానికి, డీబగ్ చేయడానికి మళ్లీ మానవ శ్రమ భారీగా అవసరమవుతోంది. ఫలితంగా.. సామర్థ్యం పెరగకుండానే కేవలం 'టోకెన్ ఖర్చులు' మాత్రమే కొండలా పేరుకుపోతున్నాయి.

## ఏఐ స్వీకరణకు సరైన మార్గం (అన్ష్ మెహ్రా సూచనలు)

తక్కువ రిస్క్ ఉండే రొటీన్ పనుల్లో మాత్రమే నిర్దిష్ట దశలను ఏఐతో ఆడిట్ చేయాలి. ఆయా విభాగాల్లోని అత్యంత అనుభవజ్ఞులైన వ్యక్తులతో మాత్రమే ఎల్‌ఎల్‌ఎమ్‌లను పరీక్షించి అవుట్‌పుట్‌లను ధ్రువీకరించాలి. ఉద్యోగులందరికీ ఏఐ లైసెన్సులు ఇచ్చేసే కంటే ముందు ఏది పని చేస్తుంది, ఏది పని చేయదు అనేది స్పష్టంగా డాక్యుమెంట్ చేయాలి.

## పెరగనున్న భరోసా!

గతంలో ఉబెర్ సీఈఓ దారా ఖోస్రోషాహి మాట్లాడుతూ.. ఏఐ పెట్టుబడుల వైపు వనరులను మళ్లించడం కోసం నియామకాలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. కానీ, ప్రస్తుత ఆర్థిక సమీక్షలు చూస్తుంటే ఈ వ్యూహం ఎంతవరకు లాభదాయకమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టెక్ కంపెనీలు ఏఐ వైపు అనాలోచితంగా పరుగెత్తి, ఉద్యోగులను తగ్గించుకుంటూ పోవడం ఒక తాత్కాలిక ట్రెండ్ మాత్రమేనని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఏఐ వల్ల ఆశించిన స్థాయిలో ఆర్‌ఓఐ రాకపోవడం, పైగా కంప్యూటింగ్ బడ్జెట్లు గుల్లవుతుండడంతో కంపెనీలు తిరిగి క్షేత్రస్థాయి వాస్తవాల్లోకి వస్తున్నాయనే వాదనలున్నాయి. ఫలితంగా, ఉద్యోగుల స్థానాన్ని ఏఐ భర్తీ చేస్తుందనే భయాలు తగ్గి, లేఆఫ్స్ వేగం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని చింతలపూడి శాసనసభ్యులు సోంగా రోషన్ కుమార్ ఘనంగా ఆవిష్కరించారు .



ఏలూరు జిల్లా ,లింగపాలెం ,మే 28 (లింగపాలెం మండలం కె.గోకవరం ఎస్సీ కాలనీలో స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని చింతలపూడి



శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత మారుమూడి థామస్ ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## కైకలూరు మండలం తామరకొల్లు విశ్వవిఖ్యాత జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న కైకలూరు ఎమ్మెల్యే



ఏలూరు జిల్లా ,కైకలూరు ,మే 28 )ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తో కలిసి కైకలూరు మండలం తామరకొల్లు గ్రామములో విశ్వవిఖ్యాత నట సర్వభౌములు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు



స్వర్గీయ పద్మశ్రీ డా. నందమూరి తారఖరామారావు జయంతి సందర్బంగా వారి విగ్రహావిష్కరణలో పాల్గొని వారికీ నివాళులు అర్పించి నాయకులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం మన దేశ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టి. నర్సాపురంలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు ప్రత్యేక ప్రార్థనలు, ఖబరస్తాన్ వద్ద నివాళులు

ఏలూరు జిల్లా ,టీ నర్సాపురం ,మే 28 టి. నర్సాపురం: ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే



బక్రీద్ పండుగను గురువారం టి. నర్సాపురంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.వేకువజామునే నిద్రలేచిన ముస్లిం సోదరులు లాల్చీ పైజామాలు ధరించి, కళ్లకు సుర్మా, తలపై టోపీ, అత్తరు సువాసనలతో



ముస్తాబై తెల్లవారుజామునే మసీదుకు చేరుకున్నారు. సామూహికంగా ప్రత్యేక ఈద్ నమాజ్ ఆచరించారు.ఈ సందర్భంగా మత పెద్దలు ప్రవచనం చేస్తూ బక్రీద్ విశిష్టతను వివరించారు. త్యాగానికి ప్రతీకగా ప్రవక్త ఇబ్రహీం తన కుమారుడిని దైవాజ్ఞ మేరకు బలి ఇవ్వడానికి సిద్ధపడిన ఘట్టాన్ని స్మరించుకున్నారు. పంచుకోవడం ధర్మమని ఖుర్బానీ మాంసాన్ని పేదలు, బంధువులు, తమ కుటుంబం అని మూడు భాగాలుగా పంచాలని సూచించారు.ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోదరభావం, సమైక్యతా సందేశం వెల్లివిరిసింది. పట్టణంలోని పలువురు ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సాకిరేవు చెరువు సమీపంలోని ఖబరస్తాన్ వద్దకు చేరుకుని పూర్వీకుల సమాధుల వద్ద దువా చేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నౌజవాన్ యువకులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బక్రీద్ పర్వదిన సందర్భంగా ఈరోజు నిడదవోలు పెద్ద మసీదు వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు



నాగేశ్వరావు బక్రీద్ పర్వదినం ఈరోజు నిడదవోలు ముస్లిం సోదరులు పెద్దలకు శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి బలరాం సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వాల రాంబాబు మత సమరస్యం వర్ధిల్లాలి దేశ సమైక్యతను కాపాడుకుందాం

## కరువు నివారకుడు ఎన్టీఆర్ : రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ఘన నివాళి



తాడిపత్రి : తెలుగు ప్రజల ఆరాధ్య దైవం,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతిని పురస్క రించుకుని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ఆయనకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,'జోహార్ ఎన్టీఆర్'అంటూ స్మరించుకున్నారు.ఈ సందర్భంగా తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ..తాను అమితంగా అభిమానించే నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.ఆయనపై ఉన్న అభిమానంతోనే, తాను 2000 నుండి 2009 వరకు టీడీపీలో క్రియాశీలకంగా పనిచేసిన కాలంలో హాజరైన ప్రతి మహానాడు కార్యక్రమంలోనూ స్వయంగా ఎన్నోసార్లు రక్తదానం చేశానని గుర్తుచేసుకున్నారు.తాను ఇందుకు ప్రధానంగా ప్రేరణ పొందడానికి కారణం..ఎన్టీఆర్ కోస్తా తీరంలో జన్మించినప్పటికీ,మన రాయలసీమ ప్రాంత కరవు నివారణ కోసం ఆయన చేసిన అపర భగీరథ ప్రయత్నమేనని స్పష్టం చేశారు.రాయలసీమ ప్రాజెక్టుల ప్రదాత ఎన్టీఆర్1980వ దశకం తర్వాత రాయలసీమ ప్రాంతంలో వచ్చిన తీవ్రమైన కరువు పరిస్థితులను,1988 వరకు ఇక్కడి ప్రజలు చేసిన అనేక రాయలసీమ ఉద్యమాలను చూసి చలించిన ఏకైక మహానాయకుడు ఎన్టీఆర్ అని నాగార్జున రెడ్డి కొనియాడారు.రాయలసీమ ప్రాంతాన్ని శాశ్వతంగా కరవు రహితంగా మార్చాలనే సంకల్పంతో గాలేరు-నగరి,హంద్రీ-నీవా మరియు తెలుగు గంగా వంటి ప్రతిష్టాత్మక సాగునీటి ప్రాజెక్టులను మంజూరు చేసి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.సీమ ప్రజల గుండెల్లో ప్రాజెక్టుల ప్రదాతగా ఎన్టీఆర్ స్థానం శాశ్వతమని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతి



పోలవరం నియోజకవర్గం కుక్కునూరు మండలంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా ట్రాక్టర్లు వాటర్ వాహనాలతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు ర్యాలీ ఆర్టీ ఎక్స్ప్రెస్ న్యూస్ మే 28 5 2026 జయంతి సందర్భంగా భారీ ర్యాలీతో వేలి విగ్రహ ఆవిష్కరించి న టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు పోలవరం పరిశీలికులు ఇన్చార్జి బొరగం శ్రీనివాస్ మండల అధ్యక్షులు



ములిసేట్టి నాగేశ్వరరావు క్లస్టర్ ఇన్చార్జ్ కోటగిరి సత్యనారాయణ తెలుగుదేశం స్థాపించినటువంటి ఎన్టీ రామారావు గారు సినిమా రంగాల్లో ఎన్నో పేరు ప్రతిష్టలు అవార్డులు పొంది 1982 లో పార్టీని స్థాపించినారు అప్పుడు నుండి ప్రజల్లో ఒక స్థానం సంపాదించుకున్నటువంటి రామారావు గారు ఈరోజు జయంతి సందర్భంగా తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు

## స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా ట్రాక్టర్లు



పోలవరం నియోజకవర్గం కుక్కునూరు మండలంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా ట్రాక్టర్లు వాటర్ వాహనాలతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు ర్యాలీ ఆర్టీ ఎక్స్ప్రెస్ న్యూస్ మే 28 5 2026 జయంతి సందర్భంగా భారీ ర్యాలీతో వేలి విగ్రహ ఆవిష్కరించి న టిడిపి రాష్ట్ర కార్యదర్శి



కోళ్ల నాగేశ్వరరావు పోలవరం పరిశీలికులు ఇన్చార్జి బొరగం శ్రీనివాస్ మండల అధ్యక్షులు ములిసేట్టి నాగేశ్వరరావు క్లస్టర్ ఇన్చార్జ్ కోటగిరి సత్యనారాయణ తెలుగుదేశం స్థాపించినటువంటి ఎన్టీ రామారావు గారు సినిమా రంగాల్లో ఎన్నో పేరు ప్రతిష్టలు అవార్డులు పొంది 1982 లో పార్టీని స్థాపించినారు అప్పుడు నుండి ప్రజల్లో ఒక స్థానం సంపాదించుకున్నటువంటి రామారావు గారు ఈరోజు జయంతి సందర్భంగా తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు

## వేములపాడు గ్రామంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు.



యాడికి మండలం మే 28మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.. ఉదయం 9 గంటలకు ముస్లిం సోదరులందరూ ఈద్గా మైదానం చేరుకొని గురువు దాదావలి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.. గురువు దాదావలి ప్రసంగిస్తూ అల్లా యొక్క ప్రియ శిష్యుడు ఇబ్రహీం అలైహిస్సలాం కుమారుడైన ఇస్మాయిల్ అలైహిస్సలాం ని అల్లా మార్గంలో బలి చేయమని కోరగా, ఇబ్రహీం వారు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తన కుమారుడి తల నరకడానికి సిద్ధమయ్యారు.. ఈ త్యాగాన్ని మెచ్చి అల్లా తన కుమారుడి తల స్థానంలో పొట్టేలు ఉంచారు, అందుకని దీనిని త్యాగాల పండుగ అంటారని గురువు దాదావలి వివరించారు.. పొట్టేలు మాంసం దానం చేసేటప్పుడు మూడు భాగాలుగా విభజించి మొదటి భాగం పేదలకు, రెండవ భాగం బంధుమిత్రులకు మరియు మూడవ భాగం తమ ఇంటి వారు భుజించాలని తెలిపారు.. నమాజ్ అనంతరం మరణించిన వారందరినీ స్మరించుకుంటూ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు జరిపి చివరిగా ముస్లిం సోదరులందరూ ఈద్ ముబారక్ అంటూ ఆలింగనం చేసుకున్నారు....

## బడుగు బలహీన వర్గాల కోసం పెట్టిన పార్టీ టిడిపి - ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ విజయవాడ( ఎంపీ కార్యాలయం) విజయవాడ గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయం నందు ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ వేడుకకు విజయవాడ పార్లమెంటు సభ్యులు ఎంపీ కేశినేని చిన్ని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలైనా ఎన్టీఆర్ యుగపురుషుడైనని కేవలం 9 నెలల్లోనే పార్టీని స్థాపించి అధికారంలోకి



తీసుకువచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు పటేల్ పట్వారి వ్యవస్థను రూపుమాపి సామాన్య ప్రజలకు న్యాయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని తగ్గించి జాతీయస్థాయిలో ఫ్రంట్ ను అధికారంలోకి తెచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.ఎన్టీఆర్ ఆశయాల బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీని అన్ని విధాలుగా ముందుకు నడిపిస్తూ అధికారంలోకి పార్టీని తీసుకువచ్చారని యువ నేత లోకేష్ సైతం పార్టీని అన్ని విధాలుగా ముందుండి నడిపిస్తూ పాత తరం నవతరం యువతరం అందరినీ సమన్వయం చేస్తూ నడిపిస్తున్నారని కొనియాడారు.త్వరలో వైసిపి చేపట్టబోయే వెన్నుపోటు కార్యక్రమాలపై మాజీ సీఎం జగన్ పై ఎంపీ చిన్ని కీలక వ్యాఖ్యలు చేశారు తల్లి చెల్లిని జగన్ వెన్నుపోటు పొడిచారని బాబాయిని గొడ్డలి పోటు పొడిచాడని అందుకే వైసిపి గొడ్డలి పార్టీ అని వెన్నుపోటు దారులంతా ఆ పార్టీలోనే ఉన్నారని తీవ్రంగా విమర్శించారు జగన్ కుటుంబ సభ్యులనే కాదు రాష్ట్ర ప్రజలందరినీ కూడా వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్ నాగ వంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుపోతు రమణ జాస్తి సాంబశివరావు చెన్నుపాటి గాంధీ చెన్నుపాటి ఉషారాణి నరసింహ చౌదరి సొంగ సంజయ్ వర్మ సంతోష్ కుమార్ చలసాని రమణ ప్రేమనాథ్ కోనేరు కిషోర్ బంక నాగమణి వ్యాస్ మాదిగని గురునాథం మరియు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలతో... బంగార్రాజు ముందుండగా మరింత బలపడుతున్న తెలుగుదేశం కుటుంబం

ప్రజల కోసం పోరాటం... కార్యకర్తల కోసం అంకితం... బంగార్రాజుతో టీడీపీకి మరింత బలం



నెల్లిమర్ల నియోజకవర్గ మే 28 (మహానాడు - 2026లో భాగంగా రెండో రోజు నెల్లిమర్ల నియోజకవర్గం క్లస్టర్-09 భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలోని భూమాత లేఔట్‌లో అభిమానులు, కార్యకర్తలు, నాయకులతో కలిసి పాల్గొన్న ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు.పార్టీ వ్యవస్థాపకుడు కీ.శే. నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ..(తెలుగుజాతి ప్రగతి) తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం ఏర్పడిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ. పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ప్రతి ఏడాది మహానాడు కార్యక్రమాన్ని ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. తెలుగుదేశం పార్టీ అంటే కార్యకర్తలకు అండ, క్రమశిక్షణ, త్యాగం, సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబం. నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో ఘనంగా రెండో రోజు మహానాడు వేడుకలను నిర్వహించడం జరిగింది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యన్నారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ దాసరి అప్పలస్వామి,కో-ఇంచార్జి కోరాడ తాతారావు,పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు.....

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ....



అశ్వరావుపేట ఆర్సి/:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను దమ్మపేట మండలం గండుగులపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గండుగులపల్లిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని, పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వట్టి రమేష్, వేంపాటి చెన్నారావు, దొడ్డ వెంకటేశ్వరరావు, కాసాని నాగప్రసాద్, ఎర్ర వసంతరావు, చీకటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకకు కాబోయే సిఎం డికె శివకుమార్



బెంగళూరు : కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి గురువారం రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను గవర్నర్‌కి ఇవ్వడానికి ఆయన కార్యాలయానికి వెళ్లారు. అయితే లోక్‌భవన్‌లో గవర్నర్ లేకపోవడంతో అతని ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్‌కి తన రాజీనామా లేఖను ఇచ్చారు. కాగా, ఈ సందర్భంగా సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ.. 'అధిష్టానం నిర్ణయం మేరకు నేను రాజీనామా చేశాను. గవర్నర్ తిరిగి వచ్చిన తర్వాత నా రాజీనామాను ఆమోదిస్తారనే నమ్మకం నాకుంది. ఎందుకంటే ఇది రాజ్యాంగం ప్రకారం జరగాల్సిన ప్రక్రియ. మాకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేంత స్పష్టమైన మెజార్టీ ఉంది. అందుకు మాకు అవకాశం కల్పించడం రాజ్యాంగబద్ధం. ఇన్నాళ్లు నాకు అవకాశం కల్పించిన సోనియా, రాహుల్, ఖర్గేలకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను' అని అన్నారు. సిద్ధరామయ్య రాజీనామాతో.. ఇప్పటివరకు ఉపముఖ్యమంత్రి హోదాలో ఉన్న డి.కె శివకుమార్ సిఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీ సాధించిన తర్వాత సిఎం కుర్చీ ఎవరనే దానిపై తర్జనబర్జనలు జరిగాయి. పదవీకాలం ఐదు సంవత్సరాల్లో రెండున్నర సంవత్సరాలు సిద్ధరామయ్య, మరో రెండున్నర సంవత్సరాలు డి.కె శివకుమార్ అని వార్తలొచ్చాయి. అయితే మొదట్లో అధికార మార్పు ఉండదనే సంకేతాలిచ్చినా.. చివరికి కాంగ్రెస్ అధిష్టానం సిఎంను మార్చడానికే నిర్ణయం తీసుకుంది.

## రైల్వే ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానమే



న్యూఢిల్లీ : రైల్వే ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానమని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. సేవా సంబంధిత అంశాలపై సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (సిఎటి)ను ఆశ్రయించే హక్కు వారికీ ఉందని తెలిపింది. రైల్వే సిబ్బందికి ప్రత్యేక సర్వీస్ రూల్స్ (సేవా నిబంధనలు) ఉన్నంతమాత్రాన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా పోరని తేల్చిచెప్పింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కేరళ హైకోర్టు ఇచ్చిన ఒక తీర్పును కొట్టివేసింది. రైల్వే శాఖ అనేది కేంద్ర ప్రభుత్వంలో ఒక అంతర్భాగమని, దేశంలోనే అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వ విభాగమని సూచించింది. రైల్వే ఉద్యోగుల నియామకాలు, ప్రవర్తన, పెన్షన్ వంటి వాటి కోసం ప్రత్యేక నిబంధనలు ఉన్నప్పటికీ, వాటి వల్ల వారి రాజ్యాంగపరమైన హోదా మారిపోదని స్పష్టం చేసింది. రైల్వే పరిపాలన విషయంలో రైల్వే బోర్డు స్వయంగా భారత ప్రభుత్వంగానే పనిచేస్తుందని కోర్టు ఉద్ఘాటించింది. ఫలితంగా, రైల్వే బోర్డు కింద చేసే సేవ తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం కింద చేసే సేవగా పరిగణించబడుతుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 309 మరియు 311లను ఉటంకిస్తూ, రక్షణ సేవలకు భిన్నంగా, కేంద్రం లేదా రాష్ట్రం కింద పౌర హోదాలో చేసే ఉద్యోగమే సివిల్ పోస్ట్ అని ధర్మాసనం పేర్కొంది. ఇందులో యజమాని–సేవకుడు సంబంధం ఉంటుంది, ఇక్కడ నియమించడం, సస్పెండ్ చేయడం, తొలగించడం, పనిని నియంత్రించడం మరియు వేతనం చెల్లించడం వంటి హక్కులు ప్రభుత్వానికి ఉంటాయని తెలిపింది. ఆగస్టు 1990లో జూనియర్ డ్రాఫ్ట్స్‌మన్‌గా ఇండియన్ రైల్వేస్‌లో చేరిన బెన్సీ జాన్ దాఖలు చేసిన అప్పీల్‌పై ఈ తీర్పు వెలువడింది. ఈ కేసు వివరాల్లోకి వెళ్తే.. బెన్సీ జాన్ అనే వ్యక్తి భారతీయ రైల్వేలో పదేళ్లకు పైగా పనిచేసి, ఆ తర్వాత 2001లో కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు (కె ఎస్ ఎ బి) లో సబ్–ఇంజనీరుగా చేరారు. ఆయన గతంలో రైల్వేలో చేసిన సర్వీసును కేంద్ర ప్రభుత్వ సర్వీసుగా పరిగణించి, బోర్డు మొదట ఆయనకు జీతనైపుణ్యాల వెయిటేజీ ప్రయోజనాలను కల్పించింది. అయితే, కొన్నేళ్ల తర్వాత బోర్డు అంతర్గత ఆడిటర్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. రైల్వే సిబ్బందికి ప్రత్యేక నిబంధనలు ఉంటాయని, దీంతో వారిని సాధారణ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించలేమని అభ్యంతరం వ్యక్తం చేశారు. అతనికి అందించిన ప్రయోజనాలను రద్దు చేసి, అదనంగా చెల్లించిన మొత్తాన్ని రికవరీ చేయాలని ఆదేశించారు. కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు.. హైకోర్టు నిర్ణయాన్ని పూర్తిగా కొట్టివేసింది. రైల్వే ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానమేనని పునరుద్ఘాటించడమే కాకుండా, సదరు ఉద్యోగికి నిలిపివేసిన సర్వీస్ ప్రయోజనాలన్నింటినీ తిరిగి పునరుద్ధరించాలని ఆదేశించింది. అలాగే సర్వీస్ వ్యవహారాలకు సంబంధించి రైల్వే ఉద్యోగులు కూడా కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ (సిఎటి) ని ఆశ్రయించవచ్చని ధర్మాసనం వెల్లడించింది.

## సినిమాకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. : ప్రధాని ఎన్టీఆర్‌కు నివాళి



న్యూఢిల్లీ : నేడు సినీ దిగ్గజ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. ఈరోజున ప్రజా సంక్షేమానికి కట్టుబడిన నాయకుడిగా, తరతరాలకు స్ఫూర్తినిచ్చే సినీ దిగ్గజంగా ఎన్టీఆర్‌ను స్మరించుకుంటున్నాము అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, 'గొప్పవ్యక్తి అయిన ఎన్టీఆర్ జయంతి నేడు. ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్నాను. ప్రజా సంక్షేమం, పరిపాలన పట్ల ఆయనకున్న నిబద్ధత, పేదలకు, అణగారిన వర్గాల వారికి గౌరవాన్ని అందించినందుకు గాను ఆయనను నేడు ప్రేమగా స్మరించుకుంటారు. సినిమాకు ఆయన చేసిన సేవలు తరతరాలను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. ఆయన జీవితం, ఆదర్శాలు అపారమైన స్ఫూర్తికి మూలంగా నిలుస్తాయి' అని ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో గురువారం పోస్టు చేశారు. ఈ సందర్భంగా.. 'నా స్నేహితుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ప్రభుత్వం, ప్రజల కోసం ఎన్టీఆర్ కన్న ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉంది' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.ం

## వినేష్ ఫోగట్ ను అనుమతించిన ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకు డబ్ల్యుఎఫ్ఐ



న్యూఢిల్లీ : ఆసియా క్రీడల ఎంపిక ట్రయల్స్ లో పాల్గొనేందుకు రెజ్లర్ వినేష్ ఫోగట్ కు అనుమతిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యు ఎఫ్ ఐ) గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ పిఎస్.నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధేలతో కూడిన ధర్మాసనం శుక్రవారం పిటిషన్ విచారణకు జాబితా చేసింది. 2026 ఆసియా క్రీడల కోసం జరగనున్న ట్రయల్స్ లో వినేష్ ఫోగట్ పాల్గొనడానికి హైకోర్టు డివిజన్ బెంచ్ అనుమతించిన సంగతి తెలిసిందే. ప్రసూతి విరామం అనంతరం తిరిగి వస్తున్న ఆమెను పరిగణనలోకి తీసుకోకపోవడంతో డబ్ల్యుఎఫ్ఐ ఎంపిక విధానం వివక్షా పూరితంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసింది. మే 30, 31 తేదీల్లో జరగనున్న ఎంపిక ట్రయల్స్‌ను డబ్ల్యు ఎఫ్ ఐ వీడియో రికార్డింగ్ చేయాలని, అలాగే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ ఎ ఐ), ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒఎ) నుండి ఒక్కో స్వతంత్ర పరిశీలకుడు కూడా ట్రయల్స్ కు తప్పక హాజరుకావాలని హైకోర్టు ఆదేశించింది.

# కర్ణాటక కాబోయే సీఎం.. కుటుంబం గురించి తెలుసా?



కర్ణాటక రాజకీయాల్లో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న నాయకత్వ మార్పు ఖాయమైంది. కాంగ్రెస్‌లో ట్రబుల్ షూటర్‌గా పేరొందిన డీకే శివకుమార్ త్వరలోనే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న డీకే.. ఇప్పుడు అధికార పీఠం ఎక్కబోతుండటంతో ఆయన వ్యక్తిగత జీవితం, కుటుంబ నేపథ్యం, రాజకీయ ప్రస్థానం, ఆస్తుల వివరాలపై నెట్టింట వెతుకులాట కనిపిస్తోంది.. డీకే శివకుమార్ పూర్తి పేరు దొడ్డలహళ్లి కెంపేగౌడ శివకుమార్. 1962 మే 15న కర్ణాటకలోని కనకపుర ప్రాంతంలో జన్మించారు. వొక్కలిగ సమాజానికి చెందిన ఆయన కుటుంబం వ్యవసాయ నేపథ్యంతో ఎదిగింది. తండ్రి కెంపేగౌడ, తల్లి గౌరమ్మ. చిన్నప్పటి నుంచే రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్న డీకే.. విద్యార్థి దశలోనే కాంగ్రెస్ రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. 1989లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. అప్పటి నుంచి కర్ణాటక రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. సతనూరు నియోజకవర్గం నుంచి రాజకీయ ప్రయాణం ప్రారంభించిన ఆయన.. తర్వాత కనకపురకు మారి వరుస విజయాలు సాధించారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో అత్యంత ప్రభావవంతమైన వొక్కలిగ నేతగా గుర్తింపు పొందారు.

### కుటుంబం కూడా హైప్రొఫైల్!

డీకే శివకుమార్ భార్య ఉషా శివకుమార్. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలు ఐశ్వర్య, ఆభరణ.. ఒక కుమారుడు ఆకాశ్. పెద్ద కుమార్తె ఐశ్వర్య వివాహం ప్రముఖ వ్యాపారవేత్త, కేఫే కాఫీ డే వ్యవస్థాపకుడు వీజీ సిద్ధార్థ కుమారుడు అమర్త్యతో జరిగింది. ఈ వివాహం దేశవ్యాప్తంగా హైప్రొఫైల్ ఈవెంట్‌గా నిలిచింది. డీకే కుటుంబంలో రాజకీయ ప్రభావం కూడా గట్టిగానే ఉంది. ఆయన సోదరుడు డీకే సురేష్ కుమార్ కూడా కాంగ్రెస్ నేతగానే గుర్తింపు పొందారు. బెంగళూరు రూరల్ నుంచి పలుమార్లు ఎంపీగా గెలిచారు. దీంతో డీకే కుటుంబం కర్ణాటక కాంగ్రెస్‌లో శక్తివంతమైన రాజకీయ కుటుంబంగా ఎదిగింది.

### కాంగ్రెస్‌కు 'ట్రబుల్ షూటర్'

డీకే శివకుమార్ కాంగ్రెస్ హైకమాండ్‌కు అత్యంత నమ్మకస్తుడిగా పేరొందారు. కర్ణాటకలో సంక్షోభాలు వచ్చినప్పుడల్లా ఎమ్మెల్యేలను కాపాడటం, రిసార్ట్ రాజకీయాలు నిర్వహించడం, ప్రభుత్వాలను నిలబెట్టడం వంటి వ్యవహారాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. గుజరాత్‌లో అహ్మద్ పటేల్ రాజ్యసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెంగళూరులో రక్షించడం ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు.

### దేశంలోనే ధనిక నేతల్లో ఒకరు

డీకే శివకుమార్ దేశంలోనే అత్యంత ధనిక రాజకీయ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఎన్నికల అఫిడవిట్ల ప్రకారం ఆయన ఆస్తులు వందల కోట్లలో ఉన్నాయి. 2018 ఎన్నికల సమయంలోనే దాదాపు రూ.840 కోట్లకు పైగా ఆస్తులు ప్రకటించారు. తర్వాతి అఫిడవిట్లలో ఈ ఆస్తుల విలువ మరింత పెరిగినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. వ్యవసాయ భూములు, కమర్షియల్ ప్రాపర్టీలు, బెంగళూరులో భారీ స్థలాలు, వ్యాపార పెట్టుబడులు, లగ్జరీ వాహనాలు, ఆభరణాలు, ఖరీదైన గడియారాలు ఆయన పేరుతో ఉన్నట్లు అఫిడవిట్లలో నమోదైంది. ఇటీవల రూ.43 లక్షల విలువైన కార్టియర్ వాచ్‌పై కూడా రాజకీయ వివాదం చెలరేగింది. దానిపై స్పందించిన డీకే.. "నా దగ్గర రోలెక్స్ కూడా ఉంది" అంటూ సెటైరిక్‌గా బీజేపీకి కౌంటర్ ఇచ్చారు.


### ఈడీ, ఐటీ కేసులతోనూ వార్తల్లో..

డీకే శివకుమార్ రాజకీయ జీవితంలో వివాదాలు కూడా తక్కువ లేవు. ఆదాయానికి మించిన ఆస్తులు, మనీలాండరింగ్, ఐటీ దాడుల కేసుల్లో ఆయన పేరు పలుమార్లు వార్తల్లో నిలిచింది. 2019లో ఈడీ కేసులో అరెస్టై జైలుకూ వెళ్లారు. అయితే ఆ తర్వాత మరింత బలంగా రాజకీయాల్లో తిరిగి నిలబడ్డారు.

### ఇప్పుడు సీఎం కుర్చీ..

2023లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడే డీకే సీఎం అవుతారన్న ప్రచారం జోరుగా సాగింది. అయితే పార్టీ హైకమాండ్ అప్పట్లో సిద్ధరామయ్యకు ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించింది. అప్పటి నుంచి డీకే శివకుమార్ సహనంతో ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇప్పుడు పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో.. ఆయన కల నిజం కాబోతోందన్న చర్చ కర్ణాటక రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

# క్వాడ్‌లో మళ్లీ చలనం



ఉందో, ముగిసిపోయిందో తెలియని స్థితిలో ఏడాదిగా దారీతెన్నూ లేకుండా ఉండిపోయిన చతుర్భుజ కూటమి(క్వాడ్)లో ఎందుకనో కొంత చలనం వచ్చింది. మంగళవారం సభ్య దేశాలైన భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రుల సమావేశం జరగటం, చివరిలో ఒక ఉమ్మడి ప్రకటన వెలువడటం ఆర్నెల్ల ముందు కూడా ఊహకందనిది. ఎందుకంటే నిరుడు జనవరిలో రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మిత్రులు, శత్రువులన్న విచక్షణ మరిచి అందరితో గిల్లికజ్జాలకు దిగడం మొదలెట్టారు. నిర్విచక్షణగా సుంకాలు విధిస్తూ అందరినీ సమానంగా ఇబ్బందిపెట్టారు. ఇలాంటి స్థితిలో అమెరికా చొరవతో ఏర్పడ్డ క్వాడ్ ఇక ముగిసిన అధ్యాయమని అందరూ అనుకున్నారు. నిజానికి ఆరంభంనుంచి క్వాడ్ ఏదో కారణంతో అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటూనేవుంది. చైనాకు వ్యతిరేకంగా 2007లో తొలి సమావేశం జరుపుకోగా ఆ మరుసటి ఏడాదికే జపాన్, ఆస్ట్రేలియాలు వైదొలగాయి. ఆ రెండుచోట్లా పాలకులు మారటం ఇందుకొక కారణం. 2008లో అప్పటి మన ప్రధాని మన్మోహన్ సింగ్ 'చైనాను కట్టడిచేసే ఎలాంటి కూటమిలోనూ భాగస్వాములం కాదల్చుకోలేదు' అని కుండబద్దలుకొట్టారు. దాంతో దాదాపు పదేళ్లపాటు అది అచేతనావస్థలో పడింది. 2017 నాటికి దక్షిణ చైనా సముద్రం, తూర్పు చైనా సముద్రం ప్రాంతాల్లో చైనా పెత్తనం పెరగటంతో ట్రంప్ చొరవ తీసుకుని దానికి ప్రాణప్రతిష్ఠ చేశారు. అయినా కోవిడ్ కారణంగా తొలి శిఖరాగ్ర సమావేశం జరగటానికి నాలుగేళ్లు పట్టింది. కీలక ఖనిజాలు, ఇంధన భద్రత, సముద్రజలాల్లో ఇంటర్నెట్ కేబుల్స్ ఏర్పాటు, టెలికాం సాంకేతికత తదితర అంశాల్లో పరస్పరం సహకరించుకోవాలని విదేశాంగ మంత్రుల సదస్సు నిర్ణయించటం తాజా ప్రపంచ పరిణామాల పర్యవసానమే. హార్ముజ్ జలసంధి ప్రతిష్ఠంభన... ఇంధన సరఫరా నిలిచిపోవటం, ఆ ప్రాంతంవైపు నుంచి వచ్చే అండర్ సీ కేబుల్స్ సైతం ప్రమాదంలో పడటం వగైరా అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ఆ ప్రాంతంలో నౌకలను అడ్డగిస్తున్న ఇరాన్ వైఖరిని, వచ్చే పోయే నౌకలవద్ద సుంకాలు వసూలు చేసే ఆలోచనను క్వాడ్ సమావేశం తప్పుబట్టింది. అనవసర యుద్ధంతో ఇంత వివాదానికి కారణమై, తాను సైతం హార్ముజ్‌ను దిగ్బంధించిన అమెరికాకు జనాంతికంగానైనా మిగిలిన దేశాలు హితవు పలికాయా అన్నది తెలియదు. చైనాను నిరోధించి, ఇండో--పసిఫిక్ దేశాల భద్రతకు కృషిచేయాలని గతంలో చెప్పుకున్న సంకల్పం ఇప్పుడు తాత్కాలికంగా వెనక్కిపోయింది. ఈ ప్రాంతంలో నిఘా వ్యవస్థను పటిష్ఠం చేసి, ఎప్పటికప్పుడు క్వాడ్ దేశాలమధ్య సమాచారాన్ని ఇచ్చిపుచ్చు కోవాలని నిర్ణయించినా దీనర్థం క్వాడ్‌ను సైనికీకరణ చేయటం కాదని మన విదేశాంగ శాఖ వివరణనిచ్చింది. క్వాడ్ ఇంధన వేదికను ఈ ఏడాది ఆఖరులోగా నిర్వహించ బోతున్నామని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో ప్రకటించారు. కానీ ఈ సంస్థ శిఖరాగ్ర సమావేశాలు ఎప్పుడో చెప్పకపోవటం సందేహాలకు తావిచ్చింది. విదే శాంగ మంత్రుల సమావేశంలోనే శిఖరాగ్ర తేదీలు ప్రకటించటం ఆనవాయితీ. వాస్తవా నికి అది 2024లోనే భారత్‌లో నిర్వహించాలి. కానీ వాయిదా పడింది. ఈలోగా సుంకాల వివాదం నేపథ్యంలో ట్రంప్ మన దేశం రావటానికి చొరవ చూపటం లేదు. క్వాడ్ మొదలయ్యే నాటికి చైనా దూకుడు మీదుంది. ముఖ్యంగా హిందూ సముద్ర ప్రాంత దేశాలమీదుగా అది ప్రారంభించదల్చుకున్న బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ) ప్రాజెక్టు భారత్ భద్రతకు ముప్పు తెస్తుందన్న సందేహం ఉంది. ఇక ఇరు దేశాల సరిహద్దుల్లో ఆ దేశం తరచు సృష్టించే వివాదాలు సరేసరి. ఇలాంటి నేపథ్యంలో క్వాడ్‌లో భాగస్వామ్యం కావటానికి మన దేశం ముందుకొచ్చింది. ఆనాటి పరిస్థితుల మాటెలావున్నా ఎవరికీ అంతుచిక్కని ట్రంప్ వంటి అధినేతను నమ్మి ముందుకెళ్లటం ఇప్పుడు సాధ్యమేనా? ఆయన చైనాతో సాన్నిహిత్యం కోసం తహతహలాడుతున్నారు. అది ఒక రూపం తీసుకుంటే క్వాడ్ కాడిపడేయరన్న గ్యారెంటీ ఏం లేదు. అందుకే రక్షణేతర రంగాల్లో భాగస్వామ్యం వరకూ ఫర్వాలేకున్నా, ఇతర విషయాల్లో మన దేశం ఆచితూచి అడుగేయక తప్పదు.

# కులగణన సరైనదే.. బీసీల ఆశలకు బలం!




దేశ రాజకీయాల్లో, సామాజిక న్యాయ చర్చల్లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కులగణన అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన వర్గాల అసలు పరిస్థితులు తెలు సు కోవాలంటే కులగణన అవసరమని స్పష్టం చేస్తూ, దీనిని వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టి వేసింది. కులగణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, ఇందులో కోర్టుల జోక్యం ఉండదని పేర్కొంది. సుప్రీంకోర్టు చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా బీసీ వర్గాల్లో కొత్త ఆశలు రేకెత్తించగా.. సామాజిక న్యాయం, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలుపై మరోసారి జాతీయ స్థాయిలో చర్చ మొదలైంది.

### కొలిచినదే కొలమానమవుతుందన్నట్లు..

దేశంలో దశాబ్దాలుగా బీసీల వాస్తవ గణాంకాలను చాకచక్యంగా దాచిపెట్టారు. బీసీలు ఎంత మంది? వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి? విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో వారికి నిజంగా ఎంత ప్రాతినిధ్యం ఉంది? సంక్షేమ పథకాలు ఎవరికి చేరుతున్నాయి? అనే ప్రశ్నలకు ఈరోజు కూడా అధికారిక సమాధానం లేదు. దేశ జనాభాలో సింహభాగం ఉన్న బీసీ వర్గాల అసలు స్థితిగతులు దేశానికి తెలియకుండా ఒక వ్యవస్థ కొనసాగింది. ఇప్పుడు ఆ వ్యవస్థపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లోనే కాదు, సామాజిక న్యాయ చరిత్రలో కూడా కొత్త అధ్యాయానికి నాంది పలికాయి. "కొలిచినదే కొలమానమవుతుంది" అన్నట్లు.. లెక్కలలో లేని వర్గాలకు న్యాయం ఎలా జరుగుతుంది? దేశ జనాభాలో ఓబీసీ లు 50% దాటినట్టుగా మండల్ కమిషన్ అంచనా వేసింది. అయితే ఇప్పటికీ పూర్తి స్థాయి అధికారిక కులగణన జరగలేదు. 1931 తర్వాత సమగ్ర కుల ఆధారిత జనాభా లెక్కలు వెలువడ లేదు. ఇదే సమయంలో ఉన్నత విద్య, కేంద్ర ఉద్యోగాలు, పాలన వ్యవస్థల్లో బీసీల ప్రాతినిధ్యం ఇంకా తీవ్ర అసమానతలతోనే ఉందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి.

### గణాంకాలు తెలియకుండా సంక్షేమం సాధ్యమా?

గ్రామాల్లో వేలాది బీసీ కుటుంబాలు ఇంకా కూలీ పను లు, సంప్రదాయ వృత్తులకే పరిమితమై ఉన్నాయి. చదువు మధ్యలో మానేసే పిల్లల్లో, నిరుద్యోగ యువతలో, వలస కూలీల్లో బీసీల శాతం అధికంగా ఉండటం సామాజిక వాస్తవం. 'కడుపు నిండని వాడికి కలలు ఎలా వస్తాయి?' అన్న సామెతలా.. అవకాశాలు లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యం? ఇప్పటి వరకు కొంతమంది 'కులగణన వల్ల దేశం విడిపోతుంది' అనే వాదనను ముందుకు తెచ్చారు. కానీ అసలు ప్రశ్న వేరే. జనాభా వివరాలు లేకుండా సంక్షేమం ఎలా అందుతుంది? గణాంకాలు తెలియకుండా రిజర్వేషన్లు ఎలా సమర్థవంతమవుతాయి? బడ్జెట్ కేటాయింపులు ఎలా న్యాయంగా జరుగుతాయి? కులగణన అంటే దేశాన్ని విభజించడం కాదు.. ఇప్పటి వరకు జరిగిన అసమానతలను అద్దంలో చూపించడం. గాయాన్ని దాచిపెడితే నయం కాదు. ముందుగా గాయం ఎక్కడుందో తెలుసుకోవాలి. అదే కులగణన ఉద్దేశ్యం.

### కులగణనపై డిమాండ్ ఇందుకే..

దేశ రాజకీయాల్లో బీసీలు ఓట్ల పరంగా అత్యంత కీలకమైన సామాజిక వర్గంగా గుర్తింపు పొందినా, వారి అసలు జనాభా ఎంత? వారి ఆర్థిక, సామాజిక, విద్యా పరిస్థితులు ఏ స్థాయిలో ఉన్నాయి? అనే ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేకపోవడం పెద్ద చర్చకు దారితీస్తోంది. ఇదే కారణంగా దేశవ్యాప్తంగా కులగణనపై డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోంది. బీసీల ఓట్లు కావాలి.. కానీ వారి అసలు పరిస్థితులు బయటపడకూడదా? అనే ప్రశ్న ఇప్పుడు సామాన్య ప్రజల్లోనే కాకుండా మేధావులు, సామాజిక సంఘాలు, రాజకీయ విశ్లేషకుల మధ్య కూడా చర్చనీయాంశమైంది. ఎందుకంటే కులగణన ద్వారా వాస్తవాలు బయటకు వస్తే దేశంలో సామాజిక న్యాయం, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం, ఉద్యోగాలు, విద్యా అవకాశాల పంపిణీపై కొత్త చర్చ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకు కొన్ని ఆధిపత్య వర్గాల చేతుల్లో కేంద్రీకృతమైన అధికార, అవకాశాలపై ప్రశ్నలు తలెత్తుతాయి. అలాగే బీసీలకు జనాభా నిష్పత్తికి తగ్గ ప్రాతినిధ్యం దక్కుతోందా లేదా అన్న అంశం కూడా స్పష్టమవుతుంది.

### ఈ తీర్పు ఆ వర్గాలకు నైతిక బలం!

ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు చేసిన తాజా వ్యాఖ్యలు కేవలం న్యాయపరమైన పరిశీలనలు మాత్రమే కావు.. దశాబ్దాలుగా అణగారిన వర్గాలకు నైతిక బలం. ఇది సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న కోట్లాది బీసీల ఆశల ప్రతిధ్వని. ఈ తీర్పు దేశానికి ఒక స్పష్టమైన సందేశం ఇచ్చింది. 'సామాజిక న్యాయం కోసం నిజాలను దాచ కూడదు.' ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం రాజకీయ లెక్కలు పక్కనపెట్టి దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాలి. అదే రాజ్యాంగానికి గౌరవం. అదే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల. అదే నిజమైన ప్రజాస్వామ్యం.

# వడదెబ్బ తగిలి ఒంటరి వృద్ధుడు మృతి



బెల్లంపల్లి లోకల్ గైడ్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి భానుడి భగభగలకు బెల్లంపల్లి పట్టణంలో వృద్ధుడి ప్రాణం గాల్లో కలిసింది. రోజురోజుకూ పెరుగుతున్న ఎండ తీవ్రతకు తాళలేక వడదెబ్బతో ఓ వృద్ధుడు మృతి చెందాడు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఒంటరి వృద్ధుడు పూసల మొగిలి (70) గత 3 రోజులుగా తీవ్రమైన వడదెబ్బకు గురయ్యాడు. ఎండల ప్రభావంతో ఆయన శరీరం అనారోగ్యంతో పూర్తిగా క్షీణించింది. పరిస్థితి విషమించడంతో స్థానిక ప్రజలు వార్డ్ కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్ కి తెలియజేయడంతో వారు 108 కు కాల్ చేసి సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది వచ్చి పరిశీలించి ఎండ దెబ్బతో చనిపోయాడని నిర్ధారించారు. మృతుడి భార్య ఇప్పటికే చనిపోగా, కూతురు గోదావరిఖనిలో నివాసం ఉంటుంది.మొగిలి మృతితో 33వ వార్డ్ లో విషాదం నెలకొంది

# మాదిగల్లో అక్షరాస్యత పెంపునకే 40 రోజుల 'గో టు విలేజ్' కార్యక్రమం

జులై 5 వరకు ప్రతి గ్రామంలో విద్యా చైతన్య యాత్ర -- ఎమ్ఎస్పీ నేత మంద కుమార్ మాదిగ



దుబ్బాక, (లోకల్ గైడ్) మే 28:మాదిగ సామాజిక వర్గంలో స్కూల్ డ్రాప్ అవుట్స్‌ను తగ్గించి, విద్యా అవకాశాలను పెంచే లక్ష్యంతో ఎమ్మార్పీఎస్ (వీ-ఫ్రా) ఆధ్వర్యంలో నేటి నుండి జులై 5 వరకు 40 రోజుల పాటు ప్రతి గ్రామంలో 'గో టు విలేజ్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్ఎస్పీ జాతీయ నేత, సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ తెలిపారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోని మెడికల్ భవన్‌లో ఇస్తారిగల్లా ఎల్లం మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మొక్కపల్లి రాజు మాదిగ సమన్వయం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజుజుజూజ సర్వే నివేదిక ప్రకారం అక్షరాస్యతలో మాదిగలు తీవ్రంగా వెనుకబడిన కులంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, మాదిగ యువతను చదువుల వైపు ప్రోత్సహించేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు 'గో టు విలేజ్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమల్లోకి రావడంతో మాదిగలకు లభించిన 9 శాతం రిజర్వేషన్ అవకాశాలను యువత పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యల కారణంగా చదువుకు ఎవరూ దూరం కావద్దని, పేదరికం నుండి బయటపడేందుకు విద్యే శాశ్వత మార్గమని స్పష్టం చేశారు.30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా సాధించిన వర్గీకరణ ద్వారా విద్యా, ఉద్యోగ రంగాల్లో మాదిగ జాతి రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో నూతన జెండా గద్దెలను నిర్మించాలని కోరారు. జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని 'మాదిగ జాతి పండుగ'గా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మొక్కపల్లి రాజు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బక్రీద్ ఈదుల్ ఫితర్ నమాజ్ చేసిన తొర్రూరు ముస్లింలు



తొర్రూర్ (లోకల్ గైడ్ )తొర్రూర్ పట్టణంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకొన్నారు.బక్రీద్ పండుగ పండుగ వెనుక ఒక గొప్ప త్యాగగాథ ఉంది. దేవుడు (అల్లాహ్) ఆదేశం మేరకు, ప్రవక్త హజరత్ ఇబ్రహీం తన ఏకైక కుమారుడైన ఇస్మాయిల్‌ను దైవానికి బలి ఇవ్వడానికి సిద్ధపడతాడు. ఇబ్రహీం యొక్క అచంచలమైన భక్తికి, త్యాగ నిరతికి మెచ్చిన అల్లాహ్.. చివరి క్షణంలో ఆ బలిని ఆపి, అతని స్థానంలో ఒక గొర్రెను (పొట్టేలు) బలి ఇవ్వమని పంపిస్తాడు. ఈ త్యాగాన్ని స్మరిస్తూ ముస్లింలు ప్రతి ఏటా బక్రీద్‌ను జరుపుకుంటారు.ఖుర్బానీ (బలి) మరియు దానం:ఈ పండుగ రోజున ఉదయం ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) చేస్తారు. ప్రార్థనల అనంతరం స్తోమత కలిగిన ప్రతి ముస్లిం జంతువును బలి ఇచ్చే 'ఖుర్బానీ' ఆచారాన్ని పాటిస్తారు. ఆ ఖుర్బానీ మాంసాన్ని మూడు భాగాలుగా విభజిస్తారు. ఒక భాగాన్ని పేదలకు, రెండవ భాగాన్ని బంధుమిత్రులకు, మూడవ భాగాన్ని తమ కుటుంబ సభ్యులకు వినియోగిస్తారు.సోదరభావం:బక్రీద్ కేవలం జంతు బలి మాత్రమే కాదు, తనకున్న దాంట్లో పేదలకు సహాయం చేయడం, దయ, కరుణ మరియు త్యాగ గుణాన్ని పెంపొందించుకోవడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ పవిత్రమైన రోజున బంధువులు, స్నేహితులు ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు.ఈ పండుగ ద్వారా సమాజంలో శాంతి, సమానత్వం, ప్రేమ మరియు సోదరభావం వెల్లివిరుస్తాయి. బక్రీద్ మానవాళికి త్యాగం యొక్క గొప్పతనాన్ని చాటిచెబుతుంది.



# రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో నాయకులు సమన్వయంతో అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి - ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో నాయకులు సమన్వయంతో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మైలార్‌దేవ్‌పల్లి లోని తన నివాసంలో కాటేదన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ స్థాయి నాయకులు, మహిళా నాయకురాళ్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు.ప్రతి బూత్ లెవెల్ సభ్యులను గుర్తించి, బూత్ కమిటీలను వేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు.



రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ఖచ్చితంగా తగిన గుర్తింపు, మంచి అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ముందు సినీ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవ్ పల్లి డివిజన్ ప్రెసిడెంట్ ధనుంజయ, మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్ దాస్ గౌడ్, పార్టీ నాయకులు మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, సరికొండ వెంకటేష్, ప్రేమ్ గౌడ్ ఇతర ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురవరం గడ్డపై జర్నలిస్టులకు అవమానమా..?

నిజం రాసే కలాలను అణగదొక్కితే ప్రజా ఉద్యమం తప్పదన్న హెచ్చరిక

సురవరం 130 వ జయంతి సందర్భంగా వనపర్తిలో ఆవేదన

ప్రజా సమస్యలు రాస్తున్న విలేకరులకు గుర్తింపు కరువు

పబ్లిక్ రిలేషన్ శాఖపై తీవ్ర విమర్శలు


నిజమైన జర్నలిస్టులపై ఎంక్వయిరీలు, వేధింపుల ఆరోపణలు

తెలంగాణ కోసం పోరాడిన కవులు, కళాకారులకు ఇప్పటికీ గౌరవం లేదా?

జర్నలిస్టు అంటే

ప్రజా స్వరం అని గుర్తు చేసిన సురవరం

వనపర్తి గడ్డపై ప్రజాస్వామ్య విలువలు కాపాడాలన్న డిమాండ్




వనపర్తి జిల్లా ఇన్చార్జి (కడ మంచి శేఖర్ జర్నలిస్ట్) మే 28(లోకల్ గైడ్ ):ఉమ్మడి పాలమూరు జిల్లాకు, ముఖ్యంగా వనపర్తి గడ్డకు గర్వకారణమైన మహనీయుడు 130వ జయంతి సందర్భంగా జర్నలిస్టుల పరిస్థితిపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజా హక్కుల కోసం తన కలంతో పోరాడిన సురవరం ఆశయాలకు విరుద్ధంగా నేడు నిజమైన జర్నలిస్టులను అవమానించే పరిస్థితులు నెలకొన్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తున్న విలేకరులను గుర్తించకుండా, అధికార అనుకూల ధోరణి పాటించే వారికే ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వనపర్తి పబ్లిక్ రిలేషన్ శాఖ జర్నలిజం అసలు విలువలను పక్కనపెట్టి వ్యవహరిస్తోందని పలువురు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిజం రాసే జర్నలిస్టులపై విచారణలు, ఒత్తిడులు, వేధింపులు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులను కించపరిచే చర్యలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.తెలంగాణ ఉద్యమాల్లో కవులు, రచయితలు, కళాకారులు, జర్నలిస్టులు కీలక పాత్ర పోషించినప్పటికీ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా వారికి తగిన గౌరవం దక్కడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.సురవరం ప్రతాపరెడ్డి వంటి మహనీయులకు ఆనాటి రాజకీయాల్లో సరైన స్థానం దక్కి ఉంటే తెలంగాణ సామాజిక చరిత్ర మరింత భిన్నంగా ఉండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజా చైతన్యానికి కలాన్ని ఆయుధంగా మార్చుకున్న సురవరం ఆశయాలను నేటి పాలనా వ్యవస్థ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు."వందమంది దోషులు తప్పించుకున్నా పరవాలేదు... ఒక్క నిర్దోషి శిక్ష పడకూడదు" అనే భారత న్యాయసూత్రాన్ని గుర్తు చేస్తూ, నిజాయితీ గల జర్నలిస్టులను వేధించే చర్యలు వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నారు.వనపర్తిలో జర్నలిస్టుల గౌరవం కాపాడాలని, ప్రజా స్వరాన్ని అణచివేసే ప్రయత్నాలు మానుకోవాలని, లేకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నారు.

# గుండారం ఐకేపీ కేంద్రంలో రైతుల సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

వెంటనే ధాన్యం కొనుగోలు చేసి లారీల ద్వారా తరలించాలి -- అధికారులకు సూచనలు



బెజ్జంకి (లోకల్ గైడ్) మే 28:బెజ్జంకి మండలం గుండారం గ్రామంలోని ఐకేపీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి వడ్లు పేరుకుపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతుల వడ్లను వెంటనే కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా లారీల ద్వారా వెంటనే తరలించాలని ఎమ్మార్వోతో ఫోన్‌లో మాట్లాడి సూచించారు.అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్న రసమయి బాలకిషన్, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదని విమర్శిస్తూ, ఐకేపీ కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, సర్పంచ్ భీమయ్య, గురువారెడ్డి, అంజయ్య, లింగారెడ్డి, శేఖర్ బాబు, బోడబట్ల తిరుపతి, నరేష్, బీరయ్య, బాబు, బోడబట్ల తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నాం.. రైతులు ఆందోళన చెందవద్దు

సిద్దిపేట జిల్లాలో 3.14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు -- కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 28:సిద్దిపేట జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా కొంత వరిధాన్యం తడిసిన నేపథ్యంలో రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. జిల్లాలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు.అకాల వర్షాల కారణంగా తడిసిన సుమారు 2,976 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు తెలిపారు. ధాన్యం ఆరబెట్టడం, లిఫ్టింగ్, రవాణా ప్రక్రియలను వేగవంతం చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నదని పేర్కొన్నారు.అదేవిధంగా, ఈ నెల 28వ తేదీ నాటికి జిల్లాలో మొత్తం 58,455 మంది రైతుల నుంచి 3,14,868 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి రైతులకు రూ.457 కోట్ల చెల్లింపులు చేసినట్లు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కె. హైమావతి స్పష్టం చేశారు.ఈ ప్రకటనను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, సిద్దిపేట జిల్లా విడుదల చేసింది.

# బాధ్యత ను మరిచి కొందరు విలేకరులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి...

-నిరూపణ చేస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటాం.

-రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క.



ములుగు జిల్లా,ఏటూరునాగారం లోకల్ గైడ్ :- ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యలయం వద్ద ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశనికి హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూప్రజా అభిప్రాయం ను తీర్చి దిద్దడం లో జర్నలిజం పాత్ర ఎంతో విలువ అయినది బాధ్యతగా ఉండాల్సిన విలేకరి సోదరులు కొందరు తప్పుడు సమాచారం ను ప్రచారం చేస్తూ ఒక వ్యక్తి కి ఊడిగం చేయడం పట్ల వారికీ వారే ఆత్మ పరిశీలన చేసుకోవాలి అదేవిధంగా నిన్నటి నుండీ ఏటూరునాగారం లో మైనర్ బాలిక పైన జరిగిన సంఘటన పైన పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఉమెన్ ఓ చైల్డ్ డిపార్ట్మెంట్ వారితో విచారణ జరిపి వాస్తవం ఏంటి అనే దానిపైన ప్రెస్ మీట్ ఈరోజు పెట్టాలి అని అనుకుంటే కొందరు ప్రింట్ ఓ ఎలక్ట్రానిక్ మీడియా వాళ్ళు రోడ్డు ఎక్కడం లో అంతర్యం ఏంటీ అని అడుగుతున్న రోడ్డు ఎక్కాల్సింది మీరు కాదు ఈరోజు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలి కొడుకు అని మీరు అన్నందుకు మేము ఎక్కి నిరసన చెయ్యాలి బాధ్యత ను మరిచి అసత్య ప్రచారాలు చేస్తున్నందుకు ఒక అమాయక బాలిక ను ఆమె కుటుంబం ను రోడ్డుకు ఇడ్చినందుకు వాళ్లు వచ్చి మీ ఇళ్ల ముందరకు వచ్చి ధర్నా చేయాలి తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరించారు అని ప్రెస్ మీట్ బాయ్ కాట్ చేయడం పద్ధతి కాదు మీరు రాసిన వార్తలపైన కావొచ్చు మరేదైనా విషయం పైన కావొచ్చు ఆధారాలు ఉంటే ప్రెస్మీట్ కి వచ్చి నన్నే అడగవచ్చు కదా మీరే తప్పుడు ప్రచారాలు చేస్తూ రోడ్డు ఎక్కి కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరించారు అని అంటున్నారు కదా వాస్తవాలు మీ దగ్గర ఎం ఉన్నాయో తీసుకొని రండి ఎంత పెద్దవారు అయినా సరే శిక్షస్తాశీ, ఒక మైనర్ బాలిక జీవితం తో చెలగాటం ఆడుతూ ఒక పార్టీ కి తొత్తులుగా మారి కాంగ్రెస్ పార్టీ ని బద్నామ్ చెయ్యాలి అని అనుకుంటే రాజకీయంగా రండి అంతే గాని అమాయక కుటుంబాలను, ఒక మైనర్ బాలిక ను బజారుకు లాగడం వారి మానసికంగా ఎంత భాధకు గురైనారో అర్థం కానీ వాళ్లు ఏదో గొప్ప గా ఫీల్ అవుతూ సీతక్క ప్రెస్మీట్ ను బహిష్కరణ చేసాం అని చెప్పుకోవడం గొప్పతనమా నిజం గా మీ దగ్గర ఆధారాలు ఉంటే అక్క ఇట్లా జరిగింది మీ లీడర్ ఇలా చేసిండు ఒక బాలిక కు అన్యాయం జరిగింది అని అడగను లేదు అంటే అర్థం అవుతుంది కొందరు స్వార్థ రాజకీయలకు కొందరు విలేకరులు కీలు బొమ్మ ల తయారయ్యారు అనేది స్పష్టంగా కనిపిస్తుంది ఏటూరునాగారం ప్రజలు నిజం ఏంటో అబద్ధం ఏంటో గ్రహించాలి అదేవిధంగా తప్పుడు వార్తలు ప్రచారం చేసే వాళ్ళ దగ్గర ఏ ఆధారం ఉన్నాయో నిరూపణ చెయ్యాలి అని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు..

# ఆర్ పి గార్డెన్లో 9మంది పేకాట రాయల అరెస్ట్...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలోని తిరుమల హిల్స్ లో ఆర్ పి గార్డెన్ లో పేకాట ఆడుతున్న పలువురిని అరెస్టు చేసినట్లు తాళ్ల గురజాల ఎస్ఐ బి రామకృష్ణ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్ పి గార్డెన్లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఆకస్మిక దాడి చేయగా 9మంది వ్యక్తులు పేకాట ఆడుతు పట్టుబడినట్లు తెలిపారు.గార్డెన్లో పేకాట ఆడుతున్న జె క్రాంతి కుమార్,డి శ్రీనివాస్,ఎ పోశం,తొంగల వెంకటేష్,గొడిశల మణిరాజ్,గాజు గంగాధర్,సింగతి రవి,సలేందర్ కేశవ్,ఎండి హాఫీజ్ అనే 9మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు.పేకాట రాయుళ్ల వద్ద నుండి1లక్ష 28వేల240 రూపాయలు,8సెల్ ఫోన్స్ స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\